ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 15, నవంబర్ 2025 | 16 పేజీలు

## ముక్కోటి ఏకాదశి అధ్యయనోత్సవాల..

# తేదీలు ఖరారు

- డిసెంబర్ 20 నుంచి ప్రారంభం
- జనవరి 9న ముగింపు
- డిసెంబర్ 29న తెప్పోత్సవం
- డిసెంబర్ 30వ తేదీన ఉత్తర ద్వార దర్శనం, రాపతోత్సవాలు ప్రారంభం
- జనవరి 10వ తేదీన విలాత్సోత్సవాలు
- జనవరి 16న విశ్వరూప సేవ
- ముక్కోటి ఏర్పాట్లో అధికార యంత్రాంగం నిమగ్నం

భద్రాచలం ప్రభాతవార్త : దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీ వైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యాయయనోత్సవాల తేదీలను దేవస్థానం వైదిక కమిటీ ఖరారు చేసింది. ఇందుకు సంబంధించిన వివరాలను దేవస్థాన కార్యనిర్వాహణాధికారి కే.దామోదర్ రావు విడుదల చేశారు. విశ్వావసు నామ సంవత్సర శుద్ధ పాడ్యమిని పురస్కరించుకొని శనివారం నుంచి బహుళ షష్టి శుక్రవారం వరకు అనగా డిసెంబర్


2వ పేజీలో...



# ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ అమలు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రధాన జంక్షన్ ల వద్ద రోడ్లపై గో స్లో వైట్ పేయింట్ఆర్ అండ్ బీ, మున్సిపల్ రోడ్ల నిర్వహణపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం నవంబర్ 14, ప్రభాతవార్త : ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక



2వ పేజీలో...

ముందు చూపులేని ప్రభుత్వ విధానాలు ,అధికారుల అలసత్వం వెరసి గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజా జీవనానికి విఘాతం కలిగిస్తున్నాయి. ఒక పథకం అమలులో ఎడాపెడా ఇస్తున్న అనుమతులు,వాటిని సరిగా అర్థం చేసుకొని కాంట్రాక్టర్లు హడావుడి ప్రారంభించి అబాసు పాలు అవుతున్నారు.గోదావరి నదిలో పలానా ప్రాంతం నుంచి ఇసుక తోలెందుకు అనుమతులు ఇచ్చిన సంబంధిత శాఖ రవాణా మార్గం సూచించటం లో ఏమాత్రం ఆలోచన చేయక పోవడం అనేక అనర్థాలకు అవకాశం ఇస్తుంది. తాంబూలాలు ఇచ్చాము ...తన్నుకు చావండి అన్నట్లు...అనుమతులు ఇచ్చాము..మీ చావు మీదే అని టి జి ఎం డి సి చేతులు దులుపుకొని సొసైటీ లకు గ్రామ ప్రజలకు మధ్య చిచ్చు రేపుతుంది.

పినపాక నియోజకవర్గ ప్రతినిధి, ప్రభాతవార్త



2వ పేజీలో...

# ఇసుక లారీలకు.. దారేదీ..?

- ఊరు మీదికొస్తే జనం ఊరుకోరు
- టిజిఎండిసి దారి చూపించదు
- దారి లేక ఆగిపోయిన రెండు ర్యాంపులు
- అదే బాటలో నిలిచిపోనున్న మరో నాలుగు ర్యాంపులు

ప్రణాళిక లేని ఈ విధానాలు తీరప్రాంత గ్రామాల్లో నిత్యం గొడవలు సృష్టిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన ఇసుక విధానం గ్రామాల్లో అలజడి రేపుతోంది. వందల సంఖ్యలో లారీలు ఇసుక రవాణా కోసం రేవులకు వెళ్లే క్రమంలో సామాన్య జనజీవనం తీవ్ర ఇబ్బందులకు కారణం అవుతుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

## వైరా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో

# ఏసీబీ అకస్మాత్ దాడులు



2వ పేజీలో...

వైరా టౌన్ నవంబర్ 14 (ప్రభాతవార్త) వైరాలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యావిలయంలో అధికారులు చేపడుతున్న పనులపై ఏసీబీ అధికారులకు ఫిర్యాదులు అందటంతో ఈ దాడులు చేశారు. ఏసీబీ డీజీ ఆదేశాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏసీబీ డీఎస్పీ రమేష్ ఆధ్వర్యంలో సిబ్బంది ఈ దాడులు నిర్వహించారు. ముందుగా ఈ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంకు అనుసంధానంగా పనిచేస్తున్న డాక్యుమెంట్ రైటర్లలపై దాడులు చేసి ఆయా



## ఇసుక లారీలకు దారేది

**(మొదటి పేజీ తరువాయి..)**

మాణుగురు గోదావరి తీరం లోని గ్రామాల్లో ఇసుక లారీలు పలు గ్రామాల ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ముందుచూపు లేని సర్కారీ విధానం తో అనుమతులు పొందిన కాంట్రాక్టర్లు, ఇసుక సొసైటీలు తమకు తోచిన దారిలో ఇసుక రవాణా కోసం చేస్తున్న ప్రయత్నాలు పెద్ద,పెద్ద గొడవలకు వేదికలు గా మారుతున్నాయి.ఇప్పటికే మున్సిపాలిటీ పరిధిలోని రెండు ఇసుక రీచ్ లు దారి లేక మూత పడిపోగా...మరో 4 రీచ్ లకు అదే పరిస్థితి ఏర్పడింది. కమలాపురం, కట్టుమల్లారం గ్రామాల మీదుగా కొంత కాలం నడిచిన ఇసుక లారీలు రోజుకో అడ్డంకి తో గ్రామ ప్రజల నిరసన లకు విసిగిపోయి లోడింగ్ నిలిపివేశారు. ఆ రెండు రీచ్ లకు ప్రత్యామ్నాయ రోడ్డు ఏర్పాటు చేయాల్సిన టి జి ఎం డి సి...ప్రయత్నం లో పూర్తిగా విఫలమైందని ఆరోపణలు ఉన్నాయి. అదే బాటలో మణుగూరు ఓసి మీదుగా రాజుపేట గ్రామాన్ని దాటి వెళ్లాల్సిన ఇసుక లారీల దాటికి తట్టుకోలేని గ్రామస్తులు తాజాగా గురువారం సాయంత్రం నుంచి లారీలను పూర్తి గా అడ్డుకున్నారు. గ్రామంలోని సింగరేణి దారిపై టెంట్ వేసి సింగరేణి వాహనాలు కూడా తిరగటానికి అవకాశం ఇవ్వకుండా బైఠాయించారు.రోజువారీ గా వందలాది లారీలు ఇసుక రవాణా కోసం స్వైర విహారం చేస్తుంటే తమ కనీస అవసరాలు తీర్చుకునే పరిస్థితి కూడా తమకు ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్ ,టి జి ఎం డి సి,సింగరేణి అధికారులు గ్రామస్తులకు నచ్చజెప్పేందుకు చేసిన ప్రయత్నా లు ఫలించలేదు. ప్రత్యామ్నాయ దారి చూసు కునే వరకు వారం గడువు కోరగా...ఒక్క లారీ కూడా తమ గ్రామం మీదుగా వెళ్తే ఊరుకోమని గ్రామస్తులు ముక్తకంఠంతో అధికార్లకు తమ నిర్ణయం తెగేసి చెప్పారు.అతి కష్టం మీద లోడ్ లారీలు వదిలెందుకు అవకాశం ఇచ్చిన గ్రామ స్తులు ఇక ఈ విషయంలో చర్చలు లేవన్నారు. ఈ ఘటనతో మొత్తంగా మణుగూరు గోదావరి తీరం నుంచి ఇసుక రవాణా చేయాల్సిన పలు రీచ్ ల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది.

## వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల తేదీలు ఖరారు

**(మొదటి పేజీ తరువాయి..)**

12,2025 నుంచి జనవరి 9వ తేదీ 2026 వరకు జరగనున్నాయని పేర్కొన్నారు. అధ్యయనోత్సవాలను పురస్కరించుకొని భద్రాద్రి రామయ్య దశావతారాలలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. డిసెంబర్ 20వ తేదీ మత్స్య వతారంలో, 21వ తేదీ కూర్మావతారంలో, 22వ తేదీ వరాహవతారంలో, 23వ తేదీ నరసింహవతారంలో, 24వ తేదీ వామనా వతారంలో, 25వ తేదీ పరుశురామావతారంలో, 26వ తేదీ శ్రీరామావతారంలో, 27వ తేదీ బలరామావతారంలో, 28వ తేదీ శ్రీకృష్ణావ తారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. 29వ తేదీన శ్రీ తిరుమంగై ఆల్వారుల పరమపదోత్సవం, సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు శ్రీ సీతారాముల నదీ విహారం ( తెప్పోత్సవం ) జరగనుంది. 30వ తేదీన తెల్లవారుజామున శ్రీ స్వామివారి ఉత్తర ద్వార దర్శనం జరగనుంది. ఇక్కడితో పగలు పత్తోత్సవాలు పూర్తయ్యి, రాపతోత్స వాలు ప్రారంభం కానున్నాయి. ఈ తరుణంలో మొదటి రోజు అయిన 30వ తేదీ శ్రీరామరక్ష మండపం ( ఏ ఎస్ పి కార్యాలయం), 31వ తేదీ అంబా సత్రం, 2026 జనవరి 01వ తేదీ శ్రీకృష్ణ ఆలయం, రెండవ తేదీ పురుషోత్తపట్నంలోని దమ్మక్క మండపం, 3వ తేదీ తాతగుడి సెంటర్ లోని గోవింద మండపం, నాలుగో తేదీ పునర్వసు మండపం, ఐదవ తేదీ తాసిల్దార్ కార్యాలయం, ఆరవ తేదీ విశ్రాంతి మండపం నందు స్వామివారి ( కల్కి అవతారం ), దొంగల దోపోత్సవం, ఏడవ తేదీ పంచాయతీ కార్యాల యం నందు జరగనున్నాయి. అదేవిధంగా జనవరి 10వ తేదీ నుంచి విలాత్సోత్సవాలు ప్రారంభం కానున్నాయి. పదవ తేదీన మనవిహార మండపం నందు, 11వ తేదీ శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయం నందు, 12వ తేదీ వశిష్ట మండపం నందు ఉత్సవాలు జరగనున్నాయి. జనవరి 16వ తేదీన విశ్వరూప సేవ స్వామివారికి అత్యంత వైభవంగా జరుగనుంది.

ఈ తరుణంలో డిసెంబర్ 20వ తేదీ 2025 నుంచి 30వ తేదీ వరకు పగలుపత్తు ఉత్సవాల కారణంగా నిత్య కళ్యాణాలు జరగవని, డిసెంబర్ 16వ తేదీ 2025 నుంచి జనవరి 16వ తేదీ 2026 వరకు ప్రత్యేక ఉత్సవాల కారణంగా సంధ్య హారతి కార్యక్రమం నిర్వహించబడదని, జనవరి 14 2026న శ్రీ గోదా కళ్యాణం కారణంగా శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించబడదని అర్చక స్వాములు వెల్లడించారు. తేదీలు ఖరారైన దృశ్య అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. భద్రాద్రి కి భక్తులు వచ్చే అంచనా మేరకు పటిష్ట ఏర్పాట్లు గావిస్తున్నారు. ఇప్పటినుంచి ఏర్పాట్లలో సంబంధిత శాఖ అధికారులు నిమగ్నమయ్యారు.

## వైరా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ అకస్మాత్ దాడులు

**(మొదటి పేజీ తరువాయి..)**

డాక్యుమెంట్ రైటర్ల కార్యాలయాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్యుమెంట్ రైటర్ల సెల్ ఫోన్లను, సబ్ రిజిస్టార్ కార్యాలయ సిబ్బంది అధికారులు సిబ్బంది ఫోన్లను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.ఈ దాడుల్లో ఓ సీనియర్ డాక్యుమెంట్ రైటర్ వద్ద సుమారు రూ. 2.90 లక్షల రూపాయల నగదును ఏసీబీ అధికారులకు లభించినట్లు తెలిసింది. ఓ డాక్యుమెంట్ రైటర్ తనకు అప్పు ఇచ్చిన వ్యక్తికి తిరిగి ఆ నగదును ఇచ్చేందుకు తీసుకువచ్చినట్లు తెలిసింది. ఆ నగదుకు సంబంధించిన అన్ని ఆధారాలను అధికారులకు సదరు డాక్యుమెంట్ రైటర్ చూపించినట్లు సమాచారం. ఈ సందర్భంగా ఏసీబీ ఏసీపీ రమేష్ మాట్లా డుతూ.. వైరా సబ్ రిజిస్టర్ కార్యాలయంపై పలు ఫిర్యాదులు అందుతుండటంతో ఆఫీస్ మీద ఈ దాడులు చేశామని చెప్పారు.డాక్యుమెంట్ రైటర్లు రిజిస్ట్రేషన్ చేపించిన, తయారు చేసిన, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ అయిన డాక్యుమెంట్లను తాము క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నామని చెప్పారు.

డాక్యుమెంట్ రైటర్లతో పాటు, కార్యాలయ అధికారులు, సిబ్బంది ఫోన్లలో నగదు బదిలీ యాప్‌లను క్షుణ్ణంగా పరిశీలిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులు లంచాన్ని డబ్బు, వస్తు, సేవా రూపంలో అడిగితే ప్రజలు వెంటనే 1064 నెంబర్ కు ఫోన్ చేయాలని సూచించారు. ఈ ఫోన్ నెంబర్ ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటుందని చెప్పారు. పూర్తిస్థాయిలో తనిఖీలు నిర్వహించిన తర్వాత వివరాలను వెల్లడిస్తామని ఆయన పేర్కొన్నారు. అయితే ఏసీబీ దాడులతో డాక్యుమెంట్ రైటర్లలో అలజడి నెలకొంది.

# మంజూరైన ప్రతీ ఇల్లు నిర్మాణాలు త్వరగా పూర్తికావాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

నిరుపేదలకు కనీస నివాసగృహం ఉండాలన్న సంకల్పంతో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణలు జిల్లాలో వందశాతం త్వరగా పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. పెండింగ్‌లో ఉన్న ఇంది రమ్మ ఇళ్ల గ్రౌండింగ్ అంశంమీద స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, ఆర్డీవోలు, హౌసింగ్ పీడీ, ఎంపీడీఓల, ఇంజనీరింగ్ అధికారులతో గూగుల్ మీటింగ్ ద్వారా శుక్రవారం కలెక్టర్ రివ్యూ చేశారు.ముందుగా అన్ని మండలలవారీగా ఇంకా నిర్మాణాలు ప్రారంభించకుండా ఉన్న వాటి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మంజూరు అయిన ప్రతీ ఇళ్ల నిర్మాణం ప్రారంభం కావాల్సిందేనని కలెక్టర్ స్పష్టం చేశారు.అసలు ఇంకా ఎందుకు నిర్మాణం చేపట్టలేదో అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలు ఏమైన ఉంటే తెలుసుకోవాలన్నారు. ఎస్‌హెచ్‌జీ గ్రూప్‌ల ద్వారా లబ్ధిదారులకి రుణాలని ఇప్పించి నిర్మాణలు ప్రారంభించే విధంగా పేద



లబ్ధిదాంులకు నవాకరించాలన్నారు. మార్కింగ్ చేసినప్పటికీ ఇంకనూ బెస్మెంట్ నిర్మాణం చేయని లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసు కొని ఆ నిర్మాణాలు త్వరగా పూర్తి అయ్యేలా అధి కారులు కృషి చేయాల న్నారు. సూర్యాపేట నుండి వస్తున్న ఇసుకను త్వరగా సరఫరాచేసి లబ్ధిదారులకు అందించే విధంగా మైన్స్ ఏడీ ని కలెక్టర్ ఆదేశించారు. రోజుకి కనీసం 50ట్రిప్‌ల ఇసుక రవాణా అయ్యేలా చూడాలన్నారు. ప్రధానమంత్రి ఆవజ్ యోజన పథకానికి సంబందించిన లబ్ధిదారుల వెరిఫికేషన్ రేపటిలోగ పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.

## దేశ భవిష్యత్తు క్రమ శిక్షణతోనే సాధ్యం..

**-వివేకానం కరస్పాండెంట్ వలుస వెంకటేశ్వర్లు**

**-వివేకానందలో ఘనంగా బాలల జయంతి వేడుకలు..**

**కాటారం, నవంబర్ 14, ప్రభాతవార్త**



భారత తొలి ప్రధానమంత్రి చాచా నెహ్రూ జయంతిని సురస్కరించుకొని బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం 10:30 గంటలకు పాఠశాల కరస్పాండెంట్ వలుస వెంకటేశ్వర్లు జ్యోతి ప్రజ్వలన, చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలంకరణ చేసి బాల దివాస్ వేడుకలను ప్రారంభించారు. అనంతరం, విద్యార్థులతో పండింట్ జవహర్ లాల్ గురించి వారు దేశానికి చేసిన సేవల గురించి ఉపన్యాసించారు. చిన్నారులు వివిధ కళారూపాలలో ముఖ్యంగా భారతమాత, చాచానెహ్రూ, అంబేద్కర్, అల్లూరి సీతారామారాజు, సైనికులు, కర్షకులుగా, కార్యకర్తలుగా వివిధ వేషాధరణలో విద్యార్థులు చేసిన కృత్యాలు ప్రేక్షకులను ఎంతగానో అలరింపజేశాయి.


-ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ నేటి విద్యార్థుల పైననే భావి భారత దేశ భవిశ్యత్తు ఉందని, చక్కటి క్రమశిక్షణతో ఉన్నత చదువులు చదివి దేశానికి గౌరవం పెంచాలని ఉద్బోదించారు. ఈసందర్భంగా పరీక్షలలో ఉత్తమ శ్రేణి సాధించిన విద్యార్థులకు, పాఠశాల ప్రారంభమైనప్పటి నుండి ఎక్కువగా హాజరైన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేయగా చక్కని ప్రతిభతో యాంకరింగ్ చేసిన జాడి శ్రీవిద్య, మానలను అభినందించారు. అనంతరం తీపి పంపకాలు చేసుకున్నారు.

## పంచవర్ష ప్రణాళికల నవ భారత జవహర్ లాల్ నెహ్రూ

**టి. పి.సి.సి ప్రధాన కార్యదర్శి ఈ.వి. శ్రీనివాసరావు**

**నవంబర్ 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

హన్మకొండ వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం శుక్రవారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత దేశ మొట్ట మొదటి ప్రధాన మంత్రి స్వర్గీయ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఈ.వి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ భారత దేశంలో నవ భారతానికి పునాదులు వేసి ఈనాడు ప్రపంచ దేశాల్లో గొప్ప ప్రజాస్వామిక దేశంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా నిలబడిందంటే అది నెహ్రూ వల్లనే సాధ్యం అయింది అని అన్నారు. నెహ్రూ ముందు చూపుతో ప్రజలందరికి వైజ్ఞానిక దృక్పతంతో ఏర్పాటు చేయడం వల్లనే భారత దేశం ఈ స్థాయికి రావడం జరిగింది.పంచవర్ష ప్రణాళికలను రూపొందించి పారిశ్రామిక వ్యవసాయ రంగాలను పటిష్టం చేసారని, భూ పంపిణీ విధానాన్ని అమలు చేసారు.దేశంలో సాగు నీటి ప్రాజెక్టులు, నీటి పారుదల లకు కాలువలు త్రవ్వించడం, ఆనకట్టలు కట్టించిన నెహ్రూ చేసిన కృషిని మరువలేము. భారత దేశానికి నెహ్రూ ప్రధాన మంత్రి అయ్యాక భారత దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే విధంగా నిలబడింది. నెహ్రూ కుటుంబం తమ జీవితాలను దేశ ప్రజలకు అంకితమిచ్చారు. అయన ఆశయ సాధనకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వేంకటేశ్వర్లు, హన్మకొండ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు బంక సరళ, ఎస్.సి డిపార్ట్మెంట్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, మార్క విజయ్ కుమార్ గౌడ్, బంక సంపత్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# తల్లాడలో కాంగ్రెస్ సంబరాలు



తల్లాడ, నవంబర్ 14, ప్రభాతవార్త

జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయంతో తల్లాడలో కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. పది రోజుల పాటు స్థానిక నాయకులు కొంత మంది హైద్రాబాద్లో నవీన్ యాదవ్ ప్రచారంలో పాల్గొని, ప్రచారం ముగిశాక తల్లాడ రాగా, శుక్రవారం ఫలితాలు రావడంతో కాంగ్రెస్ నాయకులు తల్లాడలో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, జక్కంపూడి కిషోర్, దిరిశాల నరసింహారావు, తుమ్మలపల్లి రమేష్, కటికి కిరణ్కుమార్, దీవెల కృష్ణయ్య, తాళ్ళ వెంకటేశ్వర్లు, దిరిశాల సత్యనారాయణ, షేక్ నాగుల్మీరా, తాళ్ళ వెంకటేశ్వర్లు, జి. చింటు, సామినేని రామప్పారావు, భుక్యా అంజయ్య, మూకర ప్రసాద్, కోసూరి వెంకటేశ్వర్లు తదితరులున్నారు. అన్నారుగూడెంలో తుమ్మలపల్లి రమేష్, షేక్ భాషా ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చారు.

# బిజెపి సంబరాలు



తల్లాడ, నవంబర్ 14, ప్రభాతవార్త

బీహార్లో బిజెపి విజయం సాధించటం పట్ల రింగ్ రోడ్ సెంటర్లో మండల బిజెపి అధ్యక్షుడు చల్లా నాగులు ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఎన్డీఏ ప్రభుత్వానికి రోజు రోజుకు ఆదరణ పెరుగుతుందని నాయకులు ఆపద వెంకట రామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో రాయల రమేష్, సంగీతం సాయి చంద్, రాయల రమేష్, తమ్మిశెట్టి కృష్ణ, చల్లా నరసింహారావు, వాడవల్లి నాగేశ్వరరావు, కటికి నరసింహారావు పాల్గొన్నారు.

# పాఠశాలలో పిల్లలకు బ్యాగ్లు, వాటర్ బాటిళ్ళు పంపిణి



తల్లాడ, నవంబర్ 14, ప్రభాతవార్త

పినపాక జిల్లా పరిషత్ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని పుల్లెలుగుల చైతన్య చక్రవర్తి, శ్రావణి దంపతులతో కలిసి పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్లు, వాటర్ బాటిళ్ళు, పరీక్షా ప్యాడ్స్ పంపిణీ చేశారు. పాఠశాలలో ఉద్యోగి అయిన అమర్లపూడి వెంకటేశ్వర్లు సమీప బంధువులైన వీరు పాఠశాల విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా హెచ్ఎం నరసింహారావు, ఉపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులకు మానవతా దృక్పధంతో అందించిన సామాగ్రిని సద్వినియోగం చేసుకుని, పాఠశాల ప్రతిష్ట పెంచేలా విద్యార్థులు కష్టపడి చదివి రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామారావు, సఫియా, శ్రీనివాసరావు, పులి వెంకటేశ్వర్లు, గురవయ్య, విక్రం పాల్గొన్నారు.

# చెల్లని చెక్కు కేసులో సంవత్సరం జైలు శిక్ష

ఖమ్మం లీగల్ ఖమ్మం

పట్టణంలోని ఖానాపురం హవెలి ప్రాంతానికి చెందిన మునుగోటి శంకర్ 45 కి చెల్లని చెక్కు కేసులో నిందితునికి సంవత్సరం జైలు శిక్షతో పాటు పిర్యాదికి ఖిరెండు లక్షల ఇరవై ఐదు వేయిల రూపాయలు నష్టపరిహారం క్రింద చెల్లించాలని ఖమ్మం రెండవ అదనపు ప్రథ్రమశ్రేణి కోర్టు న్యాయాది కారి ఏపూరి బిందు ప్రియ శుక్రువారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఖమ్మం పట్టణం ప్రశాంతినగర్ కు చెందిన ఫిర్యాది వట్టికొండ పూర్ణ చందరావు వద్ద నిందితుడు తన కుటుంబ మరియు వ్యాపార అవసరాల నిమిత్తం జూన్ 1 వ తారీకు 2021 నాడు రెండు లక్షల రూపాయలు అప్పుగా తీసుకొని అదే రోజు ప్రాంసరీ నోటు నిందితుడు ఫిర్యాదుకి రాయించి ఇచ్చినాడు తరువాత ఫిర్యాది తన ఋణం తిరిగి చెల్లించమని ఒత్తిడి చేయగా 22 ఫిబ్రవరి 2022నాడు రెండు లక్షల ఇరవై ఐదు వేయిలరూపాయిలకు చెక్కు నిందితుడు ఫిర్యాదుకి జారీ చేయగా అట్టి చెక్కును ఫిర్యాది తన బ్యాంక్ ఖాతాలో జమ చేయగా నిందితుని ఖాతాలో సరిపడా నగదు లేనందున తిరస్కరణకు గురి అయినది తరువాత ఫిర్యాది తన న్యాయవాదులు ముద్యా నాగేశ్వరరావు తెల్లాకుల రమేష్ బాబు ల ద్వారా లీగల్ నోటీస్ జారీ చేసి కోర్టులో ప్రేవేటు కేసు దాఖలు చేయగా కేసులోని సాక్ష్యలను విచారించిన న్యాయాదికారి నెరం ఋజువు కావడంతో పై విదంగా శిక్ష విదిస్తు తీర్పు చేప్పారు.

# పురుగు మందు తాగి యువతి ఆత్మహత్య

కారేపల్లి నవంబర్ 14 ప్రభాతవార్త



ఆర్ఎంపి వైద్యుడు తనను వేధిస్తున్నాడని ఫిర్యాదు చేసిన క్రమంలో యువతి ఈనెల 13వ తేదీన పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా వైద్య చికిత్స పొందుతూ జరపల సందీప్తి(20) శనివారం మృతి చెందిన సంఘటన సింగరేణి మండలంలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి మండల పరిధిలోని. రేలకాయలపల్లి గ్రామానికి చెందిన జరుపల సందీప్తి (20) ఆ పరిసర గ్రామాల్లో ఆర్ఎంపి వైద్యుడిగా పనిచేసే నామ నరేశ్ గత కొంతకాలంగా ఒకరినొకరు ఇష్టపడ్డారు. వీరి ప్రేమ వ్యవహారం యువతి ఇంట్లో తెలియడంతో తల్లిదండ్రులు ఆమెను కళాశాలకు పంపకుండా ఇంటి వద్దే ఉంచారు. భయంతో ఆర్ఎంపీ వైద్యుడు పరారై అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. కాగా తల్లిదండ్రులకు భయపడకుండా తనను పెళ్లి చేసుకోవాలని సందీప్తిని ఆర్ఎంపీ అడగగా ఆమె నిరాకరించింది.దీంతో ఇద్దరు కలిసి చనువుగా ఉన్నప్పుడు దిగిన ఫొటోలను ఆర్ఎంపీ వైద్యుడు నరేశ్ తన స్టేటస్ గా పెట్టుకోవడమే కాకుండా ఇతర సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. దీంతో తన తల్లిదండ్రులతో కలిసి యువతి ఈ నెల 6వ తేదీన కారేపల్లి పోలీస్ స్టేషన్లో ఆర్ఎంపీపై ఫిర్యాదు చేసింది. ఫొటోలు ప్రచారం చేయడం వల్ల తన, తమ కుటుంబం పరువు పోయిందని భావించి ఈ నెల 13న ఇంట్లో ఎవరూ లేని సమయంలో యువతి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో శుక్రవారం మృతి చెందింది. అయితే బాధితురాలు పోలీస్ స్టేషన్లో ఆరో తేదీన ఫిర్యాదు చేసిన క్రమంలో నిందితుడుపై కేసు నమోదు అయింది.. ఈ క్రమంలోనే యువతి మృతి చెందడంతో దీనికి సంబంధించి కారేపల్లి ఎస్సై బైరు గోపి చేపట్టారు విచారణ చేపట్టారు.

# న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో బాలల దినోత్సవం

వైరా టౌన్ నవంబర్ 14 (ప్రభాత వార్త)

నెహ్రూ 136వ జయంతిని పురస్కరించుకొని న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో బాలల దినోత్సవం కన్నుల పండుగగా జరుపుకోవడం జరిగింది. కరస్పాండెంట్ డాక్టర్. పి. భుమేష్ రావు, డైరెక్టర్ కుర్రా సుమన్ ప్రిన్సిపాల్ షాజీమాథ్యూ నెహ్రూ చిత్ర పటానికి పూల మాలలను అలంకరించారు. కరస్పాండెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ భారత మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ప్రధానిగా క్షణం తీరిక లేకుండా ఉన్నప్పటికీ బాలలంటే మక్కువతో ప్రతి రోజు వారికోసం కేటాయించుకొని పిల్లలతో సరదాగా గడిపేవాడు. పిల్లలు నెహ్రూ ని ప్రేమగా 'చాచా' అని పిలుచుకొనే వారు. విద్యార్థులు ఒక్క రోజు ఉపాధ్యాయులుగా మారి స్వీయ బోధన చేసి ఎంతగానో ఆకట్టుకున్నారు ఉపాధ్యాయులు చిన్న పిల్లలుగా మారి విద్యార్థులతో కలిసి ఆడి, పాడి విద్యార్థులను ఉత్సాహ పరచటం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షాజీమాథ్యూ, ఎ.ఓ నరసింహారావు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్ గెలుపు పట్ల జవ్వాజి

వైరా టౌన్ నవంబర్ 14 (ప్రభాతవార్త)

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలవడం పట్ల వైరా మండలం తాటిపూడి కి చెందిన కాంగ్రెస్ నాయకుడు యాదవ సంఘం మండల అధ్యక్షుడు జవ్వాజి నాగరాజు హర్షం తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి, తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో పాటు రాష్ట్ర మంత్రివర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఛత్తీస్ఘడ్ వాసీ మృతి

దుమ్ముగూడెం,ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిధిలోని బయిరాగులపాడు గ్రామ సమీపంలో ఈనెల 10వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఛత్తీస్ఘడ్ రాష్ట్రానికి చెందిన యువకుడు చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందాడు. దుమ్ముగూడెం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఛత్తీస్ఘడ్ రాష్ట్రం సుకుమ జిల్లా కుంట మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన మడకం శైలేష్(15) అనే యువకుడు ఈనెల 10వ తేదీన దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామానికి వచ్చి సామన్లను కొనుగోలు చేసి, తిరిగి వెళ్తుండగా మార్గం మధ్యలో దుమ్ముగూడెం బైరాగులపాడు సమీపంలో ట్రాలీ వాహనాన్ని ఢీ కొట్టాడు. దీంతో అతని తలకు తీవ్ర గాయాలు అవగా 108 ద్వారా భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడినుండి మెరుగైనా వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శైలేష్ గురువారం రాత్రి మృతి చెందాడు. దీనిపై దుమ్ముగూడెం ఎస్సై రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు .వ్యక్తికి తీవ్ర గాయాలు.

పినపాక,ప్రభాతవార్త,నవంబర్ 14.



ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీ కొట్టిన ఘటన మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ డిపో కి చెందిన ఆర్టీసీ బస్సు గుంటూరు వెళ్లే క్రమంలో మండల పరిధిలోని వెంకటేశ్వరపురం ప్రధాన రహదారి కూడలి వద్ద అదే గ్రామానికి చెందిన పొనగంటి సమ్మయ్య టివిఎస్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న సమ్మయ్యకు తీవ్ర గాయాలు అయ్యాయి.స్పందించిన గ్రామస్తులు బాధితుడిని వెంటనే 108 సహాయంతో మణుగూరు ఏరియా హాస్పిటల్ కు తరలించారు. మెరుగైన చికిత్స అందించే క్రమంలో క్షతగాత్రుని భద్రాచలంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. తలకు బలమైన గాయం కావడంతో వైద్యుల సలహా మేరకు వరంగల్ ఎంజీఎం కు మెరుగైన వైద్య నిమిత్తం తరలించడం జరిగిందని తెలిపారు.సమ్మయ్య భార్య ఫిర్యాదు మేరకు స్థానిక ఇ బయ్యారం ఎస్ఐ సురేష్ సురేష్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# ట్రాక్టర్ బోల్తా డ్రైవర్ మృతి

అశ్వాపురం, ప్రభాతవార్త నవంబర్ 14



గొందిగూడెం గ్రామంలోని పాత ఎల్ అండ్ టి క్రషర్ వద్ద జరిగిన ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ మరణించినాడు. బిజీ కొత్తూరు లో ఉన్న ఇటుకల బట్టిలో చెరుకూరి శ్రీనివాస్ వద్ద ఉపాధి కొరకు వచ్చిన ఒరిస్సా కు చెందిన ఆదివాసి కూలీ జిత్తు పాత్ర అనే వ్యక్తి ట్రాక్టర్ డ్రైవింగ్ చేస్తూ గొందిగూడెం వైపు వెళ్తుండగా పల్టీ కొట్టడంతో అక్కడికక్కడే మరణించినాడు. అశ్వాపురం సిఐ జి అశోక్ రెడ్డి కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు మణుగూరు వంద పడకల ఆసుపత్రికి తరలించారు.

# నవీన్ యాదవ్ గెలుపు పట్ల హర్షం

వైరా టౌన్ నవంబర్ 14 (ప్రభాత వార్త)

జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్ నందు ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గుచూపి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించినందుకు రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు హర్షం తెలియజేశారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిర్వహిస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రం అభివృద్ధి పదం పైపు నడిపిస్తున్న ముఖ్యమంత్రి పరిపాలనకు జూబ్లీహిల్స్ ప్రజలు పట్టం కట్టారని, . ఇది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విజయమని రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కూడా ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను సానుభూతివరులను గెలిపించి రేవంత్ రెడ్డి ప్రజా పరిపాలనకు పట్టం కట్టి వారికి మరింత బలం చేకూర్చాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎల్ఎఫ్‌లో అట్టహాసంగా చిన్నారుల దినోత్సవం

**భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :**

లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల్లో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని మాగంటి శారద, మాగంటి సాయి సూర్య చేతుల మీదుగా నెహ్రు చిత్రపటానికి పూలమాలలతో సత్కరించి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సాయి సూర్య మాట్లాడుతూ... 1889 నవంబర్ 14 తారీకు న నెహ్రూ జన్మించారని, ఆయనకు పిల్లలు, గులాబీలు అన్న ఎక్కువ ఇష్టమని అందుకే నెహ్రూ జన్మదిన సందర్భంగా బాలల దినోత్సవం జరుపుకుంటారని, మన దేశ మొదటి ప్రధాని అయిన నెహ్రూ గారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థిని విద్యార్థులు జీవితంలో ఎంతో అత్యున్నత



స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు విచిత్ర వేషధారణ మరియు సాంస్కృతిక కార్యక్రమాలతో వీక్షకులను మంత్ర ముగ్ధులను చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మధుమేహం గురించి అవగాహన

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**

జాతీయ డయాబెటిక్ డే సందర్భంగా దుమ్ముగూడెం మండల పరిధిలోని పనుల పిహెచ్సి ఆధ్వర్యంలో గౌరారం పాఠశాలలో గల బాలికల హాస్టల్ నందు, అదేవిధంగా నరసాపురం పిహెచ్సిలో మధుమేహం వ్యాధి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పలువురికి రక్త పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వర్షాల పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ రేణుక రెడ్డి, నర్సాపురం పిహెచ్ వైద్యాధికారి రుక్మాకర్ రెడ్డి,జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ మధువరన్, ఐటీసీ హ్యాండ్ ఇన్ హ్యాండ్ ప్రాజెక్ట్ మేనేజర్ సునీల్, హెచ్ వి అమ్మాజ్జి, హెచ్ ఏ నాగేశ్వరావు,



ఏఎన్ఎం పార్వతి,సారిక, ఎంఎల్ హెచ్పి శిరీష ,అంగన్వాడి టీచర్లు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# దుర్గమ్మ సాక్షిగా ఆదిపత్య పోరు

**- అన్నదానం రోజు ఆలయ కమిటీ సభ్యుల మధ్య విభేదాలు**

**- కమిటీ లెక్కలు తేల్చాలని గొడవ**

**- ఆలయ నిర్మాణానికి చాలా ఖర్చుపెట్టామని మరోవర్గం**

**- అమ్మవారి సాక్షిగా జరిగిన మాటల యుద్ధంతో విస్తుపాయిన భక్తులు**

**- మసక బారుతున్న ఆలయ ప్రతిష్ట..?**




**చర్ల,నవంబర్ 14, ( ప్రభాతవార్త ):**


చర్ల మండలం కేంద్రంలోని ఎంపిడివో ఆఫీస్ ఎదురుగా ఉన్న గుట్టపై వెలసిన శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయ కమిటీ సభ్యుల మధ్య గత కొంతకాలంగా విభేదాలు జరుగుతున్నాయి.సుమారు తొమ్మిది సంవత్సాల క్రియం వెలసిన అమ్మవారి ఆలయ పునః నిర్మాణం దాతల సహయ సహకారాలతో చేపట్టారు. నాటి నుండి నేటి వరకు ఆలయానికి భక్తులు అధిక పొటెత్తుతున్నారు.ఈ క్రమంలో ఆలయ కమిటీ సభ్యుల మధ్య జమ ఖర్చుల విషయంలో పొరపొచ్చాలు వచ్చాయి.ఆలయ నిర్మాణానికి దాతలు ఎవరెవరు ఎంత ఇచ్చారు.ఖర్చు ఎంత అయ్యిందని ఆలయ కమిటీ అధ్యక్షుడు నేటికి లెక్కలు చెప్పలేదని ఉపాధ్యక్షడు మరి కొంత మంది కమిటీ సభ్యులు భక్తులు ప్రశ్నిస్తున్నారు. నిర్మాణ సమయంలో మీరు అందరు ఎక్కడ ఉన్నారని నీను చాలా వరకు సొంత డబ్బులు ఖర్చు చేసానని ఇప్పుడు లెక్కలు అంటే ఎలా మీకు లెక్కలు చెప్పాలా మాకే ఇంకా చాలా డబ్బులు రావాల్సి ఉందని అద్యక్ష వర్గం అంటుడగా లెక్కలు చెప్పాల్సిన సమయం వచ్చినప్పుడు చెప్తామని అంటున్నారు. అసలు దాతలు ఎవరెవరు ఎంత సహాయం చేసారు నిత్యం ఆలయానికి వచ్చే భక్తులు హుండిలో ఎంత వేసారు.హుండి లెక్కింపు సమయంలో ఆలయ కమిటీ సభ్యులకు తెలియకుండా ఇద్దరు ముగ్గరు కలిసి రహస్యంగా హుండి ఎందుకు ఓపెన్ చేసారు. నవరాత్రుల సమయంలో వచ్చిన విరాలాలు హుండీ లెక్కలు అమ్మవారి చీరల వేలం పాటలో ఎంత ఆదాయం వచ్చిందని తెల్చాలని పట్టుబడుతున్నారు.ఈ వ్యహరంలో గత కొంత కాలంగా ఆలయ కమిటీ పాత కొత్త సభ్యుల మధ్య వివాదం జరుగుతుంది.ఈ క్రమంలో పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ జరిగినా ఎటు తేలకపోవడంతో గొడవలకు మరింత ముదిరాయి..ఇదే సమయంలో కార్తీకమాసం రావడంతో అద్యక్ష వర్గం అమ్మవారి సేవా కార్యక్రమాలకు కొంత దూరం వహించినట్లు తెలిసింది.అమ్మవారి నిత్య నైవేద్యానికి అవసరమైన సామగ్ర సైతం ఆలయ పూజారికి అందించడానికి సైతం వెనుకాడారని దీంతో ఆలయ నిర్వాహన కష్టతరంగా మారడంతో సేవా కమిటీ ఏర్పాటు చేసి కార్తీకసమాంలో పూజలకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా దాతల సహకారంతో మూడు వారాలపాటు అన్నదానం కార్యక్రమాలను దిగ్విజయంగా పూర్తిచేసారు.నాల్గొవ వారం అయిన శుక్రవారం అన్నదానం కార్యక్రమం జరుగుతుండగా అకస్మాత్తుగా రెండు వర్గాలుగా చీలిన ఆలయ కమిటీ సభ్యులు అన్నదానానికి వచ్చిన భక్తులు దుర్గమ్మ సాక్షిగా ఘర్షణకు దిగారు.ఇరువర్గాల మధ్య కొంత సేపు వాదనలు నడిచాయి.గుట్ట మీద అమ్మవారు వెలసిన సమయం నుండి ఇప్పటి వరకు సేవ చేస్తున్న మహిళా భక్తులు ఆలయ కమటీ పాత కొత్త సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది.గొడవ పెద్దది కావడంతో అన్న ప్రసాదాన్ని స్వీకరించేందుకు వచ్చిన కొందరు భక్తులు వారించడం వివాదం తాత్కాలింగా తెరపడినా ఇరు వర్గాల మధ్య ప్రస్తుతం ఘర్షణ వాతావరణం నెలకొంది.అసలు ఆలయ నిర్మాణానికి దాతలు ఎంత సహయం చేసారు అమ్మవారికి వచ్చిన ఆదాయం ఎంత జమ ఖర్చులు చెప్పాలని అమ్మవారి గుడికి అన్నీతానై వ్యవహరించిన సదరు అద్యక్షులు ఎంత డబ్బులు సొంతంగా ఖర్చు పెట్టారు.ఎంత జమ చేసుకున్నారని లెక్కలు చెప్పాలని కమిటీ సభ్యులు భక్తులు కోరుతున్నారు.అమ్మవారు వెలసిన దగ్గర నుండి నేటి వరకు పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్న పూజారిని సైతం ఈ వివాదంలో లాగారు.ఆలయ పూజారి వలనే కొంత వరకు గొడవలు జరుగుతున్నాయని ఆయన్ని తీసివెయ్యాలని ఓ వర్గం అంటుండగా అమ్మవారు వెలసిన దగ్గర నుండి నిత్యం సేవ చేస్తున్న పూజారిని తొలగించేది లేదని అలా జరగకుండా చూడాలని ఆయన వలనే గుడి దినదినాబివృద్ధి చెందిందని మహిళా భక్తులు అంటున్నారు..ఏది ఎమైనప్పటికీ ఆలయ కమిటీ సభ్యులు ఇలా నిత్యం అమ్మవారి సాక్షి గా కలహాలకు దిగితే అమ్మవారి ఆలయ ప్రతిష్టకు భక్తుల మనోభావాలు దెబ్బతినే అవకాశం ఉంది.ఆలయ కమిటీ సభ్యుల మధ్య వచ్చిన విభేదాలను త్వరతగతిన తేల్చుకొని ఆయల అభివృద్ధి పాటుపడాలని భక్తులు స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# బదిలీ కార్మికునికి మేవా ఆర్థికసాయం

**సారపాక, నవంబర్ 15, ప్రభాతవార్త:** సారపాక గ్రామానికి చెందిన ముస్లిం ఎంపవర్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్(మేవా) వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అశ్వాపురం మండలం అమేర్ధ గ్రామనికి చెందిన ఐటిసి పిఎస్పిడిలో బదిలీ కార్మికుని గా పని చేస్తున్న ఇరుగు. సాంబశివరావు వైద్య ఖర్చులకోసం 10000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఇరుగు సాంబశివరావు పేపర్ మిషన్1ఎలో ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్లో బదిలీ కార్మికునిగా పనిచేస్తున్నారు ఇటీవల ఇతనికి ఊపిరితిత్తుల క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ అయింది గత కొంతకాలంగా అతని ఆరోగ్య పరిస్థితి బాగోలేక కుటుంబ సభ్యులు ఖమ్మం లోని ప్రైవేటు హాస్పిటల్ కు తీసుకు వెళ్ళడం అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించగా ఊపిరితిత్తులు క్యాన్సర్ అని తేలడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తీసుకెళ్లి అక్కడ చికిత్స అందిస్తున్నారు ప్రస్తుతం ఆయన చికిత్సకు అధిక వైద్య ఖర్చులు అవసరమవుతున్నాయి



విషయం తెలుసుకున్న మేవా వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఇరుగు సాంబశివరావుని వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం ను అందజేశారు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ సాంబశివరావు మా అందరితో కలిసి పనిచేస్తూ అందరితో ఎంతో కలవేడిగా ఉంటూ అందరిని నవ్విస్తూ పలకరించేవాడని అతను త్వరగా కోలుకొని మళ్లీ డ్యూటీ కి వచ్చి మాతో కలిసి పని చేయాలని ఆ అల్లా సుభానుతాలాను కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మహమ్మద్ ముస్తఫా ,కమిటీ సభ్యులు మొహమ్మద్ సోహెల్ పాషా,నాగూర్ వలి (బాబా ). అబ్దుల్ అజీజ్,మొహమ్మద్ రెహమాన్ ,తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ శ్రీ కళావేదిక రాష్ట్ర కో.ఆర్డినేటర్‌గా సురేష్ బాబు



**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణానికి చెందిన ప్రముఖ కవి, కవిరత్న సురేష్ బాబు తోటమల్ల ను శ్రీశ్రీ కళావేదిక తెలంగాణా రాష్ట్ర కో ఆర్డినేటర్ గా నియమిస్తూ శుక్రవారం శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ సీఈఓ డా .కత్తిమండ ప్రతాప్ ,జాతీయ ఆధ్యక్షురాలు ఈశ్వరీ భూషణం లు నియా మకపు ఉత్తర్వులు విడుదల చేశారు. ఐ ఎస్ ఓ గుర్తింపు కలిగిన తొలి సాహితీ సంస్థ ,36 ప్రపంచ రికార్డులు సృష్టించి ప్రపంచం లోనే అతి పెద్ద సాహితీ సంస్థ కు రాష్ట్ర కో.ఆర్డినేటర్ గా సురేష్ బాబు నియామకం పట్ల హర్షాతి రేఖాలు వ్యక్తం అవుతున్నాయి.చర్ల మండలం లోని తేగడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తేగడలో పిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న సురేష్ బాబు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ,బెస్టు ఎంఎల్ఓ ,బెస్టు డి ఆర్ పి ,బెస్టు ఎంహెచ్ఓ అవార్డులతో పాటు కవిత్వంలో పలు జాతీయ ,అంతర్జాతీయ పురస్కారాలు అందుకున్నారు .మోటివేషనల్ స్పీకరు గా ఎందరో యువకుల జీవితాలలో వెలుగులు నింపారు .నటుడిగా పలు సందేశాత్మక షార్ట్ ఫిల్మ్స్ , సినిమాలలో మంచి పేరు సంపాదించారు. ఇటీవల అతిపెద్ద ఉపాధ్యాయ సంఘం పి ఆర్ టి యు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా భాధ్యతలు చేపట్టారు.శ్రీ శ్రీ కళావేదిక తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా సురేష్ బాబు ఎంపికపట్ల పిఆర్టి యు రాష్ట్ర నాయకులు ధనికొండ శ్రీనివాసరావు కె .వి రమణ ,బి .కృష్ణ లు హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా పాల్ రాజ్ జయంతి వేడుకలు

**- విజయవంతమైన మెడికల్ క్యాంపు**

**- 250 మందికి పరీక్షలు, మందులు అందజేత**

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :**

పాల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాల ఫౌండర్,వేమూరు మాజీ శాసనసభ్యులు దివంగత డాక్టర్ సతీష్ పాల్ రాజ్ 80వ జయంతి వేడుకలు ఆయన కుమారుడు క్రాంతి విద్యాలయం డైరెక్టర్ సోమరౌతు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాల్ రాజ్ జయంతిని పురస్కరించుకొని స్థానిక క్రాంతివిద్యాలయంలో నేతాజీ హాస్పిటల్, రాధా హాస్పిటల్ వారి సౌజన్యంతో మెడికల్ క్యాంపు నిర్వహించారు.ఈ మెడికల్ క్యాంపు నందు ఎముకల వైద్యులు డాక్టర్ హేమంత్, లాప్రోస్కోపిక్ సర్జన్ జి.శ్రీనివాస్ , స్త్రీ ప్రసూతి వైద్యులు డాక్టర్ అలీనా శాంతి రోగులను పరీక్షి ంచారు. నేతాజీ హాస్పిటల్ తరపున ఉచితంగా షుగర్ రూ.2500ల విలువ కలిగిన ఎముకల సాంద్రత పరీక్షలను నిర్వహించారు. రాధా హాస్పిటల్స్ తరుపున ఈసీజీ ,రక్త పరీక్షలు ఉచితంగా అందించారు. 250 మంది పరీక్షలకు హాజరు కాగా వారందరికీ టానిక్స్ ,మందులు ఉచితముగా పంపిణీ చేశారు.యస్.యస్. ఆప్టికల్స్ ఆధ్వర్యంలో 100 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ సమత శ్రీనివాస్ మాట్లాడుతూ... క్రాంతి విద్యాలయం చదువులతో పాటు సామాజిక సేవలో కూడా ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కమల, లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు సోమశేఖర్ ,వెంకటరెడ్డి, నరసారెడ్డి,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రమణారెడ్డి, క్రాంతి విద్యాలయం అధ్యాపక బృందం ,మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం...

కొత్తగూడెం లీగల్, నవంబర్ 14 ప్రభాతవార్త:

స్థానిక గవర్నమెంట్ హై స్కూల్ బాబు క్యాంపు కొత్తగూడెం లో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ,కొత్తగూడెం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో బార్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..."భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ కి చిన్నారులంటే ఎంతో ప్రేమ అని ఆయన ఆశయాలకు అనుగుణంగానే ఈ రోజును మనం బాలల దినోత్సవం జరుపుకుంటున్నమని తెలిపారు. రేపటి పౌరులు, దేశ భవిష్యత్తు అంతా చిన్నారుల చేతుల్లోనే ఉందని, వారికి మంచి విద్య, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం మనందరి సామాజిక బాధ్యత అని అన్నారు. బాలలు తమ హక్కులను తెలుసుకోవాలి, అదే సమయంలో మంచి పౌరులుగా ఎదగడానికి కృషి చేయాలని తెలిపారు. తల్లిదండ్రులు,




ఉపాధ్యాయులు వారిని సరియైన మార్గంలో నడిపించాలని సూచించారు. ముఖ్యంగా, బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించడానికి అందరు సమిష్టి కృషి చేయాలనీ అన్నారు. అనంతరం బాలల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, ప్రధానోపాధ్యాయురాలు నీరజ, అడ్వకేట్ మారపాక రమేష్, పారా లీగల్ వాలంటీర్ బి. రాజమణి, ఉపాధ్యాయులు దస్తగిరి, చందర్ రావు తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## ఘనంగా బాలల దినోత్సవం

కొత్తగూడెం టౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త:

స్థానిక విద్యానగర్లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గాంధీపదం గెర్షోము ఆధ్వర్యంలో చాచా నెహ్రూ జయంతిని నిర్వహించారు. బాలల పండుగను ఘనంగా నిర్వహించారు. నెహ్రు చిత్రపటానికి ఆయన పూలమాల వేసిన వాళ్ల అర్పించారు. కేక్ కట్ చేసి పిల్లలకు సీట్లు ఖర్చు పెట్టారు ఈ కార్యక్రమంలో రాము సుశీల సిబ్బంది పాల్గొన్నారు.




## నేటి బాలలే రేపటి పౌరులు..

**- ఎస్ఆర్‌కేటి స్కూల్‌లో నెహ్రూ జయంతి వేడుకలు**

కొత్తగూడెం టౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త:

భారతదేశ మొదటి ప్రధాని చాచా నెహ్రూ జయంతి ఎస్ ఆర్ కె టి స్కూల్ మేదరబస్తి లో శుక్రవారం చిల్డ్రన్స్ డే సందర్భంగా జవహార్ లాల్ నెహ్రూ పుట్టినరోజు వేడుకలు ఘనంగా పండుగ వాతావరణంలో నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెజిస్ట్రేట్ మాట్లాడుతూ... నేటి బాలలే రేపటి పౌరులని భారతదేశ మొదటి ప్రధాని చాచా నెహ్రూ జయంతి శుభాకాంక్షలు తెలియచేసినారు. నేను ఏలకుర్తి గ్రామంలో 1979లో 10వ తరగతి చదువుకున్నానని అనేక కష్టాలు అనుభవిస్తూ సైకిల్ షాపు, వ్యవసాయపు పనులు పనిచేయడం జరిగింది. ఎన్ని కష్టాలు పడ్డ చదువు ఉంటే ఉన్నత స్థానాలకు వెళ్ళవచ్చుని ఎస్ ఆర్ కే టి స్కూల్ యాజమాన్యం క్వాలిఫై టీచర్ లతో మంచి నాణ్యమైన విద్యను అందిస్తున్నారని విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఆటల పోటీలు విద్యార్థుల ఎదుగుదలకు ఉపయోగపడతాయని ఎన్ని కష్టా నష్టాలు వచ్చిన చదువును విడిచిపెట్ట వద్దని ఎస్సార్ కే.టి స్కూల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ ద్వారా చదువు నేర్పిస్తున్నారని మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యాన్ని అభినందించిన మెజిస్ట్రేట్ మెండు




రాజమల్లు . మెజిస్ట్రేట్ చేతుల మీదుగా విద్యార్థులకు ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థి విద్యార్థులకు షీల్డ్ లు బహుమతులు అందజేయడం జరిగింది. అనంతరం స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లును ఘనంగా శాలువాతో సన్మానించిన ఎస్ ఆర్ కె టి స్కూల్ యాజమాన్యం. ఈ సందర్భంగా ప్రిన్స్ పాల్ స్వర్ణ మాట్లాడుతూ... ఏఐ టెక్నాలజీతో విద్యార్థులకు విద్యా అందిస్తున్నామని మంచి క్యాంపస్ ఉన్నది. మంచి టీచర్స్ తో విద్యాబోధన చేస్తున్నాం ముందుముందు రోజులలో ఇంక ఎస్ ఆర్ కె టి స్కూల్ అభివృద్ధి చెందుతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వెంకటరామరాజు జి హెచ్ రామ్ ప్రిన్సిపాల్ టి స్వర్ణ వైస్ ప్రిన్సిపాల్ సోలోమన్ పి ఈ టి జగన్ బిసి జిల్లా అధ్యక్షులు అంకిలేడు ప్రసాద్ స్కూల్ టీచర్లు విద్యార్థి విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాల నిర్మూలనపై విస్తృత ప్రచారం చేయండి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

కొత్తగూడెం, నవంబర్ 14 ప్రభాతవార్త:




భద్రాద్రి జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పిలుపునిచ్చారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్ )సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలనకై వందరోజుల ప్రచార ఉద్యమ గోడ పత్రికను ఆయన తన చాంబర్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బాల్యవివాహాలు లేని తెలంగాణ లక్ష ్యం లో భాగంగా భద్రాద్రి జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లా గా తెలంగాణలో కీర్తికెక్కేలా అధికారులు స్వచ్ఛంద సంస్థలు జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు . స్వయం సహాయక బృందాల వారు అంగన్వాడీలు ఆశా కార్యకర్తలు మహిళలు ఈ బాల్య వివాహ నిర్మూలన ప్రచారోద్యమంలో కీలక భూమిక పోషించాలని మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధిస్తారని ఆయన పిలుపునిచ్చారు. ఆడపిల్లల సర్వతో ముఖాభివృద్ధికి బాల్య వివాహాలు అడ్డుగోడలు కాకూడదని, ఎవరైనా బాల్యవివాహాలను చేయడానికి ప్రయత్నించిన సహకరించిన చట్ట ప్రకారం శిక్ష అర్హులవుతారని హెచ్చరించారు బాలల యొక్క సమస్యలను 24 గంటలు పని చేసే చైల్డ్ లైన్ 1098 కి ఫోన్ చేసి తెలపాలని కోరారు. జిల్లా బాలలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు సంతోషకరమైన ఆహ్లాదకరమైన వాతావరణంలో బాలలందరూ ఎదగాలని ఆయన ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వి రాజేష్ టీం సభ్యులు మాన్సింగ్, జ్యోతి, మోహన్ ,మోనిక తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాను సద్వినియోగపరచుకోవాలి

**- ఐఎన్టియూసి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్**

రుద్రంపూర్, నవంబర్ 14 ప్రభాతవార్త:

కొత్తగూడెం లో ఆదివారం జరిగే "మెగా జాబ్ మేళా" కార్యక్రమమును సద్వినియోగం చేసుకోవాలని ఐఎన్టియూసి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్ కోరారు. కొత్తగూడెం ఏరియా సింగరేణి సహకారంతో జరుగుతుందని ఈ జాబ్ మేళాలో ప్రైవేట్ కంపెనీలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. కొత్తగూడెం పరిసర ప్రాంత గ్రామాలలో నివాసం ఉంటున్న నిరుద్యోగ యువత, కార్మిక కుటుంబ వారసులు ఈ మెగా జాబ్ మేళా అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని అధిక సంఖ్యలో కార్యక్రమానికి హాజరై



వారి జీవనభృతికి అవసరమైన ఉద్యోగాలను పొందుకోవాలన్నారు. ఈ జాబ్ మేళాలో పదవ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, ఇంజనీరింగ్, ఎంబీఏ, పీజీ, ఫార్మసీ వంటి అర్హతలతో 18 నుండి 40 ఏళ్ల వయస్సు గల యువతీ యువకులు పాల్గొనవచ్చని, అభ్యర్థులు జాబ్ మేళాకు హాజరయ్యేటప్పుడు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లు, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, జిరాక్స్ కాపీలు వెంట తీసుకొని రావాలని కోరారు.

## ఘనంగా బాలల దినోత్సవం...

కొత్తగూడెం టౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త:



పిల్లలను జాతి సంపదలుగా నెహ్రు చెబుతూ ఉండేవారని రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి అన్నారు. బాలల దినోత్సవం 1889 వ సంవత్సరం నవంబర్ 14 దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రు జన్మించిన రోజని, చిన్నపిల్లలు అంటే నెహ్రూకి చాలా ఇష్టమని వారిని దేశ భవిష్యత్తుగా భావించే వరని అందువలన ఆయన పుట్టిన



రోజునే బాలల దినోత్సవంగ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని చెప్పారు. పిల్లల హక్కు విద్య, సంక్షేమం గురించి నెహ్రూ చాలా కృషి చేశారని, అందుకే ఆయనను ముద్దుగా చాచా నెహ్రు అని పిలిచేవారని, బాలల దినోత్సవం నాడు పిల్లల తో గడపటం చాలా ఆనందంగ ఉందని తీపి అనుభూతిని కలిగించిందని నయీమ్ ఖురేషి తెలిపారు.

## ప్రజల తీర్పు హస్తంకే...

**- మరో సారి రుజువైంది...**

**- సీఎం ను కలిసిన కోనేరు చిన్ని...**

**కొత్తగూడెం, నవంబర్ 14 ప్రభాతవార్త:** ఎవరెన్ని కుట్రలు చేసినా... కల్లబొల్లి మాటలు మాట్లాడిన.. ప్రభుత్వంపై బురద జల్లి దుష్ప్రచారం చేసినా కానీ ప్రజల తీర్పు మాత్రం కాంగ్రెస్కే అని మరోసారి రుజువైంది... జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సాధించిన విజయమే ఇందుకు నిదర్శనంగా నిలుస్తుంది అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు కోనేరు సత్యనారాయణ (చిన్ని) అన్నారు. జూబ్లీహిల్స్



ఉప ఎన్నిక ల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి క్యాంపు ఆఫీస్ లో కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. పుష్పగుచ్చాలు అందించారు.

## ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంపికలు...

పాల్వంచ రూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త:



ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అర్చరి జూనియర్స్, సీనియర్స్ సెలక్షన్స్ కిన్నెరసాని మోడల్ ట్రైబల్ స్పోర్ట్స్ స్కూల్ నందు నిర్వహించడం జరిగిందని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్ అన్నారు. శుక్రవారం నాడు జిల్లాస్థాయి ఆర్చరీ జూనియర్ సీనియర్స్ సెలక్షన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు అర్చరి అసోసియేషన్ ఆఫ్ ఇండియా డెవలప్మెంట్ కమిటీ మెంబర్ పుట్ట శంకరయ్య, ఒలంపిక్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్



యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి గిరిజన ఆర్చరీ సెలక్షన్స్ ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మన్యంలో మారుమూల ప్రాంతంలో ఉన్న గిరిజన విద్యార్థుల కోసం జిల్లాలోని కిన్నెరసాని లో బాలురకు, కచన్పల్లిలో బాలికలకు స్పోర్ట్స్ స్కూల్స్ నిర్వహించ బడుతున్నాయని, అందులో విలువిద్యలో రాణించుటకు మంచి శిక్షణ ఇస్తున్నారని అన్నారు. జిల్లాలోని గిరిజన విద్యార్థులకు విలువిద్యలో రాణించుటకు కృషి చేయాలని ఇండియా డెవలప్మెంట్ కమిటీ మెంబర్ పుట్ట శంకరయ్యను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏటీడీవో చంద్రమోహన్, ఏఎస్ఓ వెంకట్ నారాయణ, హెచ్ ఎం బి శంకర్, నాగేశ్వరరావు, రాంబాబు, పిడి బాలసుబ్రమణ్యం, అంజయ్య ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుంపెన వ్యవసాయ సహకార సంఘంలో వారోత్సవాలు

అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త:

ప్రాథమిక వ్యవసాయ సహకార(పిఎసిఎస్)గుంపెన సంఘంలో 72 వ అఖిల భారత సహకార వారోత్సవాలు శుక్రవారం నిర్వహించారు.కార్యాలయం ఆవరణంలో సీఈవో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన వారోత్సవాల కార్యక్రమంలో సహకార సంఘం పతాకాన్ని సంఘం అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ రావు ఆవిష్కరించారు.సంఘం పరిధిలోని రైతుల అభివృద్ధికి సహకార వ్యవస్థ కీలక భూమిక పోషిస్తుందని.రైతులకు విత్తనాలు,ఎరువులు,రుణగ్రహీతలకు రుణాలను అందిస్తూ...ధాన్యం కొనుగోలు చేస్తూ... వ్యవసాయ రంగం అభివృద్ధికి సహకార సంఘం కృషి చేస్తోందని.లాభాల బాటలో రాణిస్తూ... రైతులకు అందించే సేవల్లో గుంపెన సొసైటీ అగ్రస్థానంలో నిలిచి.అవార్డు దక్కించుకున్న ఘనత ఉందని.సొసైటీచైర్మన్ సుధాకర్ రావు అన్నారు.రైతులు సమష్టిగా సహకార వ్యవస్థను బలోపేతం చేస్తే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.వారోత్సవ కార్యక్రమాలు ఏడు రోజులు జరుగుతాయని సీఈఓ తెలియజేశారు.కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ రావు,డైరెక్టర్లు పోట్రు వెంకటేశ్వరరావు, గాలం కాటమరాజు, దావా వెంకట్రామయ్య, సంఘం కార్యదర్శి(సీఈవో)కుంచారపు శ్రీనివాసరావు, పిఎసిఎస్ గుంపెన సిబ్బంది సురేంద్ర, రాములు, హరీష్, నాగేంద్రబాబు, వేణు, వంశీ, తదితర రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**- ఉత్సాహంగా బాలల దినోత్సవం వేడుకలు**

ఆళ్లపల్లి 14 నవంబర్ ప్రభాతవార్త:





బాలల దినోత్సవ వేడుకలు మండల కేంద్రంలో ఉన్న పాఠశాలలలో ఘనంగా నిర్వహించారు.శుక్రవారం ఆళ్లపల్లి మర్కోడు మైలారం ఎంపీ యుపిఎస్ పాతూరుపాఠశాలలలో నవంబర్ 14 పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జోగ రాంబాబు మాట్లాడుతూ బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఒక్కరోజుగా ఉపాధ్యాయులగా పని చేయడంలో ఉపాధ్యాయుడు వృత్తి ఉపాధ్యాయులు చెప్పే బోధన పై తెలుసుకోవడం వారికి ఒక అవగాహన వస్తుందని విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యను ఎలా అవగాహన కల్పించడంలో విద్యను నేర్పించడంలో బోధన చేసే సమయంలో విద్యార్థులను ఉపాధ్యాయులు పాఠాలు బోధనపై ఆకర్షించే విధంగా బోధించే ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులకు ఒక అవగాహన కలుగుతుందని వారన్నారు. విద్యార్థిని విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసే కార్యకలాపాలు నైతిక విలువలను పెంపొందించే బోధన ఒక ఉపాధ్యాయుడికి సాధ్యమని వారన్నారు. ప్రతి చిన్నారి ఒక వెలుగు అని ఆ వెలుగును మరింత ప్రకాశవంతంగా చేయడానికి పాఠశాలల ఉపాధ్యాయులే నిరంత కృషి చేయవలసి వస్తుందని పిల్లల ఆనందం ఆరోగ్యం అభివృద్ధి మా ప్రధాన లక్ష్యమని బాలల దినోత్సవ సందర్భంగా చిన్నారులందరూ చిరునవ్వులతో కొత్త ఆశలతో ముందుకు సాగాలని ఈ బాలల దినోత్సవ సందర్భంగా ఉపాధ్యాయులే వంట వార్పు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులకు మంచి భోజనం ఏర్పాటు చేసి వారికి అందించారని బాలల దినోత్సవ సందర్భంగా విద్యార్థి విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాబూలాల్ ,వీరన్న, ఉపాధ్యాయులు అతిరామ్ రాజా రవీందర్ మోహన్ వివిధ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులుగా మారి పాటాలు బోధించిన విద్యార్థులు

**- బాలల దినోత్సవం సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన ఉపాధ్యాయులు**

**- వ్యాసరచన, ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు**



**చంద్రుగొండ ప్రభాతవార్త:** భారత తొలి ప్రధాని దివంగత జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా శుక్రవారం చంద్రుగొండ మండలం లోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రాథమిక పాఠశాల, సెయింట్ జోసెఫ్ పాఠశాలల్లో జాతీయ బాలల దినోత్సవం వేడుకలు నిర్వహించారు. చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారు. పలు పాఠశాలల్లో విద్యార్థులు కలెక్టర్లు, డీఈవో, ఎంఈవో, పీడీల వేషధారణలతో అలరించారు. సెయింట్ జోసెఫ్ పాఠశాలలో బాలల దినోత్సవం పురస్కరించుకొని ఉపాధ్యాయులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు, నిర్వహించి విద్యార్థులను ఆకర్షించారు. అనంతరం వ్యాసరచన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉప్పల్ రెడ్డి, సిస్టర్ లత, అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ... జాతీయ బాలల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నవంబర్ 14న ఘనంగా జరుపుకోవడానికి ప్రధాన కారణం భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పుట్టినరోజున ఈ వేడుకలు జరుపుకోవడం జరుగుతుందన్నారు. దీని ముఖ్య ఉద్దేశం పిల్లల హక్కులు, విద్య, సంక్షేమంపై అవగాహన పెంచడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ రోజున పిల్లల కోసం ఆటలు, డ్రాయింగ్ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పాటల పోటీలు వంటివి నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ గెలుపు

**- సంబురాల్లో కాంగ్రెస్ నాయకులు...**

లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త:



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ గెలుపుతో ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల ఉన్న నమ్మకం స్పష్టంగా కనపడుతుందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ అఖండ మెజారిటీతో విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న తూము చౌదరి మాట్లాడుతు.. కేటీఆర్ జిమ్మిక్కులు విచ్చలవిడిగా విడిగా పంచిన డబ్బులు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత సెంటిమెంట్ డైలాగులు బిఆర్ఎస్ సోషల్ మీడియా చేసిన విష ప్రచారం ఏవి కూడ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపును ఆపలేదన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ గెలుపు ముఖ్యమన్న విషయాన్ని అర్థం చేసుకున్నారన్నారు. రౌండ్ రౌండ్‌కూ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ పెరిగిన ఆధిక్యమే ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి పాలనపై ఉన్న నమ్మకాన్ని చూపించిందన్నారు. జూబ్లీహిల్స్ గెలుపే నాంది గా రాబోయే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతామని జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెదబాబు, పిఎసిఎస్ అధ్యక్షులు మండే హనుమంతరావు, పిఎసిఎస్ ఉపాధ్యక్షులు కూచిపూడి జగన్, పూనెం శ్రీనివాస్, మైనార్టీ జిల్లా కార్యదర్శి ఎండి. గౌస్ భాయ్, మాజీ సర్పంచ్ బండ.వెంకటేశ్వర్లు, లాలు, తాటి తిరుమలేష్, రావు మధు, కొంపెల్లి వీరయ్య, ఉబ్బనీ రాజు, వజ్జ చందు, అంతడపుల కృష్ణ, ఐకి సత్యనారాయణ, కుంజ సూరిబాబు, ఎండి అయబ్ భాయ్,కాంపెల్లినరేష్, వంశీ, బ్యాండ్ రమణ, సుందర్ లాల్ కోరి, మాజీ ఉప సర్పంచ్ మహేష్, శివ, మాతిన్త దితరులు పాల్గొన్నారు.

## డీఎంహెచ్ఓ తుకారాం రాథోడ్ ఆకస్మిక సందర్శన

జూలూరుపాడు ప్రభాతవార్త, నవంబర్ 14:

జూలూరుపాడు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. ఆసుపత్రిలో ఔట్ పేషెంట్, ఇన్ పేషంట్, నిర్వహణ రికార్డులను పరిశీలించారు. రోగులకు ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను గురించి ఆరా తీశారు. సీజనల్ వ్యాధుల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు తేజస్వి, సిబ్బందికి సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, సకాలంలో వైద్యం అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు తేజస్వి, ఫార్మసిస్ట్ తులసిరాం, యుడిసి వెంకటేశ్వర్లు, స్టాఫ్ నర్స్ సుకుమారి, సిబ్బంది ఉన్నారు.



## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక గెలుపుతో వల్లభిలో కాంగ్రెస్ కార్యకర్తల సందడి



ముదిగొండ ప్రభాతవార్త:

వల్లభి గ్రామంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ విజయం సందర్భంగా పండుగ వాతావరణం నెలకొంది. గెలుపుపై హర్షం వ్యక్తం చేసిన స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు ఏలూరి భాస్కర్, సీనియర్ నాయకులు బిచ్చాల బిక్షం మాట్లాడుతూ ఉపఎన్నికలో గెలుపు ప్రజలు ప్రజా ప్రభుత్వానికి ఇచ్చిన మద్దతుకు నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి-భట్టి విక్రమార్క నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలు, అవసరాలను మరింత సమర్థవంతంగా తీర్చగలదనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ విజయం పార్టీకి, ప్రభుత్వానికి నూతన ఉత్తేజం నింపుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బిచ్చాల అన్వేష్, సీనియర్ నాయకులు బిచ్చాల వెంకటేశ్వర్లు, కోడారి వెంకటేశ్వర్లు, ఆత్మ కమిటీ డైరెక్టర్ షేక్ గుడ్ సాహెబ్, శీది సెల్ అధ్యక్షులు చేకూరి రామారావు, కొత్తపల్లి కృష్ణ, సురపల్లి భాస్కర్, కొండ రాంబాబు, చేకూరి బిక్షం, బిచ్చాల శ్రీనివాసరావు, ఏసు హనుమంతరావు, కోటి, యువజన కాంగ్రెస్ నాయకులు దరిపల్లి వెంకటేష్, పరికపల్లి వినోద్, సురపల్లి వీరబాబు, హరీష్, రాకేష్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పరిపాలనలో మహిళలు ముందంజలో ఉండాలి



బోనకల్, ప్రభాతవార్త:

బోస్కో సేవా కేంద్ర , హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో పరిపాలన అభివృద్ధిలో మహిళా పాత్ర అనే అంశంపై గ్రామస్థాయిలో ఎలక్షన్లో పాల్గొననున్న మహిళ నాయకులను అవగాహన సదస్సును , గోవిందాపురం ఏఎల్సి సెంటర్ వేదిక లో నిర్వహించడం జరిగింది. పరిపాలన అభివృద్ధిలో మహిళా పాత్ర పై రాబోవు పంచాయతీ ఎలక్షన్లో మహిళా పాత్ర పై అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రీజనల్ కోఆర్డినేటర్ సోడా బత్తిన అంబేద్కర్ మాట్లాడుతూ పరిపాలన అభివృద్ధిలో మహిళా పాత్ర పై వివరించారు పురుషులు మహిళలతో సమానంగా అభివృద్ధి చెందుతూ గ్రామస్థాయిలో పరిపాలనలో కూడా మహిళలు ఎదగాలని చెప్పి ఆకాంక్షి ంచారు అంతేకాకుండా ఎఫెక్ట్ సంస్థ ప్రతినిధి సురేష్ కి రిసోర్స్ పర్సన్ గా వ్యవహరిస్తూగుడ్ గవర్నెన్స్ , నాయకత్వ లక్షణాల పైన అవగాహన కల్పించి ముఖ్యంగా మహిళలు రాజకీయ రంగంలో పైకి రావడానికి పురుషుల పాత్ర కూడా ముందు ఉంటుందని దీంట్లో పురుషులు కూడా సహకరించాలని కోరారు, గ్రామస్థాయిలో రాజకీయంలో మహిళలు పాల్గొని వారి యొక్క ప్రాథమిక హక్కులు విధులు భంగం కలగకుండా మహిళలు ముందుకు వెళ్లే విధంగా పురుషులు వారికి తోడ్పాటు అందించాలని చెప్పి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కే కరుణ ఎఫర్ట్ కోఆర్డినేటర్, లక్ష్మీ మ్రకాంతం మాస్ డైరెక్టర్, బి ఎస్ కే ప్రతినిధులు జై శిరీష, గోపి బోనకల్ మాజీ ఎంపీపీ శ్రీమతి పాల్గొన్నారు.

## ఘనంగా రత్నాకర్ 20వ వర్ధంతి వేడుకలు..



చింతకాని ప్రభాతవార్త నవంబర్ 14:

మండల కేంద్రంలోని మాజీ వైస్ ఎంపీపీ బండి రత్నాకర్ చనిపోయి నేటికి 20 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మండల కేంద్రంలో టీడీపీ మండల అధ్యక్షుడు తేలుకుంట్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా20 వా వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చింతకాని ప్రధాన కూడలి లోని రత్నాకర్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంలో టిడిపి మండలంలో అభివృద్ధికి రత్నాకలు చేసిన కృషి ఆయన సేవలను స్మరించుకున్నారు ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు నన్నక గోపాలరావు, మండల కోశాధికారి మల్లెల సత్యనారాయణ, నన్నక రామారావు, మల్లెల వెంకటేశ్వర్లు, కూచిపూడి సతీష్, తాళ్లూరి రాము, పగిడిపల్లి పానకాలు, ఏసుపోగు రాంబాబు, జానిమియా, ఎన్నెబోయిన వెంకన్న, పొనుగోటి బాబు, యండపల్లి గోపి, పోతురాజు గోపాలరావు బండి రత్నాకర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన విద్యుత్ సేవలను అందించేందుకు కృషి

### - డిఈగా విధుల్లో చేరిన బండి శ్రీనివాసరావు



మధిర నవంబర్ 14 ప్రభాతవార్త :

మధిర నియోజకవర్గం పరిధిలో మెరుగైన విద్యుత్ సేవలను ప్రజలకు అందించేందుకు కృషి చేస్తానని మధిర డివిజన్ ఇంజనీర్ బండి శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. శుక్రవారంకొత్తగా ఏర్పాటు చేసిన మధిర విద్యుత్ శాఖ డివిజన్ కు ఇంజనీరుగా నియమితులైన ఆయన మధిరలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో బాధ్యతలను చేపట్టారు. కార్యాలయానికి చేరుకున్న ఆయనకు మధిర ఏడీఈ అనురాధ డివిజన్ పరిధిలోని అధికారులు సిబ్బంది స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. మధిర, ఎర్రుపాలెం, బోనకల్, చింతకాని, ముదిగొండ మండలాలను అనుసంధానిస్తూ నూతనంగా మధిర డివిజన్ ను డిప్యూటీ సీఎం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషితో ఏర్పాటు కావడం ఈ ప్రాంత అభివృద్ధికి జరుగుతున్న కృషి లో భాగమని అన్నారు. నియోజకవర్గంలో ఇటీవల కొత్తగా ఐదు సబ్ స్టేషన్లను అండర్ గ్రౌండ్ కేబుల్ వ్యవస్థను నూతనంగా సుమారు రూ 50 కోట్ల అంచనా తో అభివృద్ధి కార్యక్రమాలకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భూమి పూజలు చేశారన్నారు. నిరంతరం నాణ్యమైన విద్యుత్తును అందించడమే లక్ష్యంగా విద్యుత్ శాఖలో పలు కార్యచరణ చర్యలకు శ్రీకారం చుట్టారన్నారు. నియోజకవర్గంలో సోలార్ పవర్ ను ఉత్పత్తి చేయడం గృహాలకు ఉచితంగా విద్యుత్తును అందించే పైలెట్ ప్రాజెక్టు కింద సిరిపురం బోనకల్లు కేంద్రాలుగా డిప్యూటీ సీఎం ఎంపిక చేశారని, నియోజకవర్గంలో మహిళా సాధికారత లక్ష్యంగా సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు గ్రీన్ ఎనర్జీ ప్లాంట్లు ఏర్పాటు చేసుకునే అవకాశాలను కల్పించే విధంగా ప్రణాళికయుతమైన చర్యలకు ఆయన మధిర నియోజకవర్గం ను ఎంపిక చేసుకోవడం జరిగిందన్నారు. ఈ లక్ష్యాల సాధనకు తొలి అడుగుగా చేపడుతున్న పథకాలను నిరంతరం పర్యవేక్షించే బాధ్యతలకు అనుగుణంగా పూర్తిస్థాయి అధికార యంత్రంగాన్ని నియమించడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం ఆలోచనల లక్ష్య సాధనకు కృషి చేయడంతో పాటు మెరుగైన విద్యుత్తు సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అధికారులు సిబ్బందితో కలిసి కృషి చేస్తామని డి ఈ బండి శ్రీనివాస్ తెలిపారు. కాగా గతంలో తెలంగాణ ఉద్యమ కాలంలో మధిరలో ఏడీఈ గా సమర్థవంతమైన విధులను నిర్వహించి ఈ ప్రాంత ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించి ప్రస్తుతం వైరా డివిజన్ ఇంజనీర్ గా విధులు నిర్వహించిన బండి శ్రీనివాస్ ను మధిర డివిజన్ కు డి గా నియమించడం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి. ఈ కార్యక్రమంలో ఖమ్మం టౌన్ డిఈ రామారావు, వైరా సబ్ డివిజన్ ఏడీఈ కిరణ్, ముదిగొండ ఏడిఈ సత్యనారాయణ, బోనకల్ నూతన ఏడిఈ ఆనంద్ మధిర, ఎర్రుపాలెం, బోనకల్, చింతకాని, ముదిగొండ మండలాల నుంచి వచ్చిన అధికారులు విద్యుత్ శాఖ వివిధ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొని అభినందనలు తెలిపారు.

## ఘనంగా సహకార వారోత్సవం



**మధిర నవంబర్ 14 ప్రభాతవార్త :** 72వ సహకారవారోత్సవాలలో భాగంగా మండల పరిధిలోని సిద్దినేనిగూడెం సొసైటీ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యాలయఆవరణలో చైర్మన్ కటికల సీతారామి రెడ్డి జెండా ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ ద్వారా రైతులకు రుణాలను విత్తనాలను ఎరువులను పంపిణీ చేయడం జరుగుతున్నదని అన్నారు. రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను అమలులో సొసైటీలు కీలకంగా బాధ్యతలు వ్యవహరిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమం లో సొసైటీ డైరెక్టర్ సూర్రంశెట్టి కిషోర్ చల్లాలింగారెడ్డి సొసైటీ సీఈఓ కృష్ణారెడ్డి సిబ్బంది స్వప్న శ్రీకాంత్ వెంకటేశ్వర్లు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




## చిత్తడి నేలలు (వెట్ ల్యాండ్) పరిరక్షణకు కృషి

### - తుమ్మలమ్మ చెరువును పరిశీలించిన వెట్ ల్యాండ్ కమిటీ

చింతకాని ప్రభాతవార్త నవంబర్ 14:



చిత్తడి నేలలు (వెట్ ల్యాండ్) గుర్తించి వాటి పరిరక్షణకు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మండల పరిధిలోని మత్కేపల్లి గ్రామ తుమ్మలమ్మ చెరువును వెట్ ల్యాండ్ కమిటీ తో కలిసి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ చిత్తడి నేలలు గుర్తించడం ద్వారా భూమి యాజమాన్యం ఎట్టి పరిస్థితుల్లో మారదని, రైతులు, భూయజమానులు ఎవరు అనవసర ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. చిత్తడి నేలల్లో పరిమితులు మాత్రమే అమలు చేయడం జరుగుతుందని అన్నారు నది, ఇతర నీటి వనరుల తీర ప్రాంతంలో లోతు తక్కువగా ఉండి ఎక్కువ కాలం నీటి నిల్వ ఉండే భూములను చిత్తడి భూముల (వెట్ ల్యాండ్) అంటారని, ఈ భూముల సంరక్షణ కోసం 2017 సంవత్సరంలో ప్రభుత్వం కొన్ని నిబంధనలు ప్రవేశపెట్టిందని అన్నారు. చింతకాని మండలాన్ని పైలెట్ క్రింద ఎంపిక చేసి ముందస్తుగా చిత్తడి నేలలు గుర్తించి అక్కడ పర్యావరణ పరిరక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. నీటి వనరుల్లో ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ సమీపంలో తడి భూములను గుర్తిస్తున్నామని అన్నారు. చిత్తడి నేలల భూ స్వభావ మార్పు చేయరాదని, పరిశ్రమలు ఏర్పాటు చేయవద్దని, నిర్మాణ వ్యర్థాలు, ఇతర వ్యర్థాలు వేసేందుకు ఉపయోగించవద్దని, శుద్ధి చేయని వ్యర్థాలను విడిచి పెట్టడానికి వీలు లేదని అన్నారు చిత్తడి నేలల్లో అనేక రకాల మొక్కలు, పక్షులు జంతువులు ఆవాసాలను ఏర్పర్చుకుంటాయని అన్నారు. తడి భూములలోకి కాల్వ సహజ ప్రవాహంలో మానవ జోక్యాన్ని గుర్తించాలని, తడి భూములను రక్షించేందుకు కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా చెరువు మ్యాప్, సరిహద్దులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి వెంకట్రామ్, తహసిల్దార్ బాబ్జి ప్రసాద్ ఎంపీడీవో సుంచు శ్రీనివాసరావు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ సీనియర్ నాయకులు బొమ్మినేని తనయుడు రమేష్ మృతి



బోనకల్, ప్రభాతవార్త :

మండలంలోని రాయన్నపేట గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు, విజయ డైరీ మాజీ ఛైర్మన్ బొమ్మినేని హన్మంతరావు తనయులు బొమ్మినేని రమేష్ కాలేయ వ్యాధితో శుక్రవారం మృతి చెందారు. ఆయన మృతదేహానికి సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్ లు పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు. ఆయన అంత్యక్రియలు శనివారం రాయన్నపేట కుటుంబీకులు నిర్వహించనున్నారు. నివాళులర్పించిన వారిలో శాఖ కార్యదర్శి ఏలూరి పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు వల్లెబోయిన జానయ్య, వల్లెబోయిన వీరభద్రం, తోటపల్లి ఆనందరావు, మరీదు వెంకటేశ్వర్లు, మరీదు ఈశ్వరమ్మ, ఏదుళ్ల సత్యం, మరీదు హన్మంతరావు, వడ్డెబోయిన సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా "చైతన్యం డ్రగ్స్‌పై యుద్ధం" ముగింపు ర్యాలీ

**- లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డ్ నుండి ప్రకాశం స్టేడియం వరకు భారీ ర్యాలీ..**

**- పాల్గొన్న జిల్లా ఎస్పీ, జిల్లా జడ్జి, జిల్లా కలెక్టర్**

కొత్తగూడెం క్రైమ్, నవంబర్ 14 ప్రభాతవార్త:







జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా పోలీసుల ఆధ్వర్యంలో అక్టోబర్ 15 వ తేదీ నుండి ఈనెల 14వ తేదీ శుక్రవారం వరకు నెల రోజుల పాటు చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం పేరుతో అనేక అవగాహనా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ రోజు ఈ కార్యక్రమాన్ని ముగిస్తూ కొత్తగూడెం పట్టణంలో భారీ ర్యాలీని నిర్వహించారు. లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డ్ నుండి ప్రకాశం స్టేడియం వరకు సాగిన ఈ ర్యాలీలో స్థానికులు, విద్యార్థులు, ప్రజాప్రతినిదులు, పుర ప్రముఖులు తదితరులు బారీ సంఖ్యలో పాల్గొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో సుమారు నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా ఉధృతంగా నిర్వహించిన "చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం" అవగాహనా కార్యక్రమాల ముగింపు సభ ఈ రోజు జిల్లా కేంద్రంలోని ప్రకాశం స్టేడియంలో అట్టహాసంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా జిల్లా జడ్జి పాటిల్ వసంత్, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యలు పాల్గొన్నారు. ఈ నెల రోజుల ప్రచార కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం యువతను, విద్యార్థులను మాదక ద్రవ్యాల (డ్రగ్స్) కోరల నుండి రక్షించడం, డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలపై సమగ్ర అవగాహన కల్పించడం. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాలు ముఖ్యంగా విద్యా సంస్థలు, కళాశాలల్లో పోలీసు అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహనా సదస్సులు, ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు ప్రజా ప్రతినిధులను ఈ అవగాహనా కార్యక్రమాల్లో భాగం చేశారు. ఈ ముగింపు సభలో సుమారుగా 5000 మంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పాల్గొన్న వారందరికీ ఆయా స్కూల్లు, కళాశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసి అలరించారు. చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం ముగింపు సభలో ముందుగా

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... డ్రగ్స్ వాడకం అనేది వ్యక్తిగత సమస్య కాదని, ఇది సామాజిక రుగ్మత అని, దీనిపై పోలీసులతో పాటు ప్రతి పౌరుడు యుద్ధం చేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో కూడా ఈ చైతన్యం కార్యక్రమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ముగింపు వేడుకలో చురుకుగా పాల్గొన్న విద్యార్థులకు, స్వచ్ఛంద సంస్థలకు, జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు.

జిల్లాను డ్రగ్స్ రహిత భద్రాద్రి గా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని, డ్రగ్స్ కు సంబంధించిన సమాచారాన్ని ధైర్యంగా తమకు తెలియజేయాలని పోలీసులు కోరారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ యంత్రాంగం తరఫున డ్రగ్స్ నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలను, అభివృద్ధికి డ్రగ్స్ లేని సమాజం యొక్క ఆవశ్యకతను వివరించారు. నెల రోజుల పాటు ఎస్పీ సారథ్యలో విజయవంతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన పోలీసు శాఖను మరియు చైతన్యం అవగాహనా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న యువతను, విద్యార్థులను అభినందించారు. డ్రగ్స్ సమస్య కేవలం చట్టాన్ని అమలు చేసే సమస్య కాదని, ఇది సామాజిక, ఆర్థిక అభివృద్ధికి పెద్ద అవరోధమని పేర్కొన్నారు. డ్రగ్స్ నిర్మూలనలో పోలీసులతో పాటు ప్రభుత్వ యంత్రాంగం (విద్య, వైద్యం, సంక్షేమం) చురుగ్గా పాల్గొనాలని నొక్కి చెప్పారు. జిల్లాలోని విద్యా సంస్థలు మరియు హాస్టళ్లలో ప్రత్యేక నిఘా ఉంచాలని, అనుమానాస్పద కార్యకలాపాల గురించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిర్భయంగా అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. యువత డ్రగ్స్ కు బానిసలు కాకుండా ఉండేందుకు క్రీడలు, కళలు, సాంస్కృతిక కార్యక్రమాలు వంటి సానుకూల ప్రత్యామ్నాయాలను అలవాటు చేసుకుని డ్రగ్స్ కు వ్యతిరేకంగా యువత సైనికులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ బారిన పడిన వారికి సరైన చికిత్స మరియు పునరావాస సౌకర్యాలు కల్పించడానికి జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. జిల్లా జడ్జి పాటిల్ వసంత్ మాట్లాడుతూ... డ్రగ్స్ నియంత్రణకు సంబంధించిన చట్టపరమైన అంశాలు, నేరస్తులకు విధించే శిక్షలు మరియు న్యాయ వ్యవస్థ పాత్ర గురించి వివరించారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు సంబంధించిన చట్టం ఎంత కఠినంగా ఉంటుందో వివరించారు.

డ్రగ్స్ తయారీ, సరఫరా, విక్రయం మరియు వాడకం అనేది క్షమించరాని నేరం అని నొక్కి చెప్పారు.

ఈ చట్టం కింద నేరం రుజువైతే కఠిన కారాగార శిక్షలు, భారీ జరిమానాలు ఉంటాయని యువతకు సూచించారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం న్యాయ వ్యవస్థ ఎల్లప్పుడూ పోలీసులకు, ప్రజలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిధులకు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులతో పాటు జిల్లా అటవీ అధికారి కృష్ణ గౌడ్, అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, జిల్లా రవాణాధికారి వెంకటరమణ, సూపరింటెండెంట్ జానయ్య, మున్సిపల్ కమీషనర్ సుజాత, డిఎస్పీలు రెహమాన్, చంద్రభాను, రవీందర్ రెడ్డి, సతీష్ కుమార్, మల్లయ్య స్వామి, అశోక్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం...

**- పాల్గొన్న జిల్లా కలెక్టర్..**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 14 ప్రభాతవార్త:





58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెం నందు 14 నవంబర్ ప్రారంభించబడినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటేల్ జ్యోతి ప్రజ్వలన చేసి నెహ్రూ, ఎస్ ఆర్ రంగనాథన్ల చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతిని వెలిగించి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పసుపులేటి వీరబాబు గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మొదటి రోజు పిల్లల దినోత్సవం చిన్నారులు ఆటపాటలతో అల్లరించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయాలు తాను చదువుకునే రోజుల్లో ఎంతగానో ఉపయోగపడినవని ఇలాంటి మౌలిక సదుపాయాలు నా చిన్నతనములో లేవని ఈ రోజులు ఇన్ని సదుపాయాలు ఉన్న గ్రంథాలయాలు ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులకు జ్ఞానాన్ని సంపాదించుటకు అన్ని విధాలా తోడ్పడుతున్నాయని ఇంటర్నెట్లు వైఫైలు కంటే పుస్తక జ్ఞానం అనేది చాలా ముఖ్యమని పుస్తకాల ద్వారానే విజ్ఞానం దొరుకుతుందని వాటిని మన నిత్యజీవితంలో ఒక అలవాటుగా చేసుకోవాలని చెప్పారు అదేవిధంగా గ్రంథాల మౌలిక సదుపాయాల కోసం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని గ్రంథాలయాల అభివృద్ధికి తన వంతు బాధ్యతను అందిస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆఫీస్ ఇంచార్జ్ నవీన్ కుమార్, గ్రంథ పాలకురాలు జి మణిమృదుల, శాఖ గ్రంథ పాలకులు మధుబాబు వాణి జానీ రుక్మిణి పాల్గొన్నారు.

## గిరిజనుల జీవనోపాధి అభివృద్ధితోనే అటవీ రక్షణ సాధ్యం

**- జిల్లా అటవీ సంరక్షణ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్**

కొత్తగూడెం, నవంబర్ 14 ప్రభాతవార్త:



అటవీ భూముల సంరక్షణ అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా అటవీ సంరక్షణ కమిటీ సమావేశం ఆయన అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... అటవీ భూముల పరిరక్షణను అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. గిరిజనులు పోడు నరికకుండా చూడటం అత్యవసరమని, ఇందుకోసం వారికి తగిన జీవనోపాధి అవకాశాలు కల్పించడం కీలకమని చెప్పారు. జిల్లాలో గుత్తికోయ గిరిజనుల నివాస గుంపులు, వారి జనాభా, అవసరమైన సౌకర్యాలపై పూర్తి నివేదికలను సిద్ధం చేసి, ఆ నివేదికల ఆధారంగా వారికి తగిన ప్రదేశాల్లో అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అటవీ సంరక్షణ భవనాలను నిర్మించి వాటి ద్వారా గిరిజనుల అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. గిరిజనులకు చేపల పెంపకం శిక్షణ, లైవ్లీహుడ్ షెడ్ల ఏర్పాటు వంటి జీవనోపాధి కార్యక్రమాలు చేపడితే పోడు నరికే పరిస్థితులు గణనీయంగా తగ్గుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. జీవనోపాధి కల్పించిన తర్వాత కూడా ఎవరైనా పోడు నరికితే పీడీ యాక్ట్ అమలు చేయాలని హెచ్చరించారు. ఇప్పటికే నరికిన పోడు ప్రదేశాల్లో వెంటనే వెదురు మొక్కలు నాటాలని సూచించారు. జిసిసి ద్వారా అటవీ ఉత్పత్తుల మార్కెటింగ్‌ను పెంపొందించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్ప చెట్ల సర్వే నిర్వహించి, రాబోయే సీజన్‌లో ఒక్క ఇప్పపువ్వు కూడా వృథా కాకుండా నెట్‌లతో సేకరించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. నాణ్యమైన ఇప్పపువ్వుకు కిలోకు రూ. 2000 వరకు ధర లభిస్తుందని, తుమ్మజిగురు, శంకుపుష్పం వంటి విలువైన అటవీ ఉత్పత్తులను అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. గుత్తికోయ యువతకు ఫర్నిచర్ తయారీ రంగంలో అవకాశాలు ఉన్నాయని, ఇందుకు అనుగుణంగా శాఖలు శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో విస్తారమైన అటవీ భూభాగం ఉన్నందున, అటవీ చట్టాలను అనుసరిస్తూ పర్యాటక రంగ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తుమ్మల చెరువు, కిన్నెరసాని, ఇల్లందు, రథం గుట్ట వంటి ప్రాంతాల్లో ట్రెక్కింగ్ కార్యక్రమాలు ప్రారంభించాలని, ముక్కోటి ఏకాదశి నాటికి ఐదు ట్రెక్కింగ్ మార్గాలను గుర్తించాలని ఆదేశించారు. ఇరిగేషన్, మిషన్ భగీరథ, ట్రైబల్ వెల్ఫేర్, ఆర్ అండ్ బి, రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు అటవీ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, అటవీశాఖ వీరికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం వివిధ శాఖలకు సంబంధించిన అటవీ అనుమతులు, పెండింగ్ పనులు, అటవీ సంరక్షణ చర్యల పురోగతిపై సమీక్షించారు. జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ...అటవీ సంరక్షణ కోసం శాఖ ఇప్పటికే పలు కార్యక్రమాలు చేపట్టిందని, గిరిజనుల జీవనోపాధి మెరుగుపడేలా ప్రత్యేక అభివృద్ధి ప్రాజెక్టులు అమలు చేస్తున్నట్లు తెలిపారు. పోడు ప్రదేశాలను గుర్తించి అక్కడ పునర్వనీకరణ కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ... అటవీ భూముల రక్షణలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. పోడు నరికే సంఘటనలను త్వరితగతిన గుర్తించేందుకు ప్రత్యేక పర్యవేక్షణ బృందాలను ఏర్పాటు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అటవీ చట్టాల అమలులో ఇతర శాఖలతో సమన్వయం మరింత బలపడేలా పోలీస్ శాఖ చర్యలు చేపడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, విద్యుత్ శాఖ అధికారి మహేందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, అటవీశాఖ అధికారులు, పోలీస్ శాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.



# సర్వజ్ఞ స్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 14, ప్రభాతవార్త :**

సర్వజ్ఞ పాఠశాల లో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని నెహ్రూ చిత్రపటానికి పాఠశాల డైరెక్టర్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ భవితవ్య నిర్మాణం జరిగేది పాఠశాలల్లోనే అన్నారు. ఖినేటి బాలలే రేపటి పౌరులని, ప్రతి విద్యార్థికి ఒక లక్ష్యం ఉండాలని దాని కొరకు ప్రణాళికాబద్ధంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.



# త్రివేణి అంగరంగ వైభవంగా బాలల దినోత్సవ వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 14 ప్రభాతవార్త:**

జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని త్రివేణి పాఠశాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ.. నేటి బాలలే భవిష్యత్తు భారత నిర్మాతలని, వారి సర్వతో ముఖాభివృద్ధి జాతి అభివృద్ధి అని అందుకు త్రివేణి పాఠశాల ఎల్లప్పుడూ తన వంతుగా కృషి చేస్తుందని అన్నారు. ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ బాలల ఔన్నత్యం కోసం శ్రమించడానికి త్రివేణి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని, ఆ మార్గంలోనే విద్య ప్రణాళిక రచించబడిందని అందుకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# న్యూఇరాలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 14 ప్రభాతవార్త:**

న్యూఇరా పాఠశాలలో చిల్డ్రన్స్ డే వేడుకలు ఆనందోత్సాహాల మధ్య జరిగాయి. బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాల చైర్మన్ ఐ.వి.రమణారావు, డైరెక్టర్ డాక్టర్ పి. భూమేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.. ప్రాజెక్టులు, విద్యాలయాలు ఆధునిక దేవాలయాలని, ఇవన్నీ నెహ్రూ ముందు చూపుకు నిదర్శనాలని ఈ సందర్భంగా తెలిపారు.



# శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ పోలీస్ వెల్ఫేర్ స్కూల్లో క్రీడా పోటీలు





**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:** పాఠశాలల్లో క్రీడల పోటీలు విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యానికి తోడ్పడతాయని శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ స్కూల్ చైర్పర్సన్ నిష్ఠశర్మ అన్నారు. శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ పోలీస్ సంక్షేమ ఉన్నత పాఠశాలలో ఈరోజు నిర్వహించిన క్రీడా పోటీలను స్కూల్ చైర్ పర్సన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ....ఈ పోటీలు విద్యార్థులలో ప్రతిభను వెలికితీయడానికి, శిక్షణ ఇవ్వడానికి మరియు వివిధ స్థాయిలలో (జోనల్, జిల్లా, రాష్ట్ర) వారికి అవకాశం కల్పించడానికి దోహదం చేస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏ ఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఏ ఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ఐ కామరాజు, ప్రిన్సిపాల్ శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

# 18న నాయి బ్రాహ్మణుల వనమహోత్సవం

## - నాయి బ్రాహ్మణులు వేలాదిగా తరలిరండి

## - నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఖమ్మం నగర అధ్యక్షులు జగదీష్ నాయి

**ఖమ్మం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :**

ఆత్మీయత, అనురాగాలకు వేదికగా ఈనెల 18న మంగళవారం ఖమ్మం నగరం గొల్లగూడెం రోడ్డులో గల చెరుకూరి వారి మామిడితోటలో నాయి బ్రాహ్మణుల కార్తీకమాస వనసమారాధన కార్యక్రమాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయి బ్రాహ్మణులు కుటుంబ సమేతంగా తరలివచ్చి విజయవంతం చేయాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఖమ్మం నగర అధ్యక్షులు యలమంచిలి జగదీష్ నాయి, ఉద్యోగ సంఘ నాయకులు దేవరకొండ సైదులు నాయి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కొలిపాక బాబురావు పిలుపునిచ్చారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఆధ్యాత్మికత, ఆహ్లాదం, ఐక్యమత్యమే లక్ష్యంగా నవంబర్ 18న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నాయి బ్రాహ్మణులందరూ ఒక కుటుంబంగా ఒక దగ్గరకు రావడం గొప్ప ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలి అన్నారు. ఇది భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ సంవత్సరం మొదలుకొని ప్రతి సంవత్సరం జరిగే వనమహోత్సవాలు నాయి బ్రాహ్మణుల అభివృద్ధికి వేదిక అవ్వాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో ఉద్యోగ సంఘ నాయకులు జిడుగు వెంకటరామకృష్ణ, జిల్లా నాయకులు సంధ్యాల నరసింహారావు, రావులపాటి శ్రీనివాస్, సంఘం గౌరవ సలహాదారులు సూత్రాల శ్రీనివాసరావు నాయి, దోమకొండ నాగేశ్వరరావు నాయి, వర్కింగ్ ప్రెసిడెంట్ లు తుపాకుల కృష్ణ నాయి, శ్రీరాముల సైదులు నాయి, శ్రీపతి రామనాథం నాయి, కొలిపాక రాఘవేంద్రరావు నాయి, సహాయ కార్యదర్శి సురభి సందీప్ నాయి, కోశాధికారి అద్దంకి పాపారావు నాయి, ప్రచార కార్యదర్శి చిట్యాల సైదాబాబు నాయి, స్టీరింగ్ కమిటీ సభ్యులు గరిడేపల్లి నవీన్ నాయి, సభ్యులు మాదారపు భిక్షం నాయి తదితరులు పాల్గొన్నారు.




# మల్లెమడుగు పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**ఖమ్మం అర్బన్, నవంబర్14(ప్రభాతవార్త):**



ఖమ్మం అర్బన్ మండలం మల్లెమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. నవంబర్ 14 న జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని బాలల దినోత్సవం పేరెంట్ టీచర్ మీటింగ్ తో కలిపి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జరుపుకున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె .సాంబమూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఇందులో బాలికల అక్రమ రవాణా అనే నాటిక ఎంతో ఆకట్టుకుంది, దేశ నాయకుల వేషధారణ ఎంతో ఆకర్షణీయంగా నిలిచాయని వారు తెలియజేశారు, ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన డ్రాయింగ్ వక్తృత్వ సాంస్కృతిక దేశ నాయకుల వేషధారణ లలో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానోపాధ్యాయులు చేతుల మీదుగా జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రెజొనెన్స్ శ్రీనగర్ లోబాలల దినోత్సవం వేడుకలు

## - ఉల్లాసంగా విద్యార్థుల పిక్నిక్

**ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 14, ప్రభాతవార్త:**



స్థానిక శ్రీనగర్‌కాలనీలోని రెజొనెన్స్ స్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యార్థుల విహారయాత్ర కార్తీకమాస వనసమారాధనను పాఠశాల డైరెక్టర్లు కొండా శ్రీధర్‌రావు, కొండా కృష్ణవేణి విద్యార్థుల కేరింతల నడుమ భక్తి ప్రవత్తులతో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమములో స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను, మానసికోల్లాసాన్ని పెంపొందించే ఉద్దేశ్యంతో చెరుకూరి గార్డెన్స్ లో విహారయాత్రను నిర్వహించామని, కార్తీక మాసంలో ఇలాంటివి ఏర్పాటుచేయడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కొండా కృష్ణవేణి, ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీ మోహన్ ఉపాధ్యాయులు, ఉపాధ్యేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



## స్థానికంలోనూ జెండా ఎగరేస్తాం

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోడిశాల**

**పినపాక,ప్రభాతవార్త,నవంబర్ 14:** స్థానిక సంస్థల ఎన్నికలలో సైతం కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం అన్నారు.శుక్రవారం విడుదలైన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించగా పార్టీ అభ్యర్థి గెలుపొందడంతో మండల పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇ బయ్యారం ఎక్స్ రోడ్లో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరవేస్తుందని ఆయన తెలిపారు.పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ



అడ్డ అని అన్నారు. మండలంలో 23 గ్రామ పంచాయతీలలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డ్ సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి స్థానాలు సైతం ఏకపక్షాన కాంగ్రెస్ పార్టీ కైవసం అవుతాయని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల మద్దతు కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉంటుందని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో రుజువైందని ఆయన తెలిపారు. ఎక్కడ ఎన్నిక జరిగిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలవడం పక్కా అని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కస్తూరి లింగయ్య కొండేరు సాంబ నవీన్ మనోజ్ సమ్మయ్య యువజన నాయకులు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమిలీలో ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు

**అశ్వాపురం, ప్రభాతవార్త నవంబర్ 14:**

అశ్వాపురం లోని ఎమిలీ పబ్లిక్ స్కూల్ నందు శుక్రవారం చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తామే ఉపాధ్యాయులుగా స్వయం పరిపాలన బోధన తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ములకలపల్లి గోపీనాథ్ మాట్లాడుతూ పాఠశాలలో చిల్డ్రన్స్ డే వేడుకలు నిర్వహించుకోవడం చాలా సంతోషకరమని పిల్లలే ఉపాధ్యాయులుగా బోధన చేయడం భావితరాలకు మనం ఏ ఆశయ సాధనంగా పనిచేయాలో తెలిసే విధంగా వారికి వారే ఆలోచించే ఒక గొప్ప ప్రదేశమే పాఠశాల అని అన్నారు. అనంతరం



పాఠశాలలో ఉపాధ్యాయులుగా బోధన చేసిన విద్యార్థులను ఆశీర్వదించి బహుమతులు అందజేశారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలి

**- మణుగూరు ఎంఈఓ స్వర్ణ జ్యోతి, సీఐ పాటి నాగబాబు**

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 14:**



మణుగూరు మండలం లోని సంతోష్ నగర్ లో గల ఎక్స్ లెంట్ స్టార్ హై స్కూల్ నందు శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మణుగూరు ఎంఈఓ స్వర్ణ జ్యోతి, సీఐ పాటి నాగబాబు హాజరై మాట్లాడారు. విద్యార్థులు మంచి క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు. పట్టుదలతో చదువుకొని తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. తొలుత విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎక్స్ లెంట్ స్కూల్స్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ ఎండి యూసఫ్, ఖాదర్, యాకూబ్ షరీఫ్, షమీనా సమి యా నయ్యర్, జీనత్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**- మణుగూరు పైలట్ కాలనీలో...**

మణుగూరు పట్టణంలోని పైలెట్ కాలనీ నందు ఎక్స్ లెంట్ హై స్కూల్లో బాలల దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు సృజనాత్మకత నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు సాంస్కృతిక ప్రదర్శనలతో పాటు చిత్రలేఖనం, వ్యాసరచన,శాస్త్రీయ మోడల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ ఎండి ఖాదర్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ లెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ ఎండి యూసఫ్ షరీఫ్,డైరెక్టర్ యాకూబ్ షరీఫ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టారు

**- నవీన్ యాదవ్ గెలుపు పట్ల ఎమ్మెల్యే పాయం హర్షం**

**మణుగూరు,ప్రభాతవార్త, నవంబర్ 14:**


జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నవీన్ యాదవ్ అత్యధిక మెజారిటీతో ఘన విజయం సాధించడం పట్ల పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేస్తూ నవీన్ యాదవ్ కు శుభాకాంక్షల తో పాటు అభినందనలు తెలిపారు. అయన శుక్రవారం ప్రభాత వార్త తో మాట్లాడారు.బీఆర్ఎస్, బీజేపీ ఎన్నో రాజకీయ కుట్రలు పన్నినా, అభివృద్ధి పట్ల నిజమైన నమ్మకం ఉన్న జూబ్లీహిల్స్ ప్రజలు ప్రజాస్వామ్యానికి పట్టం కట్టారని అన్నారు. నవీన్ యాదవ్ విజయం ప్రజల విజ్ఞతకు నిదర్శనం అని



పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ప్రజాకర్షక పథకాలు,ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు ప్రజల మనస్సును మార్చలేకపోయాయని అన్నారు. వీటన్నిటి వల్ల ప్రజలలో కాంగ్రెస్ పార్టీపై మరింత నమ్మకం పెరిగి జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి అఖండ విజయాన్ని అందించాయని అన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థికి ఇచ్చిన ఘనాభిమాన మద్దతు ప్రజా సంక్షేమం పట్ల కాంగ్రెస్ పార్టీ కి ఉన్న చిత్తశుద్ధికి ప్రతిబింబమని ఎమ్మెల్యే పాయం తెలిపారు.

## ఇంజనీర్స్ క్వాటర్స్ ను త్వరగా పూర్తి చేయాలి

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 14:** భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (బిటిపిఎస్) టౌన్ షిప్ లో నిర్మిస్తున్న డిపార్ట్మెంట్ ఇంజనీర్స్ క్వార్టర్స్ ని త్వరగా పూర్తి చేయాలని తెలంగాణ పవర్ ఇంజనీర్ అసోసియేషన్ బిటిపిఎస్ బ్రాంచ్ నాయకులు శుక్రవారం జెన్కో డైరెక్టర్ (సివిల్) అజయ్ ను కోరారు. మణుగూరులోని బిటిపిఎస్ ను సందర్శించిన డైరెక్టర్ ను బ్రాంచ్ కార్యదర్శి ఎస్. శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న టౌన్ షిప్ లో ఎస్ బీ ఐ సేవలు, ఏ టీ ఎం సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. కోల్ ప్లాంట్లోని ఉద్యోగుల కోసం సర్వీస్ బిల్డింగ్ నిర్మించాలని సూచించారు. కోల్ ప్లాంట్ లో స్టోరేజ్ షెడ్స్ నిర్మించాలని..దీనివల్ల వర్షాలు పడిన బొగ్గు తడవకుండా



ఉంటుందని వివరించారు. దుమ్ముగూడెం లోనే సీతారామ ఎత్తిపోతల పథకం పై జలవిద్యుత్ కేంద్ర నిర్మాణ అవకాశాలను పరిశీలించాలని కోరారు.వినతి పత్రం అందజేసిన వారిలో అసోసియేషన్ నాయకులు రమణ, నరేష్, మహేష్, రవితేజ, ముకుంద్, కృష్ణ తదితరులు ఉన్నారు.




## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక గెలుపు పట్ల కాంగ్రెస్ పార్టీ సంబురాలు

**అశ్వాపురం, ప్రభాతవార్త, నవంబర్ 14:**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ దాదాపు 25 వేల ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించిన నేపథ్యంలో మండల కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున విజయోత్సవ వేడుకలు నిర్వహించారు.మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (ఒరుగంటి భవన్) దగ్గర పార్టీ మండల అధ్యక్షుడు ఒరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి టపాసులు కాల్చి, ప్రజలకు మిఠాయిలు పంచుతూ విజయోత్సవ సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు ఒరుగంటి భిక్షమయ్య,పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ప్రజలు ఇచ్చిన ఈ తీర్పు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంచి పాలనకు నిదర్శనమని,తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని, బీజేపీని కూడా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని,ప్రజలు నమ్మింది ఒక్క కాంగ్రెస్ పార్టీని నమ్మి జూబ్లీహిల్స్ లో గెలిపించారని, సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరింత బలపడుతుందని,ఇంకో పది సంవత్సరాలు కూడా రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని విశ్వాసాన్ని వెలిబుచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో కాంగ్రెస్ సంబురాలు

**మణుగూరు, ప్రభాత వార్త, నవంబర్ 14:**



మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించినసందర్భంగా మణుగూరు క్యాంపు కార్యాలయం నందు సంబరాలు జరుపుకున్నన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాలలో అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో ఆనంద ఉత్సాహాలతో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చుతూ నృత్యాలు చేస్తూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీగా తరలివచ్చి అంబేద్కర్ సెంటర్ నందు బాణాసంచా కాల్చుతూ నృత్యాలు చేసి సంబరాలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జూబ్లీహిల్స్ లో ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన నవీన్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపారు. మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు బోనగిరి శివసైదులు,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సూరపరెడ్డి తరుణ్ రెడ్డి,మహిళా అధ్యక్షురాలు సౌజన్య ,కూచిపూడి బాబు , సామా శ్రీనివాసరెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సతీష్,రహీం పాషా,పోలమూరి రాజు,ఎనిక బాలు, కుర్రం రవి,రామిరెడ్డి,ఎనిక దినేష్ కోలపిన్ని మానస, ఆదిలక్షి ్మ , ముసలి శ్రీను, కటుకూరి శ్రీను, చాంద్ పాషా,ఆముదాల శ్యామల,కట్ట నరసింహ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు

ఇల్లందు అర్బన్, నవంబర్ 14, ప్రభాతవార్త:

నేటి బాలలే రేపటి పౌరులని జెడ్పిహెచ్ఎస్ చల్ల సముద్రం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో పిల్లలే ఉపాధ్యాయులుగా విద్యాబోధన చేయడం జరిగింది. సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సమాజం అభివృద్ధి జరగాలంటే మంచి పౌరులుగా ఎదగాలని కోరారు. నేటి విద్యార్థులు సెల్ఫోన్, దురలవాట్లకు దూరంగా ఉండాలని, విద్యార్థుల తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు వారి నడవడికలను గమనిస్తూ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుర్సం అంజయ్య, కల్పన, రఘు, తేజావత్ రాధ, సైదులు, ఈసం ఆశాకుమారి,



సరోజ, స్వరూప రాణి, దూప్ సింగ్, శరత్ బాబు, వెంకట్ రెడ్డి, కిన్నర రాంబాబు, దేవులాల్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదలతో కృషి చేస్తే అసాధ్యం అంటూ ఉండదు

## - ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

టేకులపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త :



బాలల దినోత్సవం సందర్భంగా టేకులపల్లి బీసీ సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల,కళాశాల నందు ముఖ్య అతిథులుగా హాజరైన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య.ముందుగా విద్యార్థులందరికి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి నివాళులు అర్పించినారు. వారు మాట్లాడుతూవిద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత




స్థాయికి ఎదగాలి, నేటి బాలలే రేపటి పౌరులుతల్లితండ్రులు ఎంతో కష్టపడి పిల్లల్ని చదివిస్తున్నారు,రైతు బిడ్డలు, వివిధ రకాల వృత్తి చేసి మిమల్ని చదివిస్తున్నారు.చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలి, చదువే మిమల్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లి మీకు మీ తల్లితండ్రులకు సమాజంలో ఒక గొప్ప గౌరవాన్ని సంపాదిస్తుంది.క్రమశిక్షణ అనేది చాలా అవసరం. పట్టుదలతో కృషి చేస్తే అసాధ్యం అనేది ఉండదు,, సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చిన నేను ఈరోజు ఒక నియోజకవర్గ ఎమ్మెల్యే గా ఉన్నానంటే క్రమశిక్షణ, పట్టుదల ఒక కారణం. ఇవన్నీ మిలో ఉండాలని మనసారా కోరుకుంటున్న.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, పి ఏ సి ఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్,టేకులపల్లి ఎస్సై రాజేందర్,బోడు ఎస్సై శ్రీనివాసరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్యానాయక్, భద్రు,బానోత్ రవి,పుణ్యా, నవీన్, కుమార్, భూక్యా సర్దార్,శేఖర్, సుధీప్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

## - ఎమ్మెల్యే కోరం కనకయ్య

ఇల్లందు రూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త:



మత్స్యకారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చల్ల సముద్రం పంచాయతీ వేములవాడ గ్రామం గోపాల చెరువు లో మత్స్య



శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చాప పిల్లలను ఎమ్మెల్యే కోరం కనకయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మత్స్యకారుల కుటుంబాలు ఆర్థిక బలోపేతమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో చేపల వంటకాలను చేర్చేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అన్నారు. మత్స్యకారుల అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బానోత్ రాంబాబు, నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, మత్స్యశాఖ జిల్లా అధికారి అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# బోడులో వరి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

టేకులపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త:

టేకులపల్లి మండలంలోని బోడు రైతు వేదికలో శుక్రవారం వరి మొక్కజొన్న కొనుగోలు కేంద్రని ఇల్లందు ఎమ్మెల్యే గోఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. కృషి విజ్ఞాన కేంద్రం వారు పొద్దుతిరుగుడు గింజల పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో రైతుల ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ధాన్యం దళారుల పాలు కావద్దు ప్రభుత్వం కల్పించే మద్దతు ధర మొక్కజొన్న 2400/వరి 2389/ పత్తి 8110/ రూపాయలు పొందాలని సూచించారు.వాటి యొక్క నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచన చేసారు. పంట మార్పిడి తప్పకుండా పాటించాలని వ్యవసాయ శాఖ అధికారులచే సలహాలు సూచనలు పాటించాలని ఆయిల్ ఫామ్ సాగు అంతర్ పంటగా మునగ సాగు చేసుకోవాలని అదేవిధంగా నూనె గింజల పంటలను సాగు చేయాలని



అన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ భరత్ పొద్దు తిరుగుడు విత్తనాలు 36 మంది రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బానోతు రాంబాబు, పిఏసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్, డీఏవో వి, బాబురావు, ఏడిఏ జి.లాల్చంద్ తాసిల్దార్ పి వీరభద్రం,ఎం ఏ ఓ అన్నపూర్ణ, హెచ్ ఓ స్రవంతి, ఎస్ఎంఎస్ బి.శివ, శరత్చంద్ర ఏ ఈ హెచ్ దేవా, ఏ ఈ ఓ రమేష్, ప్రవీణ్ ప్రకాష్ నాయక్, విశాల, శ్రావణి, భాగ్య పాల్గొన్నారు.

# విద్యాశాఖ అధికారిపై దాడి చేయడం సరైనది కాదు: టిపిటిఎఫ్ నాయకులు

**ఇల్లందు, నవంబర్, 14 ప్రభాత వార్త :** మండల విద్యాశాఖ అధికారి పై ప్రధానోపాధ్యాయుడు దాడి చేయడం సరైనది కాదని, టి పి టి ఎఫ్ నాయకులు భూక్య వెంకట్ రామ్, సర్వేశ్వరరావు, శివ, బాలు దుర్గాప్రసాద్ లు ఖండించారు. శుక్రవారం సుభాష్ నగర్ జెడ్పి ఉన్నత పాఠశాలలో ఎంఈఓ ఉమా శంకర్ పై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్ కర్రతో దాడి చేసి దుర్భాషలాడడం, మానసికంగా, శరీరకంగా గాయపరచడం మంచిది కాదన్నారు. ఉపాధ్యాయ లోకానికి చెడు సాంకేతకంగా వెళుతుందన్నారు. రోజువారి అటెండెంట్ షీట్లో మధ్యాహ్నం పెట్టాల్సిన సంతకం ఉదయమే పెడుతుండడంతో మందలించడం జరిగిందన్నారు. ఉన్నత అధికారులు ఇలాంటివి పునరావతం కాకుండా చూడాలని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# బాలలు బావి భారతావని స్వప్నాలు

## - పాఠశాలల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు
## - ఆకట్టుకుంటున్న బాలల సంస్కృతిక, ఆట పాటలు

ఇల్లందు టౌన్, నవంబర్14, ప్రభాతవార్త:



బాలలు భావి భారతావని స్వప్నాలని మార్గదర్శిని గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్లు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, యాదగిరి రాంబాబు ఆర్వపల్లి రాధాకృష్ణ, అన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని నివాళులు అర్పించారు. నేటి బాలలే రేపటి పౌరులంటూ విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. సమాజంలోని చెడుకు బాలలు దూరంగా ఉండాలని అందుకు తల్లిదండ్రుల పర్యవేక్షణ కచ్చితంగా ఉండాలని తెలిపారు. నేటి సమాజంలో విద్యార్థులను చెడు మార్గం వైపు ఉసిగొల్పుతున్న మొబైల్ ఫోన్స్ కు దూరంగా విద్యార్థులు ఉండాలని తెలిపారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పాటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఓబల్లోజు వెంకన్న, కంది గోపి, నాగరాజు, రాము, అజిత్, వీరన్న, సాగరిక, యాస్మిన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు విద్యతోపాటు వారి లోని నైపుణ్యాన్ని కూడా ప్రోత్సహించాలి

## - గ్రావిటీ స్కూల్ చైర్మన్ బోడా పుణ్య నాయక్

టేకులపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త:



టేకులపల్లి మండల కేంద్రం లోని గ్రావిటి ప్రీమియర్ స్కూల్ లో జాతీయ బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనేక పోటీలు, ఆట పాటలతో జరుపుకున్నారు. బాలల దినోత్సవం నాడు స్కూల్ లో పిల్లలే టీచర్స్ గా వ్యవహరించి పాఠాలు బోధించరు. విద్యార్థులు ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్ రాంప్ వాక్, డాన్సులతో ఆకట్టుకున్నారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాల కరెస్పాండంట్ బోడ పూనియా నాయక్ మాట్లాడుతూ పిల్లలకు చిన్న నాటి నుంచే సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రోత్సహించడం ద్వారా వారి లో నైపుణ్యాభివృద్ధి చెంది వాళ్ల ప్రతిభను మెరుగు పర్చుకునే అవకాశం ఉంటుందని, నేటి బాలలే రేపటి పౌరులు..చిన్న నాటినుంచే గొప్పగా ఆలోచించే నైపుణ్యాన్ని వాళ్లలో కల్పించాలన్నారు. గ్రావిటి ప్రీమియర్ స్కూల్ లో చదివి పైతరగతులకు వేరే స్కూల్స్ కి వెళ్లిన పిల్లలే ఆయా స్కూల్స్ లలో టాపర్స్ గా రాణిస్తున్నారని ఇది మా సంస్థకి ఎంతో గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ పూనియా నాయక్, ప్రిన్సిపాల్ బొడ్డుపల్లి బ్రహ్మచారి, డైరెక్టర్ బానోత్ గంగా,భవాని,లలిత, సునీత,సుమిత్ర,కీర్తి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# మండలంలో రూరల్ హార్టికల్చర్ వర్క్ ఎక్స్పీరియన్స్ కార్యక్రమం

## రైతులకు విద్యార్థులచేత అవగాహన సదస్సు

*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త:*

శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉద్యాన కళాశాల మోజెర్ల విద్యార్థుల ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలో రూరల్ హార్టికల్చర్ వర్క్ ఎక్స్పీరియన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మండల పరిధిలోని అచ్యుతాపురం, నారంవారిగూడెం గ్రామాల



లో విద్యార్థులు వివిధ రకాల ఆకృతులతో భూసార పరీక్షలు, జీవన ఎరువులు, హరిత గృహాలు, బహుళ అంతస్తుల పంటలు, తేనెటీగల పెంపకం, వర్మీ కంపోస్టింగ్ లాంటి ఉద్యాన రంగంలోని వివిధ ఆధునిక విశేషాల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన పరిశోధన స్థానం అశ్వారావుపేట హెడ్ డాక్టర్ విజయ క్రిష్ణ, ఉద్యాన కళాశాల మోజర్ల ఉపాధ్యాయులు భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ ఉద్యాన పంటల్లో తీసుకోవాల్సిన మెలకువలు, ఉద్యాన పంటల్లోని వివిధ అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సత్య సాగర్, శివ, నేతాజీ, అభినయ్, అజయ్, యశ్వంత్, కృష్ణ కుమార్, వంశీ ,ధర్మతేజ, నగేష్, సురేంద్రలతో పాటు గ్రామ రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ లైటింగ్ పనులపై ఎమ్మెల్యే జారె దృష్టి

## వేగంగా పూర్తిచేయాలని ఆదేశాలు

*దమ్మపేట, నవంబర్ 14 ప్రభాతవార్త:*

మండల కేంద్రం దమ్మపేటలో జరుగుతున్న సెంట్రల్ లైటింగ్ పనులను అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శుక్రవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. లైటింగ్ పోల్స్ ఏర్పాటు, వైరింగ్, ట్రాన్స్ఫార్మర్ కనెక్షన్లు, కంట్రోల్ సిస్టమ్స్, కేబుల్స్ నాణ్యత వంటి వివిధ



అంశాలను అధికారులతో సమీక్షి ంచారు. ప్రాజెక్టు పురోగతిపై పనిచేస్తున్న ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు వివరాలు తెలియజేశారు. పనుల్లో జరిగిన ఆలస్యంపై కారణాలు అడిగి తెలుసుకున్నా ఆయన, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి ప్రక్కదారి పడకుండా పనులు సమయానికి పూర్తిచేయాలని సూచించారు. ప్రభుత్వం అందించిన ప్రతి పైసా ప్రజల డబ్బే అని ఈ నిధులు వృథా కాకుండా, పనులు అత్యుత్తమ నాణ్యతతో జరగాలి. నాణ్యతపై ఎలాంటి రాజీకి అవకాశం లేకుండా చేస్తున్న ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. ఈ సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తికాగానే పరిస్థితి పూర్తిగా మారుతుందని, రహదారులు మరింత సురక్షి తంగా మారుతాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

*అశ్వారావుపేట అర్బన్, నవంబర్ 14 ప్రభాతవార్త:*

పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు చాచా నెహ్రూ, సమాజ సేవక్కులైన పోలీస్, డాక్టర్, ఆర్మీ, మదర్ థెరిస్సా వంటి వేషధారణలు, చిన్నారులు నృత్యాలు ఆకట్టుకున్నాయి. పట్టణంలోని జవహార్ విద్యాలయం, గౌతమి స్కూల్, పలు ప్రభుత్వ పాఠశాలల్లో స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు గురువులుగా





మారి తోటి విద్యార్థులకు విద్యా బోధన చేశారు. విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. అదే విధంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలతో చిన్నారులు అలరించారు. ఈ కార్యక్రమాలలో ఆయా పాఠశాలల కరస్పా ండెంట్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చడానికి కృషిచేయాలి

## బాల్య వివాహ నిర్మూలనపై ముమ్మర ప్రచారం చేయండి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

*దమ్మపేట, నవంబర్ 14 ప్రభాతవార్త:*

భద్రాద్రి జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పిలుపునిచ్చారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్ )సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలనకై 100రోజుల ప్రచార ఉద్యమ గోడ పత్రికను ఆయన తన చాంబర్లో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలు లేని తెలంగాణ లక్ష్యం లో భాగంగా భద్రాద్రి జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లా గా తెలంగాణలో కీర్తికెక్కేలా అధికారులు స్వచ్ఛంద సంస్థలు జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. స్వయం సహాయక బృందాల వారు అంగన్వాడీలు ఆశా కార్యకర్తలు మహిళలు ఈ బాల్య వివాహ నిర్మూలన ప్రచారోద్యమంలో కీలక భూమిక పోషించాలని మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధిస్తారని ఆయన పిలుపునిచ్చారు. ఆడపిల్లల సర్వతో ముఖాభివృద్ధికి బాల్య వివాహాలు అడ్డుగోడలు కాకూడదని, ఎవరైనా బాల్యవివాహాలను చేయడానికి ప్రయత్నించిన సహకరించిన చట్ట ప్రకారం శిక్ష అర్హులవుతారని హెచ్చరించారు. బాలల యొక్క సమస్యలను 24 గంటలు పని చేసే చైల్డ్ లైన్ 1098 కి ఫోన్ చేసి తెలపాలని కోరారు. జిల్లా బాలలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ సంతోషకరమైన ఆహ్లాదకరమైన వాతావరణంలో బాలలందరూ ఎదగాలని ఆయన ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమం లో ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వి రాజేష్ టీం సభ్యులు మాన్సింగ్, జ్యోతి, మోహన్, మోనిక తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు

*దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :*

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం పట్ల దమ్మ పేటలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విజయోత్సవ సంబరాలలో పాల్గొన్నారు. అపాసులు కాల్చి, స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై ప్రజలు విశ్వాసం ఉంచారని ఇదే ఉత్సాహంతో రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చినశెట్టి చిట్టిబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, కె.వి. సత్యనారాయణ, పగడాల రాంబాబు, ఎర్ర గొర్ల రాజయ్య, ఎర్ర వసంతం, ఉపేందర్, చిన్న శెట్టి యుగంధర్, గోపి శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా అరుణాచలేశ్వర వార్షికోత్సవం

*దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :*

అరుణాచలేశ్వర మహదేవ్ మందిర్ 12వ వార్షికోత్సవం గాయత్రి ఆశ్రమ





వ్యవస్థాపకులు శ్రీ ప్రేమ్ సుస్థిర మూర్తి జి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభించారు. 7 గంటల నుండి శ్రీపాద విగ్నేశ్వర శర్మ ఆధ్వర్యంలో రుద్రాభిషేకం, చండీ హోమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. తదనంతరం మధ్యాహ్నం అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని,స్వామివారి తీర్థప్రదాయాలను స్వీకరించారు.

# దమ్మపేటలో బిజెపి నాయకుల సంబరాలు

*దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :*

బీహార్ లో జరిగిన ఎన్నికల్లో బిజెపి పార్టీ విజయం సాధించడంతో దమ్మపేట బిజెపి నాయకులు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. వైయస్సార్ విగ్రహం సెంటర్లో బిజెపి శ్రేణులు



బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న కాలంలో ప్రధాని మోడీ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి జెండా ఎగరడం ఖాయమని, బీహార్ ఎన్నికల ఫలితాలు బిజెపి పార్టీలో మరింత ఉత్సాహాన్నిచాయని, పార్టీని మరింత ముందుకు తీసుకెళ్తామని బిజెపి నాయకులు అన్నారు. కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు పల్లపు వెంకటేశ్వరరావు, ఉడతనేని విశ్వేశ్వరరావు, పసుపులేటి నాగరాజు, తంబళ్ల రవి, పసుమర్తి పుల్లారావు, గ్రంధి రాఘవేంద్ర గుప్తా, ధారా నాగేశ్వరరావు, చెన్ను రామారావు తదితరులు పాల్గొన్నారు.

## రైతు శ్రేయస్సే సహకార సంఘాల ధ్యేయం.
## సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు.



*.ఏన్కూరు,నవంబర్ 14, ప్రభాతవార్త*

:రైతు శ్రేయస్సే సహకార సంఘాల ధ్యేయమని సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు అన్నారు.మండల కేంద్రమైన ఏనుకూరులోని సొసైటీ కార్యాలయం ఆవరణ ములో సహకార వారోత్స వాలను ఘనంగా నిర్వహించారు.అఖిల భారత 72వ స హకార వారోత్స వాలలో భాగంగా..డైరెక్టర్లతో కలిసి గార్లఒడ్డు సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి సహకార జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. సహకార సంఘాలు పల్లెటూర్లకు పట్టుకొమ్మలని సహకా ర సంఘాలలో రైతులకు ఎరువులు..విత్తనాలు పంటరుణాలు పంపిణీ చేస్తున్నామ ని సహకార సంఘాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.1923లో సహకార సంఘాలను నాటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఏర్పాటు చేశారని ఆయ న గుర్తు చేశారు. ప్రతి సంవత్స రం జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఈ వారోత్స వాలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి రంగంలో సహకార సంఘాలు ఉన్నా యని..ఖాతాదారులకు సహకార సంఘాల ద్వారా మెరుగైన సేవలు అందుతున్నా యన్నారు.రైతులు పెట్టుబడి కోసం ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించి..అప్పుల పా లు కాకుండా రుణాల అందించి..వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే సహకార సంఘాల ముఖ్య ఉద్దేశం అని ఆయన వివరించారు.నాటి సహకార సంఘాలు స్ఫూర్తి నేటికీ కొనసాగుతుందని ఆయన వెల్లడించారు.రైతులకు పంటలకు సంబంధం లే కుండా పంట రుణాలు అందిస్తున్నామని అని తెలిపారు.ప్రభుత్వం సొసైటీల ద్వారా రైతులకు అందిస్తున్న సేవలను ఆయన వివరించారు.సభ్యులు స్వల్ప..దీర్ఘ కాలిక రుణాలను తీసుకొని సద్విని చేసుకోవాలని ఆయన సూచించారు.సహకార సంఘా ల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ..ఎరువులను విక్రయిస్తూ రైతులు అండగా ని లుస్తున్నట్లు ఆయన తెలిపారు.ప్రతి ఒక్కరు సహకార వారోత్స వాలను విజయవం తం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సీఈవో నాగలక్ష్మి ్మ,సొసైటీ డైరెక్టర్లు అమరనేని కోటేశ్వరమ్మ,మాలోతు భామన,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గు గ్గులోతు లచ్చిరామ్ నాయక్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా లాలు నాయ క్,రాజకీయ నాయకులు,సంఘ సెక్రటరీ,మరియు సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు

*ఏన్కూరు,నవంబర్ 14, ప్రభాత వార్త :*

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపా లన దినోత్స వం వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే..ఉ పాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు చక్కటి పాఠాలను బోధించారు.విద్యార్థు లు ఉపాధ్యాయులుగా..అధికారులుగా వ్యవహరించి అలరించారు. ప్రధానోపాధ్యా యులుగా డీఈవోగా..ఎంఈఓ గా..కలెక్టర్ గా..ఉపాధ్యాయులుగా విద్యార్థులు వ్య వహరించారు.విద్యార్థులు కలెక్టర్ గా..డీఈవోగా..ఎంఈఓ గా.. పాఠశాలను సంద ర్శించి పరిశీలించడం..తనిఖీ చేయడం ఆకట్టుకుంది.అలాగే పాఠశాల హెచ్ఎం గా.. తోపాటు ఉపాధ్యాయులుగా ఇతర విద్యార్థులు వ్యవహరించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి అందరినీ ఆకట్టుకున్నారు.విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలు చెప్పడం ఈ కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది.పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యా యు డు విద్యార్థులను అభినందించారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో వారి అనుభ వాలను పంచుకున్నారు ఉపాధ్యాయ వృత్తి యొక్క గొప్పతనం ఏమిటో తెలుసుకు న్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు రా ఘవరావు,ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రిలియంట్ స్కూల్లో చిల్డ్రన్స్ డే వేడుకలు

*కారేపల్లి నవంబర్ 14 ప్రభాతవార్త*

బ్రిలియంట్ స్కూల్లో చిల్డ్రెన్స్ డే వేడుకలు శనివారం ఘనంగా జరిపారు. పిల్లలు డాక్టర్, పోలీస్, లాయర్, నెహ్రూ వేషధారణలలో విచ్చేసి కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా ఆహుతులను అలరించారు.. .స్కూల్ కరెస్పాండెంట్ మల్లెల నాగేశ్వరరావు మాట్లాడుతూ,పిల్లలే రేపటి దేశ భవిష్యత్తు. మంచి లక్ష్యాలు ఎంచుకొని పట్టుదలతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో విజిమోన్, షైనీ, ఇందిర, నరేష్, సరోజ, జ్యోతి, ఉమా రాణి, ముంతాజ్, మోనిక మరియు విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు.

## ప్రభుత్వం మీద నమ్మకమే కాంగ్రెస్ పార్టీ గెలుపు



*కారేపల్లి నవంబర్ 14 ప్రభాతవార్త*

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో, నవీన్ యాదవ్ గెలుపు అక్కడ కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన కష్టం, ప్రచారం, తో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలే గెలిపించాయి అని, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు వాణిజ్య విభాగం నాయకులు సురేంద్రమణి యార్ కారేపల్లి టౌన్ అధ్యక్షుడు పోల గాని శ్రీనివాస్ ధారావత్ బీముడు అన్నారు. అసెంబ్లీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించిన మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం కార్యకర్తలు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి స్థానిక రాజీవ్ సెంటర్ నందు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్కడి ప్రజలు ప్రజా ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు ను నమ్మి, నవీన్ యాదవ్ ను అఖండ విజయాన్ని ఇచ్చారని, అన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పనితీరుకు ప్రజలు సంపూర్ణ మద్దతు తెలిపారు అనడానికి కాంగ్రెస్ విజయమే కారణమన్నారు. ఈ కార్యక్రమం లో ఆత్మ డైరెక్టర్ లు రాజకుమార్, జగన్నదాం, నర్స య్యా,సొసైటీ డైరెక్టర్ లు హిరలాల్, ఐలయ్యా, ఉపేందర్, మాజీ సర్పంచ్ భద్రు, మాజీ ఎంపీటీసీ లు రాంచందర్, వెంకటేశ్వర్లు,,కో ఆప్షన్ హనీఫ్, బాబు, సట్టు వీరభద్రం, సంతోష్, రామారావు, గాంధీ నాగేశ్వరావు, రవీందర్, వినోద్,శ్రీను, బోడ రవి షఫీ, షేరు యాకుబ్ జానీ షబ్బీర్,తాజుద్దీన్, సకృ, పాల్గొన్నారు,

## ఈ ఎస్ ఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

*కారేపల్లి నవంబర్ 14 ప్రభాతవార్త*

పాఠశాలలకు వచ్చే ప్రతి విద్యార్థి చదవగలగాలి (ఈఎస్ఆర్) కార్యక్రమాన్ని





విజయవంతం చేయాలని జిల్లా స్పెషల్ ఆఫీసర్ చందన్ కుమార్ అన్నారు.సింగరేణి మండలం లో గల బిక్యా తండా ప్రాథమిక పాఠశాల ను శనివారం సందర్శించారు .ఖమ్మం జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎవ్రీ చైల్డ్ రీడ్ (నిదిళి) కార్యక్రమాన్ని బలోపేతం చేయడం కోసం ప్రతి ఒక్క విద్యార్థి కూడా చదవగలగాలి అనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు.. ఎవ్రీ చైల్డ్ రీడ్ తో పాటు కేజీబీవీ సింగరేణి , మైనారిటీ గురుకుల పాఠశాలలోమధ్యాహ్న భోజన పథకం అమలుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి డి జయరాజు, అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, స్ట్రాంగ్ టీచర్ లక్ష్మ ణ్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లతో పేదల సొంతింటి కల నెరవేరింది.



*కారేపల్లి,నవంబర్ 14: ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సొంత జాగా ఉండి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసి సొంతింటి కలను నెరవేరుస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల అభిప్రాయపడ్డారు. సింగరేణి మండల పరిధిలోని మాణిక్యారం గ్రామంలో కొత్తూరి శ్రీనివాసరావురాధ దంపతుల పేరుతో మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు శుక్రవారం ముగ్గు పోసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా పగడాల మంజుల మాట్లాడుతూ మండల వ్యాప్తంగా తొలి విడుతలో 700 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన పేదవారిని గుర్తించి ఇందిరమ్మ గ్రామ కమిటీల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసి బిల్లులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కమిటీ సభ్యులు ఈదర చలపతిరావు, చాగంటి వెంకటేశ్వర్లు,భూక్యా వాచ్య,మాజీ సొసైటీ చైర్మన్ ఈసాల నాగేశ్వరావు,గ్రామ పెద్దగ్రామ పెద్ద సూర సుబ్బారావు,సొసైటీ డైరెక్టర్ కొత్తూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.




## నేటి పిల్లలే రేపటి భావి భారత పౌరులు



*కారేపల్లి నవంబర్ 14 ప్రభాతవార్త*

నేటి పిల్లలే రేపటి భావి భారత పౌరులని తెలుపుతూ వారి బంగారు భవిష్యత్తు ఆశాజనకంగా ఉండాలని పి ఎస్ ఆర్ యుయూత్ సింగరేణి మండల అధ్యక్షుడు జరపల ధోని అన్నారు.బాలల దినోత్స వం సందర్భంగా పోలంపల్లి గేటుతండా ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పిఎస్ఆర్ యూత్ సింగరేణి మండల అధ్యక్షుడు జర్పల ధోని నాయక్ శుక్రవారం నోట్ పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ధోని మాట్లాడుతూప్రతి సంవత్స రం నవంబర్ 14న బాలల దినోత్స వం నిర్వహిస్తారన్నారు. ప్రత్యేకంగాపిల్లలను చాలా ప్రేమించే పండిట్ జవహర్లాల్ నెహ్రూ జన్మదినాన్ని సూచిస్తుందని తెలిపారు.పిల్లల భవిష్యత్తు భద్రంగా ఉండాలని కోరుకుంటూ పిల్లలందరికీ బాలల దినోత్స వ శుభాకాంక్షలు. తెలిపారు.చిన్నారుల జీవితం ఎల్లప్పుడూ ఆనందం, నవ్వులు అద్భుతమైన అనుభవాలతో నిండి ఉండాలని ఆకాంక్షి ంచారు. పిల్లలు ఎప్పుడూ సంతోషంగా, ఆరోగ్యంగా ఉంటూ మీ నవ్వుతో ఈ ప్రపంచాన్ని వెలిగిస్తే బాగుంటుందన్నారు. చిన్నారుల సంక్షేమం కోసం నేడు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వాటిని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఈ బాలాజీ నాయక్ ,పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు,ఐసిడిఎస్ సూపర్వైజర్ మాలతి కుమారి, అంగన్వాడి టీచర్ అనంతలక్ష్మి ్మ,గ్రామ పంచాయతీ కాంగ్రెస్ అధ్యక్షులు గుగులోతు నవీన్ నాయక్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కళ్యాణ్ నాయక్ , వినోద్, గుణ, శర్వాన్ లక్ష్ మణ్ , రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఉత్పత్తిదారుల సంస్థగా కారేపల్లి సొసైటీ ఘనంగా సహకార వారోత్సవాలు

*కారేపల్లి : నవంబర్ 14 ప్రభాతవార్త*




కారేపల్లి విశాల సహకార పరపతి సంఘం రైతు ఉత్పత్తిదారుల సంస్థగా సేవలు అందించనుందని కారేపల్లి సొసైటీ ౕచెర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు అన్నారు. సహకార వారోత్స వాల ప్రారంభం సందర్భంగా శుక్రవారం సొసైటీ కార్యాలయంలో సహకార జెండాను ఎగరవేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 311 సహకార సంఘాలను రైతు ఉత్పత్తిదారుల సంస్థ(ఎఫ్పీవో) గా కేంద్రప్రభుత్వం గుర్తించిందన్నారు. ఖమ్మం జిల్లాలో గుర్తించిన నాల్గు సంఘాలలో కారేపల్లి సొసైటీ ఒకటి అని అన్నారు. ఎఫ్పీవో కు కేంద్ర ప్రభుత్వం గ్రాంట్లు మంజూరు చేస్తుందన్నారు. ఎఫ్పీవోలో రూ.2వేలు సభ్యత్వం ఉంటుందని 750 మంది సభ్యులను చేర్చుకోవచ్చన్నారు. దీనికి కేంద్రప్రభుత్వం రూ.15 లక్షల గ్రాంటు ఇస్తుందన్నారు. ఎఫ్పీవో ద్వారా చేయబోయే వ్యాపారాలకురూ.2 కోట్ల వరకు రుణసౌకర్యం ఉంటుందని తెలిపారు. ఎఫ్పీవో ద్వారా రైతుల అభివృద్ధికి వివిధ వ్యాపారాలు, పరికరాల కొనుగోలు చేయవచ్చన్నారు. ప్రతి ఏడాది లాభాలకు అనుగుణంగా డివిడెంట్ ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. సొసైటీలు మల్టీపర్పస్ సొసైటీలు మార్చి వాటిద్వారా రైతులను మరిన్ని సౌకర్యాలుకల్పించటం ప్రభుత్వం ఉద్దేశమన్నారు. రైతులు ఏవరైన ఎఫ్పీవో చేరవచ్చన్నారు. ఈకార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్, ౕడెరక్టర్లు అడ్డగోడ ఐలయ్యా, బానోత్ హీరాలాలా, మర్స కట్లరోషయ్య, డేగల ఉపేందర్, కార్యదర్శి బల్లు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## 50 సబ్సిడీపై రైతులకు వరి విత్తనాలు పంపిణీ...

**సత్తుపల్లి నవంబర్ 14 ప్రభాతవార్త:**

జాతీయ ఆహారభద్రతా పథకం 2005 కింద కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సత్తుపల్లి కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు దోమ ఆనంద్ బాబు, భాగం నీరజ చౌదరిలు రైతులను కోరారు. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏడిఏ వి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో 50 సబ్సిడీపై తెలంగాణ సోన పిఎన్ఆర్ 15048 రకం వరి విత్తనాలను పై ఏఎంసి చైర్మన్లు రైతులకు పంపిణీ చేయడం జరిగింది. సత్తుపల్లి 60 కింటాలు పెనుబెల్లి 30 కింటాలు ఏంసూరు 60 కింటాలు చొప్పున విత్తనాలు సరఫరా అయ్యాయని తెలిపారు. తెలంగాణ సోనా పిఎన్ఆర్ 15048 రకం25 కేజీల బస్తా ధర రూ 46 రూపాయల అరవై పైసలు గాను సబ్సిడీ 20 రూపాయలు కాగా రైతు 26 రూపాయల అరవై పైసలు చెల్లించి ఈ వరి విత్తనాలు తీసుకెళ్లాలని చైర్మన్లు దోమ ఆనంద్ బాబు, భాగం నీరజ చౌదరి లు రైతులను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, సత్తుపల్లి ఏంసూరు పెనుపెల్లి వ్యవసాయ శాఖ అధికారులు శ్రీనివాసరావు, రామ్మోహన్ రావు, ప్రసాద్ రాజు, మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శివ వేణు, గాదె చెన్నారావు, కమల్ పాషా, పింగళి శామ్యూల్, పార్టీ నాయకులు రైతులు హాజరైన వారిలో ఉన్నారు.






## సత్తుపల్లిలో బిజెపి నాయకులు సంబరాలు...

**సత్తుపల్లి నవంబర్ 14 ప్రభాతవార్త :**

బీహార్ శాసనసభ ఎన్నికల్లో భారత ప్రధాని మోడీ నేతృత్వంలో ఎన్డీఏ కూటమి 200 స్థానాలు పైగా తిరుగులేని భారీ మెజార్టీతో సీట్ల గెలుచుకోవటంతో నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో శుక్రవారం ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వర రావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇవి రమేష్ ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూబీహార్ లో ఈరోజు వెలువడిన ఎన్నికల ఫలితాలేగా రానున్న రోజుల్లో జరిగే ప్రతి ఎన్నికల్లో బిజెపి విజయ డంక మోగిస్తుందని అ ఖండ భారత్ దిశగా నరేంద్ర మోడీ నాయకత్వం అడుగులు వేస్తుందని అన్నారు.200 పైబలుకు స్థానాలు కైవసం చేసుకుని తిరుగులేని మెజారిటీతో విజయం సాధించి ఐదోసారి ఎన్డీఏ కూటమి బీహార్లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం చాలా ఆనందదాయకమని



ఈ సందర్భంగా మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు .ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బానోత్ విజయ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జొన్నలగడ్డ నరేష్ మండల అధ్యక్షుడు సాలి శివ జిల్లా ఉపాధ్యక్షుడు సుదర్శన్ మిత్రా నాగ సురేందర్ రెడ్డి పట్టణ మాజీ అధ్యక్షుడు ఆచంట నాగ స్వామి, మంద శివ ,పాలకొల్లు శ్రీనివాస్, మైనారిటీ నాయకుడు రహమతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు జీవి మాల్ అధినేత మహా అన్న ప్రసాద వితరణ...

**సత్తుపల్లి నవంబర్ 14 ప్రభాతవార్త:**



సత్తుపల్లి పట్టణంలోని జేవిఆర్ పార్కు సమీపంలో నీశ్రీ హరి హరాత్మజ అయ్యప్ప స్వామి దేవాలయం నందు శుక్రవారం 300 మందికి పైగాఅయ్యప్ప స్వామి దీక్షాదారులకు జీవి మాల్ అధినేత గుర్రం ఉమామహేశ్వరరావు రాధికా దంపతులు అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు దోసపాటి అమరలింగేశ్వర రావు మాట్లాడుతూ గత 25 రోజులుగా భక్తుల ఆర్థిక సహకారంతో దీక్షాదారులకు ప్రతిరోజు 300 నుండి 400 మందికి అన్న ప్రసాద వితరణ చేస్తున్నట్లు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన దీక్షాదారుల సౌకర్యార్థం మినీ పడిపూజ ప్రతిరోజు ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు కమిటీ కార్యదర్శి బొంతు శ్రీనివాసరావు భక్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్నప్రసాద కమిటీ ఇంచార్జ్ భీమిశెట్టి శ్రీనివాసరావు ప్రచార కార్యదర్శి పోలిశెట్టి శ్రీ శివకుమార్, గోదా సురేష్, జీవి మాల్ మేనేజర్ విజయ భాస్కర్ సిబ్బంది పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో కాంగ్రెస్ సంబరాలు...

**సత్తుపల్లి నవంబర్ 14 ప్రభాతవార్త:**

జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలలో శుక్రవారం వెల్లడించిన ఫలితాల్లో బి ఆర్ ఎస్ అభ్యర్థి సునీత పై కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 24 వేల ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించడం పట్ల నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసే అభివృద్ధి కార్యక్రమాలు పట్ల జూబ్లీహిల్స్ ప్రజలు ఆకర్షితులై నవీన్ యాదవ్ కు భారీ మెజార్టీతో గెలిపించిన సందర్భంగా సత్తుపల్లి రింగు సెంటర్ బోసు బొమ్మ వద్ద కాంగ్రెస్ శ్రేణులతో కలిపి బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శివ వేణు, గాదెచెన్నారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ తోట సుజలా రాణి, దొడ్డ శ్రీనివాసరావు, ఈమ్మినేని ప్రసాదు, కమలపాషా, పింగళి శామ్యూల్, మానుకోట ప్రసాదు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరైనవారిలో ఉన్నారు.



## ఆషాఫౌండేషన్ ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ డే వేడుకలు

**- పిల్లలకు ఎల్ఈడి టీవీలు, కుర్చీలు పంపిణీ చేసిన డాక్టర్ మట్టా..**

**సత్తుపల్లి నవంబర్ 14 ప్రభాతవార్త:** భారతదేశ తొలి ప్రధాని స్వర్గీయ జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా మారుమూల గిరిజన గ్రామాల్లోని అంగన్వాడి, ప్రభుత్వ పాఠశాలల్లో ఆశా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మట్టా దయానంద ఆధ్వర్యంలో శుక్రవారం బాలల దినోత్సవం వేడుక లు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని రుద్రాక్ష పెల్లి పంచాయతీ లోని తో గూడెం, బాసారం, కొమ్ముగూడెం, ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఎల్ఈడి టీవీలను, తోగ్గూడం కొమ్ముగూడెం అంగన్వాడి కేంద్రాల్లోని పిల్లలకు స్టావు కుర్చీలు చిన్నారులకు కిడ్స్ కుర్చీలు చాపలను ఆశ ఫౌండేషన్ ద్వారా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ మట్టా దయానంద్ విద్యార్థులకు అందజేయడంజరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మట్ట దయానంద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధిలో వెనుక బడ్డమారుమూల గ్రామాల్లోని చేపడుతున్న కార్యక్రమాలే కాకుండా విద్యార్థిని విద్యార్థులకుతమ వంతు ఆశ స్వచ్ఛంద సంస్థ ద్వారా మీకు సహాయ సహకారాలు అందించటానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. చిల్డ్రన్స్ డే సందర్భంగా తోగ్గడెం, బాసారం కొమ్ముగూడెం ప్రభుత్వ పాఠశాలల్లో అంగన్వాడి సెంటర్స్ లో గిరిజన విద్యార్థిని, విద్యార్థుల తో కలిసి మధ్యాహ్న భోజనం చేసి అందరికి బాలల దినోత్సవ శుభాకాంక్షలు సురాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శివ వేణు , గాదె చెన్నారావు,సత్తుపల్లి ఎంఈఓ నక్కరాజేశ్వర్ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దొడ్డ శ్రీనువాసు రావు, కమల్ పాషా, తదితర నాయకులు పాల్గొన్నారు..



## అటవీ శాఖ ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ డే...


**సత్తుపల్లి నవంబర్ 14 ప్రభాతవార్త:**

బాలల దినోత్సవం సందర్భంగా ఖమ్మం అటవీ అభివృద్ధి అధికారి సిద్దార్థ విక్రమ్ సింగ్ ఆధ్వర్యంలో ఖమ్మం , సత్తుపల్లి డివిజన్లలో చిన్నారుల కోసం అటవీ శాఖ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో భాగంగా, పిల్లల్లో పర్యావరణ ప్రేమ, బాధ్యతాభావం పెంపొందించే లక్ష్యంతో వన్యప్రాణుల సంరక్షణపై ఒక ప్రత్యేక యానిమేషన్ సినిమాను ప్రదర్శించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు దీనికి అత్యద్భుతమైన స్పందన చూపారు. ఈ సందర్భంగా డీఎఫ్ఓ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో పిల్లలే భవిష్యత్తు అంబాసిడర్లని, భవిష్యత్తులో ఇలాంటి వినూత్న కార్యక్రమాలను మరిన్ని విస్తృత స్థాయిలో కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎఫ్డిఓమంజుల, రేంజ్ ఆఫీసర్లు స్నేహలత, బాలరాజుతో పాటు సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## పీహెచ్ సీ కప్పలబంధం విద్యార్థులకు జేఎస్ఆర్ ట్రస్ట్ టై, బెల్ట్, షూ వితరణ

**కల్లూరు, నవంబర్ 14, ప్రభాతవార్త:**



కల్లూరు మండలం ప్రాథమిక పాఠశాల కప్పల బంధం లోని 25 మంది విద్యార్థులకు శుక్రవారం జెఎస్ఆర్ ట్రస్ట్ వారు టై, బెల్ట్, షూ, సాక్స్ లను అందించారు. ఈ సందర్భంగా జెఎస్ఆర్ ట్రస్ట్ ప్రతినిధులు జాస్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కప్పల బంధం గ్రామస్తులగా మేము ఎప్పుడు సహాయ సహకారాలు అందిస్తామని, పాఠశాల అభివృద్ధికి మేము సహకరిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గన్నవరపు రామకోటేశ్వరావు, ఉపాధ్యాయురాలు ఎం నవ్య శ్రీ, గ్రామస్తులు జిల్లెళ్ళ కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి తుమ్మల....

**సత్తుపల్లి నవంబర్ 14 ప్రభాతవార్త :**



సత్తుపల్లి పట్టణంలోని గుడిపాడు రోడ్ లో గల శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో రాష్ట్ర వ్యవసాయ సహకార చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం రాత్రి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పవిత్రకార్తీక మాస నెల సందర్భంగా ఆ మహా శివుని దర్శించు కోగా ఆలయ కమిటీ మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించి ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల దీపాలు వెలిగించి దీపోత్సవంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్లకృష్ణయ్య, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కొల్లి నరసింహారావు, గాది చెన్నారావు సున్న రత్నాకర్ తదితరులు హాజరైయ్యారు.

## మధుమేహ వ్యాధి పట్ల తగిన జాగ్రత్తలు చేపట్టాలి

**నేలకొండపల్లి పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ రచ్చ శ్రావణ్ కుమార్ వెల్లడి**

*నేలకొండపల్లి, నవంబర్ 14 (ప్రభాతవార్త):*

మధుమేహ వ్యాధి పట్ల రోగులు తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని నేలకొండపల్లి పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ రచ్చ శ్రావణ్ కుమార్ వెల్లడించారు. ప్రపంచ మధుమేహ వ్యాధి దినోత్సవంను పురస్కరించుకుని శుక్రవారం నేలకొండపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మధుమేహ వ్యాధి రోగులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సు నందు స్థానిక పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ రచ్చ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో మారుతున్న జీవనశైలి, ఆహార అలవాట్ల వల్ల మధుమేహం వ్యాధి అనేది ఎక్కువగా ప్రబలి ఆందోళనకరంగా మారిందిని చెప్పారు. అనేక మంది చిన్న వయసులోనే ఈ వ్యాధికి గురి అవ్వటం జరుగుతుందని ఆయన చెప్పారు. అదే విధంగా ఈ వ్యాధి బారిన పడినవారు ఆందోళన చెంది ప్రశ్నించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా సుదీర్ఘకాలం జీవించవచ్చునని ఆయన చెప్పారు. షుగర్ వ్యాధి వారు ఆహార నియమాలలో భాగంగా కేవలం అరటి, సపోటా, సీతాఫలం, మామిడి వంటి పండ్లను వదిలి మిగిలిన అన్ని రకాల పండ్లను మితముగా తీసుకొనవచ్చునని ఆయన అన్నారు. షుగర్ వ్యాధి పట్ల ఎవరు అలక్ష్యం చేయవద్దని ఆయన చెప్పారు. షుగర్ వ్యాధి పట్ల నిర్లక్ష్యం చేస్తే అది మూత్రపిండాలు, గుండె, కాలేయము, కండ్లు వంటి అవయవాలకు నష్టం కలిగిస్తుందని ఆయన చెప్పారు. ప్రతి ఒక్కరు షుగర్ వ్యాధి పట్ల అవగాహన, జాగ్రత్తలు కలిగి ఉన్నట్లయితే జీవన ప్రమాణాన్ని ఎక్కువ కాలం సంతోషంగా జీవించవచ్చునని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి మండల వ్యాప్తంగా షుగర్, బిపి వంటి వ్యాధిగ్రస్తులను అధిక సంఖ్యలో గుర్తించినందుకు గాను స్థానిక పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్ ని హాస్పిటల్ వైద్యాధికారిణి డాక్టర్ మంగళ, ఇతర వైద్యులు డాక్టర్ శిరీష, డాక్టర్ సునయన ఇతర వైద్య సిబ్బంది పూలమాల వేసి శాలువా కప్పి ఘనంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పి.హెచ్.సి హెచ్ఈవో బి.వీరన్న, ల్యాబ్ టెక్నీషియన్ ఈఢ అనిల్ కుమార్ ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

**టి.యు.సి.ఐ జిల్లా సహాయ కార్యదర్శి పగిడికత్తుల రామదాస్ డిమాండ్**

*నేలకొండపల్లి, నవంబర్ 14 (ప్రభాతవార్త):*

నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ నందు పని చేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని టి.యు.సి.ఐ జిల్లా సహాయ కార్యదర్శి పగిడికత్తుల రామదాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం నేలకొండపల్లి సి.హెచ్.సి వైద్యాధికారిణి డాక్టర్ మంగళకు టి.యు.సి.ఐ జిల్లా సహాయ కార్యదర్శి పగిడికత్తుల రామదాస్ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు వినతిపత్రం అందజేశారు. అనంతరం టి.యు.సి.ఐ జిల్లా సహాయ కార్యదర్శి పగిడికత్తుల రామదాస్ మాట్లాడుతూ గత మూడు నెలల నుండి వేతనాలు ఇవ్వకపోవడం వలన హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. హాస్పిటల్ లో పని చేసే కార్మికులకు మూడు నెలలగా వేతనాలు ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ఏర్పడిన దగ్గర నుండి తమ ప్రభుత్వం ప్రజా పాలనా చేస్తున్నామని గొప్పలు చెబుతున్నారు తప్ప హాస్పిటల్ కార్మికుల వేతనాలు చెల్లించకపోవడం చాలా బాధాకరమని ఆయన అన్నారు. ఇప్పటికైనా హాస్పిటల్ లో పని చేసే కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించి వారికి కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, వాళ్ళందరిని పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో టి.యు.సి. ఐ పాలేరు ఏరియా నాయకులు నామాల ఆజాద్, యూనియన్ నాయకులు ఎల్. హీరాలాల్, సుజాత, కమలమ్మ, రంగమ్మ, యశోద తదితరులు పాల్గొన్నారు.



## బీహార్‌లో బీజేపీ కూటమి చరిత్రాత్మక విజయం..

**కూసుమంచిలోఅంబరానంటిన బీజేపీ సంబరాలు**

**పాల్గొన్న రాష్ట్ర బీజేపీ కోశాధికారి దేవకి వాసుదేవరావు**

**జిల్లా, మండల నాయకులు..**

*కూసుమంచి, నవంబర్ 14 (ప్రభాతవార్త) :*

బీహార్ రాష్ట్రంలో బీజేపీ కూటమి చరిత్రాత్మక విజయం సాధించిందని పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు అన్నారు. శుక్రవారం కూసుమంచి కేంద్రంలో బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కూటమి సాధించిన విజయాన్ని వారు జిల్లా, మండల నాయకులతో సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించి, బాణాసంచా కాల్చి మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా దేవకి వాసుదేవరావు మాట్లాడుతూ బీహార్‌లో బీజేపీ కూటమి సాధించిన స్పష్టమైన మెజారిటీ దేశ ప్రజలు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వానికి, మంచి పాలనకు, అభివృద్ధికి ఇచ్చిన బలమైన విశ్వాసం అన్నారు. ఇది ప్రజాస్వామ్య విజయోత్సవం. దేశం కోరుకునే స్థిరత్వం, సుస్థిర అభివృద్ధి, శాంతి, భద్రతా పరిరక్షణ దిశలో బీజేపీ కూటమి ప్రభుత్వంముందుకుసాగుతున్నదని ప్రజలు మరోసారి స్పష్టంగా తెలిపారన్నారు. అలాగే ఈ విజయోత్సవాలు కేవలం బీహార్ ప్రజల తీర్పు మాత్రమే కాకుండా, దేశవ్యాప్తంగా బీజేపీ కూటమి పట్ల పెరుగుతున్న ప్రజా మద్దతుకు నిదర్శనమని పేర్కొంటూ, పార్టీ కార్యకర్తల అంకితభావం, కృషి, నిబద్ధతను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్, కూసుమంచి మండల ఉపాధ్యక్షుడు పొన్నం ఉపేందర్ నాయుడు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ గద్దం వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి మహేందర్ నాయక్, సోమనపల్లి వెంకన్న, చెరుకుపల్లి గోవర్ధన్, జట్టు శీను, కీర్తి ప్రభాకర్, లింగంపల్లి కృష్ణ, మంద రాజశేఖర్, కోడి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో 882 చెరువులకు 3.48 కోట్ల చేప పిల్లలు పంపిణీకి కార్యాచరణ

**సిద్ధం మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు**

**జిల్లా మత్స్యశాఖాధికారి జీ.శివప్రసాద్ వెల్లడి**

*నేలకొండపల్లి, నవంబర్ 14 (ప్రభాతవార్త):*

జిల్లాలో మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా మత్స్యశాఖాధికారి జీ.శివప్రసాద్ వెల్లడించారు. శుక్రవారం చెరువుమాధారం చెరువులో చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జీ.శివప్రసాద్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న 882 చెరువులలో 3.48 కోట్ల చేప పిల్లలను వదిలేందుకు కార్యాచరణను రూపొందించినట్లు ఆయన చెప్పారు. ఇప్పటి వరకు 202 చెరువులలో 65 లక్షల చేప పిల్లలను వదిలినట్లు చెప్పారు. కట్ల, రవ్వు, మరిగాల చేప పిల్లల రకాలు అందిస్తున్నట్లు చెప్పారు. మత్స్యకారుల ఆర్థిక స్వావలంభన సాధించేందుకు ప్రభుత్వం చేప పిల్లలను అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. నేలకొండపల్లి చెరువులో 5.34 లక్షల పిల్లలను వదిలినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరువుమాధారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు యం.డీ.ఖాసిం, ఉపాధ్యక్షుడు ధీరావత్ రాధా కృష్ణమూర్తి, డైరెక్టర్ లు బలరాం, శేషయ్య, మస్తాన్, రోశయ్య, వి.శ్రీను, మత్స్యశాఖ అధికారులు కోటేశ్వరరావు, భాను ప్రసాద్ పాల్గొన్నారు.






## కూసుమంచి ఉన్నతపాఠశాలలో ఘనంగా బాలలదినోత్సవం

*కూసుమంచి, నవంబర్ 14 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో శుక్రవారం బాలలదినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా




పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఎంఈవో రాయల వీరస్వామి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి ప్రధాని నెహ్రూ అని, ఆయనకు చిన్నపిల్లలంటే అమితమైన ప్రేమ అన్నారు. అందుకే నెహ్రూ జయంతి రోజునే బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా పిల్లలు పలు వేషధారణతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విజయోత్సవ సంబరాలు జరుపుకుంటున్న బిజెపి నేతలు

*నేలకొండపల్లి నవంబర్ 14 (ప్రభాతవార్త):*

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో బీహార్ ఎన్నికల్లో ఎన్.డి.ఏ కూటమి ఘన విజయం సాధించడం పట్ల నేలకొండపల్లి మండల బిజెపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు శుక్రవారం స్థానిక పిఎస్ఆర్ సెంటర్ నందు కేక్ కట్ చేసి ఆనందోత్సవాలతో విజయోత్సవ సంబరాలు జరుపుకుంటూ పరస్పరం శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో బిజెపి ప్రభంజనం కొనసాగుతుందని చెప్పారు. త్వరలో తెలంగాణా రాష్ట్రంలో కూడా బిజెపి ప్రభంజనం కొనసాగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు షేక్. షరీఫుద్దీన్ , బిజెపి జిల్లా నాయకులు మన్నె కృష్ణారావు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, నాయకులు భువనాసి దుర్గారావు, గెల్లా చక్రపాణి, సయ్యద్ మోహినూద్దీన్, సూరేపల్లి జ్ఞానరత్నం, పిట్టల సూరిబాబు, తంగెళ్ల సతీష్, కందరబోయిన గోపి, కళ్యాణం నాగేశ్వరరావు, గెల్లా నాగసాయి, దేశబోయిన వేణుబాబు, పెనుగొండ భాస్కర్, పుట్టా సత్యనారాయణ, గుండెపోంగు క్రాంతి, బానోతు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ అమలు

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ప్రధాన జంక్షన్ ల వద్ద రోడ్లపై గో స్లో వైట్ పేయింట్ఆర్ అండ్ బీ, మున్సిపల్ రోడ్ల నిర్వహణపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం నవంబర్ 14, ప్రభాతవార్త :** ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్, ఖమ్మం నగర పరిధిలో ఆర్ అండ్ బీ, మున్సిపల్ రోడ్ల నిర్వహణ, మరమ్మత్తు పనులపై అధికారులతో సమీక్షి ంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ఖమ్మం నగరంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న 20 బ్లాక్ స్పాట్స్ లు గుర్తించి, అక్కడ స్పీడ్ కంట్రోల్ కు రంబుల్ ష్టిప్స్, సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రోడ్లపై లైన్ మార్కింగ్ ఉండేలా చూడాలని, లైన్ మార్కింగ్ వినియోగం వల్ల ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని దీనిపై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ తెలిపారు. నగరంలో ప్రధాన జంక్షన్ల వద్ద రోడ్డుపై గో స్లో వైట్ పేయింట్ వేయాలని అన్నారు. ఐరాడ్ (ఇంటిగ్రేటెడ్ రోడ్డు ఆక్సిడెంట్ డిటెక్షన్ సెంటర్) వంటివి పరిశీలించి ప్రమాదాల నియంత్రణకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల నియంత్రణకు పటిష్ట కార్యాచరణ వెంటనే సిద్దం చేసి, నెల రోజులలో మార్పు చూపించాలని అన్నారు. నగర పరిధిలో నూతన రోడ్లు వేసే సమయంలో ఖచ్చితంగా డ్రైయిన్ కూడా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. రోడ్డుపై దుమ్ము అధికంగా ఉండటం వల్ల గాలి నాణ్యత కూడా తగ్గుతుందని అన్నారు. ఖమ్మం బైపాస్ రోడ్ దానవాయిగూడెం నుండి రామన్నపేట ఆర్ అండ్ బీ రోడ్డు నూతనంగా ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దానవాయిగూడెంలో టి.జి.ఎస్.డబ్ల్యూ.ఆర్. పాఠశాల, జూనియర్ కళాశాల (బాలికలు) మరమ్మత్తు పనులకు సంబంధించి పిల్లలకు ఇచ్చిన మాట మేరకు మంత్రివర్యులు 3 కోట్ల 80 లక్షల కేటాయించడం జరిగిందని, అట్టి నిధులతో కాంపౌండ్ వాల్, ల్యాండ్ ఫిల్లింగ్, జనరేటర్ ఏర్పాటు, స్పోర్ట్స్ ఇన్ ఫ్రా (వాలీ బాల్ కోర్టు) కల్పనకు ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు. విద్యార్థినులకు అవసరమైన వసతులు ఉండేలా భవనంలో మరమ్మత్తు పనులు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్.ఈ. యాకోబు, ఇఇ పవార్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, విద్యాశాఖ ఇఇ బుగ్గయ్య, మునిసిపల్ డిఇ ధరణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయలు కొనలేం.... తినేదెలా...!?

**భారీ వర్షాలతో దెబ్బతిన్న కూరగాయల సాగు..**

**దిగుబడులు గణనీయంగా తగ్గడంతో పెరిగిన డిమాండ్..**

**కిలో కూరగాయలు 80 రూపాయల పైమాటే**





**జూలూరుపాడు, ప్రభాతవార్త** ఈ ఏడాది కూరగాయల పంటల సాగుపై అతివృష్టి ప్రభావం తీవ్రంగా పడింది. భారీ వర్షాల కారణంగా పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఎడతెరిపి లేకుండా దాదాపు రెండు నెలల పాటు వరుసగా వర్షాలు కురవడంతో కూరగాయల పంటలతో పాటు ఆకుకూరల సాగు కూడా అతలాకుతలమైంది. పర్యవసానంగా కూరగాయలు, ఆకుకూరలు సాగుచేసిన రైతాంగం నష్టాల ఊబిలో కూరుకుపోయింది. వెరసి మార్కెట్లో అన్ని కూరగాయలకు డిమాండ్ పెరిగింది. దూర ప్రాంతాల నుంచి కూరగాయలను వ్యాపారులు దిగుమతి చేసుకోవాల్సి న పరిస్థితి ఏర్పడింది. దీంతో ధరలు అమాంతం పెరిగాయి. గతం కంటే మూడు రెట్లు పెరగటంతో ఏ కూరగాయ కొనాలన్నా కిలో ధర 80 రూపాయల పైమాట గానే ఉంది. దీంతో ఏ కూరగాయ కొనాలన్నా ధర అందుబాటులో లేకపోవడంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మార్కెట్లో కూరగాయలను కొనలేం.. తినేది ఎలా అంటూ జనం ఆవేదన చెందుతున్నారు. జూలూరుపాడు మండలంలోని అన్ని గ్రామాల్లో కూరగాయలు, ఆకుకూరలను రైతులు సాగు చేస్తుంటారు. కానీ ప్రధానంగా దాదాపు 40 ఏళ్ల నుంచి పడమట నర్సాపురం గ్రామంలో కూరగాయలు, కాకర్ల గ్రామంలో ఆకుకూరలను రైతులు అధిక విస్తీర్ణంలో సాగు చేస్తుంటారు. ఇన్నేళ్లలో ఎప్పుడు లేని విధంగా ఈ పంటల సాగుకు ఈ ఏడు కాలం కలసిరాలేదు. కాకర్ల, పడమట నరసాపురం గ్రామం నుంచి కొత్తగూడెం, మణుగూరు, ఇల్లందు పట్టణాల్లోని మార్కెట్ లకు నిత్యం క్వింటాళ్ల కొద్ది కూరగాయలతో పాటు ఆకుకూరలు ఎగుమతి అవుతుంటాయి. బీర, బెండ, చిక్కుడు, గోరుచిక్కుడు, దొండ, వంగ, టొమాటో, కాకర, దోస ఇలా అన్ని రకాల కూరగాయలతో పాటు కాలీఫ్లవర్ కూడా రైతులు సాగు చేస్తుంటారు. కొత్తిమీర, పుదీనాతో పాటు గోంగూర కూడా ఈ రెండు గ్రామాల నుంచి ఎగుమతి జరుగుతుంది. కానీ అధిక వర్షాలతో పాటు ఇటీవల వచ్చిన మొంథా తుఫాన్ కూరగాయల పంటలపై తీవ్ర ప్రభావం చూపింది. కూరగాయల పందిళ్లు కూలిపోయాయి. పంటలకు చీడపీడల వ్యాప్తి ఎక్కువైంది. భూమిలో తేమ శాతం ఎక్కువ కావడంతో ఆకుపచ్చని పంటల తీగలు ఎర్రబారి మొక్కలు చనిపోయాయి. దీంతో స్థానికంగా కూరగాయల ఉత్పత్తి లేకపోవడంతో వాటి ధరలు అమాంతం పెరిగిపోతున్నాయి. గత నెల వరకూ ఏ కూరగాయ ధర అయినా కిలో రూ.30 నుంచి రూ.40 వరకు మాత్రమే ఉండేది. ప్రస్తుతం అన్ని రకాల కాయగూరలు ధరలు కిలో రూ.60 నుంచి రూ.80 వరకు పలుకుతున్నాయి. ప్రస్తుతం కిలో బీరకాయలు రూ.80, చిక్కుడు రూ.80, టమాటా రూ.50, క్యారెట్ రూ.80, వంకాయలు రూ.60, బీట్‌రూట్ రూ.80, దొండకాయలు రూ.50, జత కాలిఫ్లవర్‌లు రూ.50, కాకరకాయలు రూ.80, గోరుచిక్కుడు రూ.80లు చొప్పున మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. దీంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలకు కూరగాయల ధరలు అందుబాటులో లేకుండా పోయాయి. ఇక ఆకుకూరలు మార్కెట్లో పెద్దగా ఎక్కడా కనిపించడం లేదు. ఇదిలా ఉండగా పంటలు సాగు చేసిన రైతుల ఆర్థిక పరిస్థితి మరింత దయనీయంగా మారింది. సాగు కోసం అవసరమైన పందిళ్ళ ఏర్పాటుకు ఎకరానికి 80 వేల వరకు ఖర్చు చేయాల్సి వస్తుందని, విత్తనాలు, ఎరువులు, కూలీల ఖర్చుతో ఎకరానికి దాదాపు లక్షకు పైగా ఖర్చు పెట్టామని రైతులు వ్యక్తం చేస్తున్నారు. భారీ వర్షాలతో కూరగాయలు, ఆకుకూరల పంటలు దెబ్బతినటం వలన అప్పుల పాలయ్యామని రైతాంగం ఆవేదన చెందుతోంది. ఏది ఏమైనా ఎడమతెరిపిలేని వర్షాల కారణంగా కూరగాయలు, ఆకుకూరలు సాగు దెబ్బతినడం వలన రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలపై కూడా తీవ్ర ప్రభావం చూపిందని చెప్పవచ్చు.



## జిల్లాలో 882 చెరువులకు 3.48 కోట్ల చేప పిల్లలు పంపిణీకి కార్యాచరణ సిద్ధం

**మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు**

**జిల్లా మత్స్యశాఖాధికారి జీ.శివప్రసాద్ వెల్లడి**

**నేలకొండపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త:** జిల్లాలో మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా మత్స్యశాఖాధికారి జీ.శివప్రసాద్ వెల్లడించారు. శుక్రవారం చెరువుమాధారం చెరువులో చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జి.శివప్రసాద్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న 882 చెరువులలో 3.48 కోట్ల చేప పిల్లలను వదిలేందుకు కార్యచరణను రూపొందించినట్లు ఆయన చెప్పారు. ఇప్పటి వరకు 202 చెరువులలో 65 లక్షల చేప పిల్లలను వదిలినట్లు చెప్పారు. కట్ల, రవ్వ, మరిగాల చేప పిల్లల రకాలు అందిస్తున్నట్లు చెప్పారు. మత్స్యకారుల ఆర్థిక స్వాలంభన సాధించేందుకు ప్రభుత్వం చేప పిల్లలను అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. నేలకొండపల్లి చెరువులో 5.34 లక్షల పిల్లలను వదిలినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరువుమాధారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు యం.డీ.ఖాసిం, ఉపాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, డైరెక్టర్ లు బలరాం, శేషయ్య, మస్తాన్, రోశయ్య, వి.శ్రీను, మత్స్యశాఖ అధికారులు కోటేశ్వరరావు, భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్పై దాడి చేసిన వ్యక్తికి 10 సంవత్సరాల జైలు శిక్ష

**కొత్తగూడెం లీగల్, నవంబర్ 14 ప్రభాతవార్త:** కొత్తగూడెం ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కె. కిరణ్ కుమార్ ఓ వ్యక్తికి 10 సంవత్సరాల జైలు శిక్ష, రూ .10,000 జరిమానా విధిస్తూ శుక్రవారం తీర్పు చెప్పారు. 2021 నవంబరు 26న అర్ధరాత్రి పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్ లో విధి నిర్వహణలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ హరిబాబు కానిస్టేబుల్ కృష్ణ ప్రసాద్ లు స్టేషన్ లో విధి నిర్వహణలో ఉండగా , పాల్వంచ ఇందిరా కాలనీకి చెందిన కళానిధి ప్రేమ్ సింగ్ అని అతను అర్ధరాత్రి పోలీస్ స్టేషన్ లోకి ప్రవేశించి సబ్ ఇన్స్పెక్టర్ రూమ్ యొక్క టేబుల్ పై ఉన్న అద్దాలను పగులగొట్టి , అందరిని బూతులు తిట్టిచుండ గా, డ్యూటీలో ఉన్న ఆ ఇద్దరు వెళ్లి అతనిని అడ్డుకోగా వారిపై అతని చేతిలో ఉన్న కత్తితో దాడి చేయ ప్రయత్నం చేసినాడు మరియు రూమ్ డోరు కు ఉన్న అద్దంను జిరాక్స్ మిషన్ను రెండు కుర్చీలను పగలగొట్టి పాడు చేసినాడు. పక్కనే ఉన్న సెక్టార్ టు ఎస్సై రూమ్ లోనికి ప్రవేశించి కబోర్డును పగలగొట్టి డోర్ పీకి వేసినాడు. స్టేషన్లోని పెద్ద అద్దం పగల గొట్టాడు. రికార్డు రూమ్ లోకి వెళ్లి ఫైల్స్ ఉన్న బీరువా అద్దాలను రూమ్ డోర్ కు ఉన్న అద్దాలన్నింటినీ పగలగొట్టాడు. అడ్డుకోబోయిన హెడ్ కానిస్టేబుల్ హరిబాబును తన చేతిలో ఉన్న తల్వార్ కత్తితో రెండుసార్లు తన కడుపులో పోవడానికి ప్రయత్నించగా తృటిలో తప్పించుకున్నాడని మూడోసారి హత్యా ప్రయత్నం చేయగా హరి బాబు కు ఎడమ చేయి పైన బాగానే తీవ్ర గాయం అయినదని తన తో డ్యూటీ లో ఉన్న కానిస్టేబుల్ కృష్ణ ప్రసాదు తో కలిసి కళానిధి ప్రేమ్ సింగ్ ను బంధించి అప్పటి ఎస్.హెచ్.ఓ. కు తెలియజేశారని అట్టి కళానిధి ప్రేమ్ సింగ్ పై చర్య తీసుకోవాలని అప్పటి ఎస్సై జె. ప్రవీణ్ కు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జి షీట్ దాఖలు చేశారు. కోర్టులో ఎనిమిది మంది సాక్షులను విచారించిన అనంతరం కళానిధి ప్రేమ్ సింగ్ పై నేరం ఋజువు కాగా, సెక్షన్ 307 ఐ.పి.సి. ద్వారా ఐదు సం.లు రూ.5,000 జరిమానా, 427 ఐ . పి.సి.ద్వారా సం. 3 లు రూ.2,000 జరిమానా, సెక్షన్ 3 డివియేషన్స్ ఆఫ్ డామేజ్ టు పబ్లిక్ ప్రాపర్టీ యాక్ట్ ద్వారా రెండు సంవత్సరంల జైలు శిక్ష , రూ.3,000 జరిమానా విధిస్తూ , అన్ని శిక్షలు ఏక కాలంలో అనుభవించాలని తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ను అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కారం రాజారావు నిర్వహించగా, కోర్టు నోడల్ ఆఫీసర్ డి.రాఘవయ్య , లైజాన్ ఆఫీసర్ ఎం శ్రీనివాస్, (కోర్టు డ్యూటీ ఆఫీసర్) పి.సి. జరుపుల రవి లు సహకరించారు.

# నాడు ఆదర్శం..నేడు అధ్వానం

## ప్రభుత్వం పట్టింపు లేని తనంతో అస్తవ్యస్తంగా పంచాయతీలు.

ఏన్కూరు, నవంబర్ 14, ప్రభాత వార్త :బిఆర్ఎస్ పాలనలో పదేళ్ల కళకళలాడిన గ్రామపంచాయతీలు..ప్రస్తుతం పట్టించు కునే నాధుడు లేక అస్తవ్యస్తంగా మారాయి.పాలక వర్గాలు లేక పాలన పడకేయగా.. ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ కరువై సమస్యల్లో చిక్కుకొని కొట్టుమిట్టాడుతున్నా యి.కాంగ్రెస్ సర్కారు ఏడాదిన్నరగా నిధులు ఇవ్వక పోగా..నిర్వహణ భారం మోయ లేక గ్రామపంచాయతీ కార్యదర్శులు కన్నీళ్లు పెట్టుకోవలసిన పరిస్థితులు దాపురిం చాయి.కెసిఆర్ సర్కారులో ఆదర్శం..ప్రస్తుతం అధ్వానం..పల్లెలను..పట్టణాలకు దీ టుగా తీర్చిదిద్దేందుకు కెసిఆర్ సర్కారు పల్లె ప్రగతి ద్వారా అనేక కార్యక్రమాలు చేప ట్టింది.పల్లెలను ప్రగతి పదములో నడిపించి ఆదర్శంగా తీర్చిదిద్దింది.పల్లె ప్రకృతి వ నాలు..బృహత్ పల్లె ప్రకృతి వనాలు..ప్రతి పంచాయతీకి చెత్త సేకరణ ట్రాక్టర్లు..మొ క్కలకు నీరు పట్టేందుకు ట్యాంకర్లు సమకూర్చింది.పారిశుద్ధ్య నిర్వహణకు అధిక ప్రా ధాన్యమిస్తూ సెగ్రిగేషన్ షెడ్లు నిర్మించింది.ప్రతి గ్రామంలో వైకుంఠధామాలను అందు బాటులోకి తెచ్చింది.కాని కాంగ్రెస్ గెలిచిన ఏడాదిన్నరలో పల్లెల పరిస్థితి పూర్తిగా తా రుమరైపోయింది.పట్టించుకునే వారు లేక పల్లె ప్రకృతి వనాలు ఎండిపోతున్నాయి. నిధులు లేక గ్రామపంచాయతీలకు సమకూర్చిన ట్రాక్టర్లు మూలనపడ్డాయి.నడుస్తు న్న వాహనాలకు సైతం చాలా వరకు రిపేర్ లో ఉన్నాయి.మండలంలో ట్రాక్టర్లు మూ లానపడి నిరుపయోగంగా మారాయి.ఇక రాష్ట్రవ్యాప్తంగా వేల సంఖ్యలో ఉండే అవ కాశాలు ఉన్నాయి.నిధులు లేక ట్రాక్టర్ల నిర్వహణ కష్టమవుతుందని పంచాయతీ కా ర్యదర్శులు చెబుతున్నారు.ఏడాదిన్నరగా నిధులు



లేవు..కెసిఆర్ సర్కారు పల్లె ప్రగతి కార్యక్రమాన్ని 2019లో మొదలుపెట్టింది.అంత ముం దు పాత గోడలు..పాడుబడ్డ భవనాలు..అద్వానపు రోడ్లతో అవస్థల్లో ఉన్న గ్రామాల దిశా దిశా ఒక్కసారిగా మారిపోయింది.కేంద్ర ప్రభుత్వం ప్రతినెల15వ ఆర్థిక సంఘం నిధులు ఇన్ని ఇస్తే..దానికి సమానంగా ప్రతినెల కెసిఆర్ సర్కారు మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చింది. దీంతో గ్రామాలకు నిధుల వరద పారింది.ఒక్కసారిగా పల్లెల రూపు రేఖలు మారిపోయాయి.2024లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.అప్పటి నుం చి గ్రామాలకు ఇప్పటిదాకా ఒక్క పైసా కూడా ఇవ్వలేదు.పాలకవర్గాలు లేకపోవడం తో కేంద్రం నుంచి రావలసిన ఆర్థిక సంఘం నిధులు ఆగిపోయాయి.కేంద్ర నిధులు రా క..రాష్ట్ర ప్రభుత్వం పైసా ఇవ్వక..గ్రామాలలో అభివృద్ధి ఎక్కడకక్కడ నిలిచిపోయిం ది.గతంలో కెసిఆర్ సర్కార్ చేసిన పనులను సైతం కొనసాగించే పరిస్థితి లేకుండా పోయింది.పాలకవర్గాలు లేని సమయంలో ఆలనా..పాలనా చూడాల్సి న రాష్ట్ర స ర్కారు చేతులు ఎత్తేసింది.దీంతో గ్రామాలు సమస్యల సుడి గుండములో చిక్కుకు పోతున్నాయి.పల్లె ప్రకృతి వనాలు..చెత్త సేకరణ ట్రాక్టర్లు..సెగ్రిగేషన్ షెడ్ల నిర్వహణ భారంగా మారింది. ఈజీఎస్ నుంచి నిధులు వాడుకోండి..గతంలో గ్రామపంచాయతీలకు కేంద్ర..రాష్ట్రాల నుంచి వచ్చే నిధుల్లో 20 శాతం శాని టేషన్ కు..5 శాతం.. గ్రీన్ మేనేజ్ మెంట్ కు..2శాతం నిధులు..ఇతర ఖర్చులకు వా డుకునేవారు.కానీ ఇప్పుడు వీటికి ఎలాంటి ప్రత్యేక



నిధులు రావడం లేదు. పారిశు ధ్య పనులు చేయాలంటూ ఒత్తిడి తెస్తున్న సర్కారు..ఫండ్స్ మాత్రం ఇవ్వడం లేదని పంచాయతీ కార్యదర్శులు వాపోతున్నారు.ఉపాధి హామీ పథకం కింద మొక్కలు నాటి..వాటి నిర్వహణకు వచ్చే ఫండ్స్ తో ట్రాక్టర్లు నడిపించాలని ఉన్నతాధికారులు చెబుతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత సర్కారులో రోజు టాక్టర్లు తీశా రని..ఇప్పుడు వారానికి ఒక్కసారైనా తీయాలని చెబుతున్నారని చెప్పుకొచ్చారు. ట్రాక్టర్ల మరమ్మతుల భారం తమపైనే వేస్తున్నారు అంటున్నారు.వచ్చిన జీతం గ్రామ పంచాయతీలలో పెట్టుబడులు పెట్టడానికే పోతుంది అంటున్నారు.స్ట్రీట్ లైట్లు మా ర్చడానికి సైతం మా జేబుల్లో నుంచే ఖర్చు పెడుతున్నామంటున్నారు.మిషన్ భగీర థ అధికారులు త్రాగునీటి సమస్యలకు పంచాయతీలనే బాధ్యులను చేస్తున్నారు.ఎ క్కడ పైప్ లైన్ లీకేజీ జరిగినా..ఎక్కడ బోర్ పని చేయకపోయినా ఆ పనులు సైతం మాకే చెబుతున్నారంటూ పంచాయతీ కార్యదర్శులు వాపోతున్నారు.బోర్లు బాగు చేయడానికి చందాలు సేకరించాల్సి న దుస్థితి నేడు పల్లెల్లో ఉందంటున్నారు.నిధు లు లేకుండా ట్రాక్టర్లు నడపమంటే.. డబ్బులు లేకుండా పల్లె ప్రకృతి వనాలు..సెగ్రిగే షన్ షెడ్లు..నడపమంటే ఎక్కడికి పోవాలో అర్థం కావడం లేదు అంటున్నారు.ఇప్పటి కైనా ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు.

# పాఠశాల భోజనం..భావితరాలకు ఆరోగ్య ప్రదం.

.ఏన్కూరు,నవంబర్ 14, ప్రభాతవార్త : పాఠశాలలో ఉచితంగా అందిస్తున్న మధ్యాహ్న భోజనం పథకం..భావితరాలకు ఆ రోగ్యప్రదం అని ఖమ్మం జిల్లా మైనింగ్ అసిస్టెంట్ డైరెక్టర్.. మండల స్పెషల్ ఆఫీసర్ సాయినాథ్ అన్నారు. ఏనుకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పా ఠశాలలో.. గురుకుల బాలుర పాఠశాలలో అమలవుతున్న మధ్యా హ్న భోజన పథకాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు.విద్యార్థుల హాజరు..నేటి మె నూ వివరాలు..ఎంతమంది విద్యార్థులు మధ్యాహ్న భోజన పథకాన్ని వినియోగిం చుకుంటున్నారని అడిగి తెలుసుకు న్నారు. సరుకు నిల్వ వివరాలు పరిశీలించి రికా



ర్డులను తనిఖీ చేశారు.త్రాగునీటి సౌకర్యాలను పరిశీలించారు.వంటశాలలో వంట కాల తయారీని పరిశీలించారు.విద్యార్థులతో సంభాషించి మెనూ అమలు..వంట కాల రుచి..సిబ్బంది తీరు..మధ్యాహ్న భోజనం పథకం ఏ విధంగా అమలు చేస్తు న్నారు.ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా వంటి విషయాలు ఆరా తీశారు. విద్యార్థుల కు వండినభోజనం నాణ్యతను స్వయంగా పరిశీలించి.. నాణ్యతను కూడా తనిఖీ చేశారు. విద్యార్థులతో పాటు సాయినాథ్.. ఎంపీడీవో పల్లి భాగ్యశ్రీ..ఎంపీఓ నారాయ ణ.. కూడా భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వాసవిదేవి,మం డల పరిషత్ అభివృద్ధి అధికారి పల్లి భాగ్యశ్రీ,ఎంపీఓ జీవీఎస్ నారాయణ,తెలంగా ణ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ తుడి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా ల ఇన్ చార్జి [illegible] రాఘవరావు,ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొ న్నారు.

# కాంగ్రెస్ విజయోత్సవం

కామేపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త: మండల కేంద్రమైన కామేపల్లి లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం విజయోత్స వం నిర్వహించారు.ప్రతిష్టాత్మకంగా జరిగి న జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్అఖండ విజయం సాధించటంతో ఆనం దోత్స వంతో విజయోత్స వం నిర్వహించారు.ఈ సందర్భంగా టపాసులు కాల్చి సంద డి చేశారు.స్వీట్లు పంపిణీ చేశారు.కామేప ల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి పాల్గొనిమాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రె స్ పార్టీకి ప్రజలు ప్రజా పాలనకు పట్టం కట్టారని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడి యా వేదికగా ఎన్నో విష ప్రచారాలు ప్రకటనలు చేసిన ప్రజలు నమ్మలేదని,10 సంవత్సరాలు బి ఆర్ఎస్ పాలనలో జూబ్లీ హిల్స్ లో ఎలాంటి అభివృద్ధి నోచుకోలేద ని,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే అభివృ ద్ధి గాని,సంక్షేమ పథకాలు గాని ప్రజలకు అందుతాయని పూర్తిగా విశ్వసించి రేవం త్ రెడ్డి ప్రజా పాలన నమ్మి ప్రజలు కాంగ్రె స్ పార్టీకి పట్టం కట్టారని త్వరలో జరగబోయే స్థానిక సం స్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దుం దుభి మోగిస్తుందని అన్నారు.ఈ కార్యక్ర మంలో కామేపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, షేక్ ఫతే మహమ్మద్,వ , నల్లమోతు లక్ష్మయ్య,నల్లమోతు వెంకట నరసయ్య, భూక్య సీతారాములు, అ జ్మీర రాందాస్ నాయక్, అజ్మీర శివ నాయక్ స్వామి, జరుపల రాజేష్ నాయక్,పాపియా నాయ క్, గండు సాగర్,సుమన్ నాయక్,కృష్ణ నాయక్, కొర్ర ద్వాలి,ఎన్నమాల సుశీల,శంకర్ నాయక్, కేశగాని శ్రీనివాస్ గౌడ్,బండి వెంకటేశ్వర్లు, మోసం యుగేందర్,గుడివాడ శ్రీనివాస్, చిన్న,అజ్మీర్ అఖిల్ తదితరులు పాల్గొ న్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు లాభాలు.: తుమ్మల



కొణిజర్ల నవంబర్ 14 ప్రభాత వార్త: ఆయిల్ పామ్ సాగుతో రైతులకు లాభాల వచ్చే అవకాశం ఉందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.శుక్రవారం కొణిజర్ల మండలం అంజనాపురంలో నిర్మిస్తున్న ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులను క్షేత్ర స్థాయిలో శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 6 మండలాలు, కొత్తగూడెం జిల్లాలో 4 మండలాల పరిధిలో విస్తృతంగా ఆయిల్ పామ్ పంట సాగు చేస్తున్నారని ఎట్టి పరిస్థితుల్లో జనవరి 2026లో ఫ్యాక్టరీ ట్రయల్ రన్ జరిగేలా చూడాలని అన్నారు. ఏర్పాటు పనులు 2 షిఫ్టులలో జరగాలని మంత్రి ఆదేశించారు.ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ వల్ల ప్రత్యక్షంగా 200, పరోక్షంగా 700 మందికి ఉపాధి లభిస్తుందని అన్నారు. గోద్రెజ్ కంపెనీ రిఫైనింగ్ ఫ్యాక్టరీ కూడా ఇక్కడ ఏర్పాటు చేస్తామని అన్నారు. గోద్రెజ్ కంపెనీ తో సీడ్ గార్డెనింగ్ ఏర్పాటుకు సీఎం రేవంత్ రెడ్డి ఎంఓయూ కుదుర్చుకోవడం జరిగిందని, దానికి సంబంధించిన భూమి త్వరలోనే అప్పగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భారతదేశం ఇప్పటికే 97 శాతం పైగా ఆయిల్ ఇతర దేశాల నుంచి దిగుబడి చేసుకుంటుందని అన్నారు. రైతులు ఎటువంటి సంకోచం లేకుండా ఆయిల్ పామ్ పంట సాగు చేసుకోవచ్చన్నారు. కేంద్ర ప్రభుత్వం దిగుమతి విధానాలతో రైతులకు నష్టం జరుగుతున్నదని, ఆయిల్ పామ్ పంటకు కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర ప్రకటించాలని అన్నారు. రాబోయే 3 సంవత్సరాలలో దేశంలోనే అత్యధికంగా ఆయిల్ పామ్ రాష్ట్రంలో సాగు అవుతుందని అన్నారు. సిద్దిపేటలో 125 టన్నుల సామర్థంతో ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తయి, వినియోగంలో ఉందని తెలిపారు.పెద్దపల్లిలో తిరుమల ఆయిల్ కంపెనీ నిర్మించే ఫ్యాక్టరీ జనవరి 2026, వనపర్తిలో నిర్మాణం జరిగే ఫ్యాక్టరీ ఫిబ్రవరి 2026, సత్తుపల్లి లో ఆయిల్ ఫెడ్ నిర్మిస్తున్న ఫ్యాక్టరీ జూన్ 2026 నాటికి సిద్ధం అవుతాయని, రాబోయే సంవత్సరంలో దాదాపు 7 ఆయిల్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలు ప్రారంభం అవుతాయని అన్నారు. రాష్ట్రంలో 14 ప్రయివేటు, 7 ఆయిల్ ఫెడ్ ద్వారా ఫ్యాక్టరీలు ఉన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం 2 లక్షల 75 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు ఉందని, వచ్చే సంవత్సరం మరో 3 లక్షల ఎకరాలకు ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం జరగాలని అన్నారు. 3 సంవత్సరాల క్రితం పంట వేసిన రైతులకు నేడు పంట దిగుబడి ప్రారంభమైందని, దీనిని పరిశీలించి ఇతర రైతులు కూడా ఆయిల్ పామ్ పంట వైపు దృష్టి సారించాలని అన్నారు. గిరిజన ప్రాంతాలలో సోలార్ సిస్టం తో ఆయిల్ పామ్ పంట వేసుకునేలా కృషి చేస్తున్నామని అన్నారు. అన్నింటికంటే చవక, అన్నింటికంటే ఆరోగ్యవంతమైంది పామాయిల్ అని, ఇతర పంటల కంటే ఆదాయం ఎక్కువని మంత్రి అన్నారు. ఆకాలవర్షాలు, రాళ్ళవానలు, చీడపీడల వల్ల ఇబ్బందులు రావని, కోతులు, అడవి పందుల భయం



ఉండదని, మందులు, సాగు ఖర్చు తక్కువని తెలిపారు. స్థానిక నేతలు, అధికారులు రైతుల్లో అవగాహన కల్పించి, సాగుకు మల్లేలా ప్రోత్స హించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## వైరా విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ గా బాధ్యతలు స్వీకరించిన బాబురావు

*వైరా టౌన్ నవంబర్ 14 (ప్రభాతవార్త)*



ఖమ్మం సర్కిల్ కార్యాలయంలో టెక్నికల్ డి ఈ గా పని చేస్తున్నైరా, విద్యుత్ శాఖ, డివిజనల్ ఇంజనీర్ (ఎఫ్ ఏ సి)గా బాధ్యతలు స్వీకరించిన. చిన్న బాబు రావు, ఈ సందర్భంగా మాట్లాడుతూ వినియోగదారులకు, నాణ్యమైన విద్యుత్ అందించడానికి కృషి చేస్తాను అని తెలియపరిచినారు. ఇదే స్థానంలో పనిచేస్తు బి.శ్రీనివసరావు కొత్తగా ఏర్పడిన మధిర డివిజన్ కు బదిలీ అయినారు.అలాగే ఇంత వరకు సహకరించిన్న ప్రతి ఒక్కరు కు ధన్యవాదములు తెలిపినారు.ఈ కార్యక్రమంలో ఎన్.రామారావు డి ఈ,ఖమ్మం,వైరా ఏ డి ఈ పి.కిరణ్ కుమార్, ఏ ఈ ఎస్ పి.సుందర్ కుమార్,, పి.వెంకట సాయి మరియు డివిజన్,అకౌంట్ స్టాఫ్, ఆఫీస్ స్టాప్ శుభాకాంక్షలు తెలియ పరిచ్చినారు.

## గరిడేపల్లి పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం



*కామేపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం గరిడేపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో బాలల దినో త్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించా రు.ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులుగురువుల పాత్రను పోషించి తోటి విద్యా ర్థులకు పాఠాలను బోధించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట మల్ల పవన్ ఆధ్వర్యంలో పండుగ వాతావరణం లో స్వయం పాలన దినోత్సవం నిర్వహించా రు.విజేతలుగా నిలిచిన వారికి బహుమ తులను ప్రధానం చేశారు.అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయు లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.విద్యార్థులు విద్యారంగంలో రాణించేందు కు



సబ్జెక్టుల వారీగా సామర్థ్యాలను పెం పొందించేందుకుగాను ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా ప్రత్యేక దృష్టి సాధించాలని హెచ్ఎం పవన్ పిలుపుని చ్చారు.ప్రభుత్వం పాఠశాలకు ఉచిత వి ద్యుత్ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపా రు.విద్యార్థులకు డిజిటల్ లెర్నింగ్ ద్వారా పాఠాలను బోధించాలని విద్యాశాఖ ఆదే శించడం జరిగిందని అన్నారు.ఇక పాఠ శాలలో కూడా డిజిటల్ బోధన చేపట్ట డం జరుగుతుందని తెలిపారు.ఏ ఏ పీ సి కమిటీ ద్వారా పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నట్టు తెలిపారు. అదే విధంగా ఈసిఓ క్లబ్ ఏర్పాటు చేసి పాఠశాల ఆవరణలో మొక్కల పెంపకాన్ని చేపట్టడం జరుగుతుందని వివరించారు.విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రుల ఎదుట ప్రదర్శించడం జరిగింది.వారి పిల్లల ప్రతి భ చూసి ఆనందాన్ని వ్యక్తం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్ దారావత్ రాంజీ,మండల యువజన కాంగ్రెస్ నాయకులు బోడ రాజే ష్,ధారావత్ సురేష్,ధారావత్ వీరన్న, గుగులోత్ గోపి, ప్రసాద్,మాజీ సర్పంచ్ బానోత్ మంగమ్మ,అంగనవాడి టీచర్లు జమున,బుజ్జి, పాఠశాల ఉపాధ్యాయులు జర్పుల దేవ సింగ్,శ్రీనివాస రావు తదిత రులు పాల్గొన్నారు.



## ఉద్ధవ్ నాయక్ తల్లిదండ్రులకు ఘన సత్కారం




*కామేపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త:*

టీ.ఏ.సి.హైదరాబాద్ సభ్యులు డాక్టర్ భట్టు నాగేశ్వరరావులలిత దంపతుల కుమారుడు చిరంజీవి ఉద్ధవ్ నాయక్ 20242025 విద్యా సంవత్సరంలో జేఈఈ మెయిన్స్ లో ఆల్ ఇండియా ర్యాంక్ సా ధించి త్రిబుల్ ఐ టీ వాడొదర గుజరాత్ రాష్టంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ లో బి.టెక్ ఈసిఇ ఈ బ్రాంచ్ లో సీటు దక్కించుక ున్న సంద ర్భంగా రేసోలెన్స్ విద్యాసంస్థ నిర్వహించి న "రేసోపేస్ట్ "కార్యక్రమంలో ఉత్తమ ప్రతి భ కనబరిచిన ఉత్తమ విద్యార్థి చిరంజీవి ఉద్ధవ్ నాయక్ తల్లి తండ్రులకు రేసో నేన్స్ సంస్థ డైరెక్టర్ పూర్ణచందర్ రావు నిర్వహణలో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ యన్ వి రమణ చేతుల మీదుగా డాక్టర్ భట్టు నాగేశ్వరరావు లలితా దంపతులకు,ఆల్ ఇండియా బంజారా సేవాసంఘ్ జాతీయ కోశాధికారి డాక్టర్ భట్టు వెంకన్న, జ్యోతి వెంకన్న దంపతులకు ఘన సత్కారం జరి గింది.ఈ కార్యక్రమంలో శాంతా బయోటెక్ ఫౌండర్ వరప్రసాద్ రెడ్డి,విజ్ఞాన్ గ్లోబల్ విద్య సంస్థ అధినేత డాక్టర్ రత్తయ్య, డిసిపి మాదాపూర్ రితి రాజ్,యం యం శ్రీలేఖ, సినిదర్శకులు అనిల్ రావుపూడి విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు వేల సంఖ్యలో పాల్గొన్నారు.కోలాహలంగా జరిగిన కార్యక్రమంలో అద్భుతమైన ప్రద ర్శనలు పలువురుని ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ఘన సత్కారమందుకున్న విఎన్ బ్రదర్స్ కుటుంబ సభ్యులు ఆనం దం వ్యక్తం చేశారు.రానున్న విద్యా సంవ త్సరంలో విద్యార్థులు మరింత ఉత్సాహం తో చదువుకోవాలని మంచి భవిష్యత్తు వైపు నడవాలని ఆకాంక్షి ంచారు.

## నేడు కామేపల్లి పీహెచ్సీలో మధుమేహ శిబిరం

*కామేపల్లి,నవంబర్ 14 ప్రభాతవార్త:*

కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉదయం మధుమేహం పై ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు డాక్టర్ నెల్లూరి చందన శుక్రవారం తెలి పారు.శిబిరంలో పాల్గొన్న వారికి డయాబె టిస్ పరీక్షలు నిర్వహించి,అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ప్రజలు, సంబంధిత రోగులు ఈ శిబిరాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు.

## బాలల దినోత్సవ వేడుకలు విజేతలకు బహుమతులు

*కామేపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త:*

సీఎం తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయు డు బోడ మీట్యా నాయక్ ఆధ్వర్యంలో శుక్ర వారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విజేతలకు హెచ్ఎం బహుమ తులు ప్రదానం చేశారు.విద్యార్థుల విద్యా రంగంలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.అనంతరం ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రు డుల తో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించా రు.విద్యార్థుల ప్రగతిని వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.సునీత, ఎం.మాధవి, బి.దివ్య పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ఆధ్వర్యంలో షుగర్ బీపీ పరీక్షలు

*వైరా పట్టణం నవంబర్ 14 (ప్రభాతవార్త)*

ప్రపంచ డయాబెటిక్ సందర్భంగా వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో షుగర్ బీపీ పరీక్షలు నిర్వహించారు శుక్రవారం ఉదయం 6 గంటలకు వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవారం గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా పర్మినెంట్ ప్రాజెక్టు ద్వారా నిర్మించిన కమ్యూనిటీ హాల్ గ్రంథాలయంలో 42 మంది మహిళలకు వృద్ధులకు షుగర్ బీపీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ దారెల్లి పవిత్ర కుమారి మాట్లాడుతూ మధుమేహం వ్యాధి ఏ ఒక్క వయసుకు పరిమితం కాదని మంచి అలవాట్లు ద్వారా ఇది కంట్రోల్ అవుతుందని డయాబెటిస్ వ్యాధి కాదని ప్రజలందరూ సరైన అవగాహన ఉండాలని దీంతో జీవనశైలిలో మార్పులు పాటించాలని తెలిపారు ప్రతిరోజు మంచి అలవాట్లు వాకింగ్ ద్వారా బీపీని కూడా నియంత్రించవచ్చు అని ఆమె తెలిపారు సోమవారం గ్రామాల్లో లయన్స్ క్లబ్ వారి చేసిన సేవా కార్యక్రమాలు మరువ లేనివని అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలోఐదు లక్షల రూపాయలు పైగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ గ్రంథాలయం అంగన్వాడి కేంద్రానికి ఇనుప బీరువా మరియు వృద్ధులకు దుప్పట్లు ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు బుక్స్ మెటీరియల్స్ మరియు మరియు ఆర్థిక సహాయం నిరుపేదలకుఆర్థిక సహాయం అందించారని ఈ సందర్భంగా తెలిపారు. డాక్టర్ కాపా మురళీకృష్ణ గ్రామీణ ప్రాంతాలు గుర్తుంచుకొని మండలంలో అనేక మోనిక సదుపాయాలు విద్యార్థులకు చదువు నిమిత్తం ఆర్థిక సహాయం అందించారని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఏడు నూతల బుచ్చి రామారావు లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు పూర్ణ కంటి దాసు పోశం శ్యామ్ కుమార్ పాల్గొన్నారు

## లక్ష పాఠశాలలో బాలల దినోత్సవం



*హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 14:*

హాలియా మున్సిపాలిటీలోని లక్ష ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని సమాజంలోని మంచిని తీసుకొని చెడును వదిలేయాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సంస్కృత కార్యక్రమాలు పలువురిని అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు నాగేండ్ల విజయభాస్కర్ రెడ్డి, సర్వనేని సతీష్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ , విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్ లో అఖండ మెజార్టీతో పొందడం పట్ల కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

*పెద్దవూర నవంబర్ 14 ప్రభాత వార్త*

నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి డివిజన్లో అత్యధిక మెజార్టీ రావడం పట్ల మండల పరిధిలోని పోతునూర్ గ్రామంలో మండల యూత్ అధ్యక్షుడు రేపాకుల సాయి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ శ్రేణులు స్వీట్స్ పంచి , బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేడారం యాదయ్య, తుమ్మ శ్రీనివాసులు, రెడ్డి నరసింహ, మేడారం సత్యనారాయణ, బురం వెంకటేశ్వర్లు, రెడ్డి శ్రీనివాసులు, భూతరాజు సైదులు,చిలుముల విజయ్, నీలం వెంకటేశ్వర్లు,మేడారం నాగరాజు, చింతల బయన్న, యూట్యూబ్ సాయి, శేషగిరిరావు, తెలపాటి మధు, దున్న యశ్వంత్,మేడారం వెంకటయ్య, గడ్డం వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు



*తుర్కపల్లి ,నవంబర్ 14 ప్రభాతవా*

త్తుర్కపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు .ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపొందడంతో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## భవిత కేంద్రంను సందర్శిం చిన సీడీపీఓ

*కామేపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త:*

కామేపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి నారపరాజు దయామణి శుక్రవారం మండ లంలోని కొత్త లింగాల భవిత కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె కేంద్రం నిర్వహణ,పిల్లల ఆరోగ్యం,బోధన వంటి అంశాలను ఐఆర్పీ కోఆర్డినేటర్ అనితను అడిగి తెలుసుకున్నారు.అడిష నల్ కలెక్టర్ భవిత కేంద్రానికి మంజూరు చేసిన సివిల్ వర్క్స్ పనులను పరిశీలిం చారు.అనంతరం పిల్లలతో ముచ్చటిం చారు.కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.తొలుత కొత్త లింగాల పాఠశా ల, అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలలో పాల్గొని వేడుకల విశిష్టతను వివరించారు.బాల ల హక్కులను చాటిచెప్పారు.

## రైతులకు సేవలు అందించడమే లక్ష్యం

*కామేపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త:*

కామేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో శుక్రవా రం 72వ,సహకార వారోత్సవాలు ప్రారంభ మయ్యాయి.సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం జెండాను ఎగురవేసి వారోత్సవా లను లాంఛనంగా ప్రారంభించారు. సొసైటీ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చై ర్మన్ వీరభద్రం కోరారు.సొసైటీ సమగ్ర అభివృద్ధి,రైతులకు మెరుగైన,నాణ్యమై సేవలు అందించి ఆదుకోవటమే లక్ష ్యం గా నిరంతరం కృషి చేస్తున్నట్టు తెలిపారు.

## ఆనందోత్సవాలతో విజయోత్సవాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ నేతలు

*నేలకొండపల్లి, నవంబర్ 14 (ప్రభాతవార్త):*

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించటంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు శుక్రవారం నేలకొండపల్లి లోని పీఎస్ఆర్ సెంటర్ నందు ఆనందోత్సవ విజయోత్సవాల సంబరాలను ఘనంగా నిర్వహించారు. బాణాసంచా కాల్చి,



పరస్పరం సీట్లు తినిపించుకుంటూ ఆనంద ఉత్సవాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ లు నృత్యాలు చేశారు. నాయకులు, కార్యకర్తలతో పాటు వారు సందడి చేశారు. ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు, పువ్వల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఓటర్లు కాంగ్రెస్ ప్రభుత్వంకు మద్దతు పలికారని అన్నారు. రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగినా కాంగ్రెస్ విజయం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, మండల కాంగ్రెస్ నాయకులు రాయపూడి నవీన్, అక్కం ఏడుకొండలు, మైసా శంకర్, రేగూరి హనుమంతరావు, మామిడి వెంకన్న, బచ్చలకూరి నాగరాజు, గుండా బ్రహ్మం, జెర్రిపోతుల సత్యనారాయణ, జెర్రిపోతుల అంజిని, గుడిబోయిన వెంకటేశ్వర్లు, బోయిన వేణు, మేకల వెంకటేశ్వర్లు, కడియాల నరేష్, పాకనాటి కన్నారెడ్డి, చిట్టెంశెట్టి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గోడౌన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

*నేలకొండపల్లి, నవంబర్ 14 (ప్రభాతవార్త):*

నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ లోని గోడౌన్ నురాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ



దుర్గాప్రసాద్ తో కలిసి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోడౌన్ లో నిల్వ ఉన్న సన్న బియ్యం నాణ్యతను, నిల్వలను తనిఖీ చేశారు. ఈ సన్న బియ్యం రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను వారు క్షుణ్ణంగా పరిశీలించారు. ఎగుమతులు, దిగుమతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. బియ్యం నిల్వల్లో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులతో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వాసవిక్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు పంపిణీ

*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 14 (ప్రభాతవార్త):*

పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు వాసవిక్లబ్ ఆధ్వర్యంలో బహుమతులు పంపిణీ చేశారు. బాలబాలికల దినోత్సవం



పురస్కరించుకొని విద్యార్థులకు పోటీలు నిర్వహించగా, తోటి విద్యార్థులకు పాఠాలు బోధించిన వారికి 50 మందికి బహుమతులు, పిల్లలందరికి బిస్కెట్ ప్యాకెట్‌లను పంపిణీ చేశారు. సిఆర్‌పి ప్రభాకరా చార్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం హరిత, వాసవిక్లబ్ సభ్యులు శీమకుర్తి సుబ్బా రావు, కంచర్ల భాస్కంంరావు, భోగవల్లి రాంబాబు, బాల గంగాధర్, ఉప్పల పవన్, యశోద నవదీప్, కుమార్‌రాజ, రామ్ మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి మార్గదర్శకులు: ఎమ్మెల్యే జారే

*దమ్మపేట, నవంబర్ 14 (ప్రభాతవార్త):*

నేటి బాలలే రేపటి మార్గదర్శకులు అని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకల కార్యక్ర మంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ చిన్నారుల హక్కులను కాపాడటానికి, వారికి ఉజ్వల భవిష్యత్తును అందించడానికి మనవంతు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా చిన్నారులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులకు మెరుగైన వసతులు, నాణ్యమైన విద్య అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం తరపున అన్ని విధాలా సహకారం అందిస్తామని, పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు, అదేవిధంగా విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తామని విద్యాభివృద్ధికి నేను సైతం చేయూత కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు అవసరమైన విద్యా సామాగ్రి ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, పాల్గొన్నారు.



## బీహార్ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ ఘన విజయం.

*తిరుమలగిరి నవంబర్ 14 (ప్రభాతవార్త*

బీహార్ రాష్ట్రంలో జరిగిన సాధన ఎన్నికలలో ఎన్డీఏ ఘన విజయం



సాధించడంతో శుక్రవారం రాత్రి తిరుమలగిరి మండల కేంద్రంలో తెలంగాణ చౌరస్తాలో క్రాస్ రోడ్ వద్ద బిజెపి నాయకులు, కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు బాణాసంచా పేల్చి సంతోషంతో స్వీట్స్ పంచి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వై దీన్ దయాల్ మేడ పైన యాదగిరి మేకల శ్రీనివాస్ రెడ్డి వేల్పుల బంగారు స్వామి ఇమ్మడి వెంకటేశ్వర్లు కొండా సోమయ్య ఆకుల వీరయ్య మూల వెంకట్రెడ్డి కొత్త గట్టు నాగలక్ష్మి ్మ చంద్రకళ బీమి రెడ్డి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇమాంపేట మోడల్ స్కూల్లో బాలల దినోత్సవ వేడుకలు

*సూర్యాపేట టౌన్, నవంబర్ 14, (ప్రభాతవార్త:*

ఇమాంపేట మోడల్ స్కూల్ సూర్యాపేట శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి జయంతి జరుపుకోవడం జరిగింది స్కూల్ వాతావరణం లో సాంస్కృతిక కార్యక్రమాలు ఆటలు పోటీలు నిర్వహించడం



జరిగింది ఈ సందర్భంగా జిలాని నాగలక్ష్మి ్మ పాఠశాలకు మొక్కలను బహూకరించారు అనంతరం తల్లి దండ్రుల సమావేశము విద్యార్థులతో ఆట,పాటలు ఎలా మానసిక.. ఉల్లాసానికి కారణమై విద్యాభివృద్ధికి తోడ్పడతాయని సత్యనారాయణ వివరించారు. పాఠశాల విద్యార్థులందరిని 4 గ్రూపులుగా విభజించి, గ్రూప్ ల వారీగా విద్యార్థుల వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలను మధ్యాహ్న భోజనానంతరం నిర్వహించారు విద్యార్థులు భరతమాత, తెలంగాణ తల్లి, నెహ్రూ, కోయస్త్రీ, అల్లూరి సీతారామరాజు, మన అన్నదాత లాంటి వివిధ వేషధారణల తో అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పూసపాటి సైదులు, వైస్ ప్రిన్సిపల్ అశోక్, ఉపాధ్యాయులు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు,

## సీఎం సహాయనిధి నుంచి ఆర్థికసాయం అందచేత

*చిల్పూర్, నవంబరు 14 (ప్రభాతవార్త :*

లబ్ధిదారులకు సీఎం సహాయ నిధినుంచి ఆర్థికసాయం చెక్కులను నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అందచేశారు. శుక్రవారం చిల్పూర్ మండలంలోని శ్రీపతిపల్లి గ్రామానికిచెందిన ఇచ్చంతుల ఈశ్వర్, బర్మ చిన్నపోషయ్య అనారోగ్య కారణాల వల్ల ఆస్పత్రిలో చికిత్సపొందగా ఈ విషయాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరికి తెలియచేయగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి సీఎం సహాయనిధినుంచి ఇచ్చంతుల ఈశ్వర్‌కు రూ.60వేలు, బర్మ చిన్న పోషయ్యకు రూ.19,500 విలువైన చెక్కులను మంజూరు చేయించి అందచేశారు.

## హలో బిసి, చలో కామారెడ్డి.

*తిరుమలగిరి నవంబర్ 14 (ప్రభాతవార్త*

తిరుమలగిరి మండల కేంద్రంలో42!! బీసీ రిజర్వేషన్స్ సాధన సమితి ఆధ్వర్యంలో బిసి రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో పెట్టకుండా అడ్డుకుంటున్న తీరిశి పై బీసీల పట్ల నిరక్ష ్య వైఖరి అవలంబిస్తున్న బిఆర్ఎస్ పై కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీల అమలు వైఫల్యాల మోసాలపై బిసి ఆక్రోశ సభ నేడు జరిగే సభకు తరలిరావాలని కరపత్రం ఆవిష్కరణ చేశారు

# అక్రమంగా మట్టి తరలింపుపై కేసునమోదు..

## టిప్పర్, జేసీబీ స్టేషన్ కు తరలింపు
## భక్తరామదాసు లిఫ్ట్ పైపులైన్ వద్ద తవ్వకాలు
## నీటిపారుదల శాఖ అధికారుల ఫిర్యాదు

*కూసుమంచి, నవంబర్ 14 (ప్రభాతవార్త) :*

భక్తరామదాసు లిఫ్ట్ ఇరిగేషన్ పైపులైన్ వెంట అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్, జేసీబీ, వాటి యజమానిపై కేసు నమోదు అయినట్లు కూసుమంచి ఎస్సై నాగరాజు తెలిపారు. శుక్రవారం కుసుమంచి మండలం ఎర్రగడ్డతండా పరిధిలోని డబ్బతండా హద్దులో, భక్తరామదాస్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ప్రాజెక్టు నల్ల పైపులైన్ వద్ద (డ్రైనేజ్ నం. 1.1 కిమీ స్టోన్ వద్ద) అక్రమంగా మట్టి తవ్వకాలు జరుగుతున్నట్లు సమాచారం అందిందని, ఇదే విషయంపై భక్తరామదాసు లిఫ్ట్ ఇరిగేషన్ ఏఈ ఆయేషా సుల్తానా ఫిర్యాదు మేరకు పోలీస్ సిబ్బంది ఘటనాస్థలం పరిశీలించి సంబంధిత టిప్పర్, జేసీబీలను (జేసీబీ) టీఎస్03 ఈఎం 1759, (టిప్పర్) ఏపీ39 వీప 8096 లను స్వాధీనం చేసుకున్నామని, అట్టి వాహనాలు డబ్బతండా వాసి జరుపుల రంగావిగా గుర్తించామన్నారు. ఈ చర్య వల్ల 3 మీటర్ల వ్యాసం గల పైప్‌లైన్‌కు హాని కలిగే అవకాశముందని సంబంధిత అధికారుల ఫిర్యాదు మేరకు, సంబంధిత వాహనాలు, యజమానిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

## ప్రమాదకరంగా వంతెన

**- పొంచి ఉన్న ప్రమాదం**

**కల్లూరు, నవంబర్ 14, ప్రభాతవార్త:**

కల్లూరు మండల పరిధిలోని వెన్నవల్లి వద్ద ఎన్ఎస్పి కాలువపై ఉన్న వంతెన కూలేందుకు సిద్ధంగా ఉండటంతో ప్రమాదకరంగా ఉందని అధికారులకు తెలుపుతున్నారు .ఆ వంతెన పై భారీ వాహనాలు రాకపోకలను నిలుపుదల చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ ప్రమాదకరం పొంచి ఉన్నదని అధికారులకు తెలియపరిచినా ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ రహదారి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సరిహద్దులో ఉంది. రెండు గ్రామాల మధ్య ఎప్పుడు అనునిత్యం రాకపోకలు వందలాది వాహనాలు రెండు, మూడు, నాలుగు, ఆరు ,చక్రాల చిన్న పెద్ద వాహనాలు తరచూ నడుస్తూ ఉంటాయి. ఆంధ్రా తెలంగాణకు అనుసంధానంగా ఉన్న ఈ రహదారిలో ప్రమాదం ప్రయాణం ప్రమాదకరంగా ఉండటంతో ప్రజలు వంతెన ఎప్పుడు కూలుతుందో ఏమో భయభ్రాంతులకు గురవుతున్నారు. ఎన్ఎస్పి ఆర్ అండ్ బి శాఖ అధికారులను సంప్రదించగా మరమ్మత్తులకు అంచనాలను తయారు చేసి ఉన్నతాధికారులకు తెలియపరిచామని పేర్కొన్నారు. సాగర్ నీటిపారుదల ప్రవాహం తగ్గించి అంచనాను తయారు చేయడం జరుగుతుందని ఎన్ఎస్పి అధికారులు ఆర్ అండ్ బి అధికారులు తెలిపారు. ప్రస్తుతం ఈ వంతెనపై పెద్ద వాహనాలను నిలిపివేసి పంచాయతీ ట్రాక్టర్ ను అడ్డుపెట్టి సిబ్బందిని ఎన్ఎస్పి ఆర్ అండ్ బి పంచాయతీ సిబ్బందిని కాపలా ఉంచామని అధికారులు సాయిరాం, రవిచంద్ర లు తెలిపారు

## ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌పై అక్రమ ఇసుక మాఫియా దౌర్జన్యం

**టేకులపల్లి, నవంబర్ 14, ప్రభాతవార్త:**

టేకులపల్లి మండలం బొమ్మనపల్లి సెక్షన్ కు చెందిన ఎఫ్ బి ఓ గుగులోత్ దేవి తన సిబ్బంది తో కలిసి కంపార్ట్మెంట్ 40 బొమ్మనపల్లి రేంజ్ నందు గస్తీ తిరుగుతుండగా మధ్యాహ్నం 1 గంట సమయం లో కొండంగులబోడు సమీపం లో ఫారెస్ట్ ఏరియా నుంచి ఒక ఇసుక ట్రాక్టర్ వెళ్తుండగా పట్టుకొని ఇసుకకు సంబంధించిన రసీదు అడుగగా లాలు తండాకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ ధారావత్ చిన్న తన వద్ద ఎటువంటి కాగితాలు లేవు అన్నాడు. ఎలాంటి పత్రాలు లేనందున ట్రాకర్ ను కొత్తగూడెం రేంజర్ ఆఫీసు కు తరలించామని ట్రాక్టర్ ఎక్కి కూర్చోగా సదరు ట్రాక్టర్ డ్రైవర్ చిన్న అటవీ అధికారిని దేవి చున్నీ పట్టుకొని లాగి కాళ్లు పట్టి కిందకు లాగి తన విధులకు ఆటంకం కలిగించడం కాకా ట్రాక్టర్ తో గుద్ది చంపుత అంటూ బెదిరించి ట్రాక్టర్ ను తీసుకొని పారిపోయాడని ట్రాక్టర్ డ్రైవర్ చిన్న పై టేకులపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా టేకులపల్లి ఎస్సై రాజేందర్ ట్రాక్టర్ డ్రైవర్ ధారావత్ చిన్న పై నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుపై సంబరాలు

**ఇల్లందు, నవంబర్, 14 ప్రభాతవార్త :**

జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుపై ఇల్లందు పట్టణ, మండల నాయకులు ఘనంగా సంబరాలు నిర్వహించారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ఎమ్మెల్యే కోరం కనకయ్య నాయకత్వంలో టపాసులు కాలుస్తూ ఆనందోత్సవాలతో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ.. ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘనవిజయం సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమే



నేడు ఈ విజయానికి నాంది పలికిందన్నారు. ఇతర పార్టీలు ఎన్ని జిమ్మిక్కులు కుతంత్రాలు చేసిన ప్రజలు అభివృద్ధి కే పట్టకట్టారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, పులి సైదులు, పూనెం సురేందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ విజయోత్సవసంబరాలు

**మధిర నవంబర్ 14 ప్రభాతవార్త :**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. శుక్రవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి పార్టీ నాయకులు కార్యకర్తలు స్వీట్లు పంపిణీ చేశారు. మండల పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ రమణ గుప్తా, బ్లాక్ అధ్యక్షుడు చావా వేణు,మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు,ఎరుపాలెం మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి రంగా హనుమంతరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవి తదితరులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రత్యక్ష ప్రణాళికలతో జూబ్లీహిల్స్ ప్రజల్లో ప్రజా ప్రభుత్వం పట్ల ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులయ్యేలా చేయడం ద్వారానే ఘన విజయం సాధించడం జరిగిందన్నారు. రానున్న రెండేళ్లలో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలోబాణావత్ వెంకటరమణ నాయక్ నాయకులు కర్నాటి రామారావు, పత్తిపరపు సంగయ్య చిలువేరు బుచ్చి రామయ్య షేక్ జహంగీర్, షేక్ బాజీ, బోల్లెద్దు రాజేంద్ర, బండారు నరసింహారావు, మాగం ప్రసాద్, గద్దల విజయ్, కర్నాటి శీను, ఎండి రహీం, గౌసుద్దీన్, భాషా, దూదేకుల జానీ, మదార్ సాహెబ్, సజ్జ ప్రసాద్. వివిధ హోదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 15 వార్డులో ఘనంగా చిల్డ్రన్స్ డే సెలబ్రేషన్స్

**ఇల్లందు, నవంబర్, 14 ప్రభాతవార్త :**

పట్టణంలోని 15 అవార్డులో అంగన్వాడీ ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ డే సెలబ్రేషన్స్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం సెంటర్లో దీక్షి త్, మధు సాగర్ లు పిల్లలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ వి సంపూర్ణ, ఏఎన్ఎంలు మీనా, శ్రీదేవి అంగన్వాడి టీచర్లు అక్కిరాజు శారద, రాగం రజిత విద్యార్థినిలు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

**ఇల్లందు అర్బన్, నవంబర్ 14, ప్రభాతవార్త:**



జెకె సింగరేణి హై స్కూల్ లో బాలల దినోత్సవంను పురస్కరించుకొని విద్యార్థులందరికీ పాఠశాల ఆవరణలో శుక్రవారం ఆటల పోటీలు నిర్వహించారు. పాటలు పోటీలో గెలుపొందిన విద్యార్థులకు విజేతలకు



పాఠశాల నిర్వాహకులు బహుమతులను ప్రధానం చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాస్ రావు చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి పిల్లలకు తమ విలువైన సందేశాన్ని అందించారు. పిల్లలు ఉపన్యాసాలు ఇచ్చి ,పాటలు పాడి , సాంస్కృతిక కార్యక్రమాలలో అన్నిటిలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ శ్రీ బి శ్రీనివాసరావు , ప్రైమరీ హెడ్ మిస్ట్రెస్ జి ధనలక్ష్మి , స్టాఫ్ సెక్రటరీ ఏ శ్రీనివాసరావు ఏం విష్ణు ప్రియ బి రవీందర్ పాఠశాల బోధన బోధనేతర సిబ్బంది పిల్లలు పాల్గొన్నారు.

## మోటమర్రి ఉన్నత పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

**బోనకల్, ప్రభాతవార్త :** మండలంలోని మోటమర్రి ఉన్నత పాఠశాలనందు శుక్రవారం బాలల దినోత్సవం పురస్కరించుకొని బాలల దినోత్సవం యొక్క ఉద్దేశాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్ వివరించడం వివరించారు. విద్యార్థిని విద్యార్థులకు వివిధ సబ్జెక్టులలో పర్ఫామెన్స్ లో ఉత్తీర్ణులైనటువంటి వారికి బహుమతులు ఇవ్వడం జరిగినది. పాఠశాల యొక్క పెద్దల్లను చీఫ్ గెస్ట్ గా ఆహ్వానించి పుష్పగుచ్ఛాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులందరూ వివిధ కళారూపాలతో డాన్సులు మరియు ఆటపాటలతో అలరించి మెప్పించారు.



ఈ కార్యక్రమానికి ఏ ఏ పీసీ చైర్మన్ నంద్రు సునీత, పాఠశాల ఉపాధ్యాయులు లోవెల్ కుమార్, నారాయణ, గుత్తా శీను, కొమ్ము శీను, వీరన్న, బంగారయ్య, ఫిరోజ్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు వారోత్సవాలను ప్రారంభించిన బ్యాంక్ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు

**ఖమ్మం నవంబర్ 14 గాంధీచౌక్ (ప్రభాతవార్త):**



శుక్రవారం నాడు ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ప్రధాన కార్యాలయం నందు 72వ అఖిలభారత సహకార మహోత్సవాలను బ్యాంక్ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంకు ఉద్యోగులందరూ సహకార బ్యాంకు బలోపేతంకు మరియు బ్యాంక్ అభివృద్ధికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. రైతులందరికీ సకాలంలో సలహాలు, సూచనలు ఇస్తూ బ్యాంకు కి అభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమం నందు కాకతీయ సహకార శిక్షణ కేంద్రం వరంగల్ వైస్ ప్రిన్సిపాల్ రాజయ్య, ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ అధికారి గంగాధర్, బ్యాంక్ సీఈవో వెంకట ఆదిత్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహకార బ్యాంక్ అధికారి శ్రీనివాసరావు, మరియు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## హమాలీలకు లైసెన్సులు పంపిణీ

**మధిర నవంబర్ 14 ప్రభాతవార్త:**

మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో హమాలీలుగా పనిచేస్తున్న 23 మందికి లైసెన్సులను చైర్మన్ బండారు నరసింహారావు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హమాలీలు రైతులతో స్నేహ బంధం కొనసాగిస్తూ ఒకరినొకరు గౌరవించుకునే విధంగా ఉండాలని ఏవైనా సమస్యలు ఉంటే తనదృష్టికి తీసుకురావాలని కోరారు. మార్కెట్ సెక్రెటరీ కే చంద్రశేఖర్ గారు ఉన్నారు..



## అన్నం పౌండేషన్‌లో మానసిక దివ్యాంగులకు వైద్య పరీక్షలు

**ఖమ్మం అర్బన్, నవంబర్ 14 (ప్రభాతవార్త):**

ఖమ్మం నగరంలోని అన్నం సేవా ఫౌండేషన్ అనాధ శరణాలయంలో 197 మంది మతిస్థిమితం లేని దివ్యాంగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.రామారావు ఆదేశం మేరకు ప్రభుత్వ మానసిక వైద్యుడు డాక్టర్ సోహెల్ అనాధ శరణాలయం లోని మానసిక దివ్యాంగులకు వైద్య పరీక్షలు చేసి మందులు రాసి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మానసిక వైద్యుడు డాక్టర్



సోహెల్, మంచుకొండ వైద్య శాల సిబ్బంది, అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

**ఖమ్మం కల్చరల్ నవంబర్ 14 ప్రభాతవార్త:**

జిల్లా కేంద్ర గ్రంథాలయములో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలు సందర్భంగా ముఖ్యఅతిథిగా ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ బానోత్ రెడ్యా నాయక్ , జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కే కరుణ కుమారి లు పాల్గొని లైబ్రరీ పితామహుడు ఎస్ ఆర్ రంగనాథ్ మరియు పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటాలకు పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన వెలిగించి ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కే.వి.ఎస్.ఎల్.ఎన్.రాజు , సెక్రెటరీ ఎండి.ఇమామ్ ,



సిబ్బంది బి.బాబు , కే.రవిబాబు , కే.విజయ కుమారి , జె. భాస్కర్ , వి. అఖిల్ , సిహెచ్ శ్రీనివాస్ , ఎస్.లలిత కుమారి , సుమలత , బి.నాగలక్ష్మి ు , పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

## ఆదివాసీల వివరాలు సైతం నమోదు చేయాలి

**- డిప్యూటీ డైరెక్టర్ సుబ్బరాజు**

**పినపాక, (ప్రభాతవార్త, నవంబర్ 14:**

మండల పరిధిలోని వలస ఆదివాసి గ్రామాలలో నివసిస్తున్న గిరిజనుల వివరాలు సైతం జన గణనలో నమోదు చేయాలని డిప్యూటీ డైరెక్టర్ సుబ్బరాజు అధికారులను ఆదేశించారు.మండల పరిధిలోని పిట్టతోగు గ్రామంలో శుక్రవారం ఆయన పర్యటించారు. పర్యటనలో భాగంగా గ్రామ సందు ఆయన స్వయంగా మాట్లాడారు గ్రామంలో ఎదుర్కొంటున్న సమస్యల గురించి గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఆదివాసీల సమస్యలను పరిష్కరించాలని మండల తాసిల్దార్ గోపాలకృష్ణకు సూచించారు. జనగణల నమోదు కార్యక్రమంలో గ్రామస్తుల వివరాలు



తప్పిదాలు లేకుండా నమోదు చేయాలని అధికారులకు సూచించారు. జనగణన సమగ్ర వివరాలు నమోదులో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో జ్ఞానేశ్వర్ సంకిత్ కుమార్,సతీష్, వర్షిని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సహకార వారోత్సవాలు

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 14:**

మణుగూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం 72వ అఖిలభారత సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. మణుగూరు పిఏసిఎస్ అధ్యక్షులు కురి నాగేశ్వరరావు సహకార జెండాను ఆవిష్కరించారు. మణుగూరు సహకార సంఘం ద్వారా రైతులకు ఎంతో ఉపయోగకరమైనటువంటి సేవలు అందిస్తున్నామని తెలిపారు. సకాలంలో రైతులకు విత్తనాలు ఎరువులు, రుణాలు కూడా అందజేయడం జరుగుతుందని అన్నారు ఈ సీజన్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలతో రైతులకు ఎంతో మేలు చేసే అటువంటి కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. రైతులు సహకార సంఘం అందించే సేవలను



అధికంగా ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు దొండేటి రామ్మోహన్ రావు, డైరెక్టర్స్ పి న్నమనేని మాధవి, గుండ గాని నాగేశ్వరరావు, ఉడతనేని రవి సీఈఓ సునీల్, తాజుద్దీన్ రాఘవులు, శివ, సతీష్ రైతులు తదితరులు పాల్గొన్నారు .

## గ్రేస్ మిషన్‌లో ఘనంగా బాలల దినోత్సవం

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 14:** మణుగూరు మండలం లోని వాగు మల్లారం గ్రామంలో గల గ్రేస్ మిషన్ స్కూల్ లో శుక్రవారం బాలల దినోత్స వ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రేస్ క్యాంపస్ ఇంచార్జి మాథ్యూ పుల్లరావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ కలిగిన విద్య ఉన్నత స్థాయిలో నిలుపుతుందని, అని ప్రతి విద్యార్థి దేశ ప్రగతి లో భాగం కావాలన్నారు. అనంతరం స్కూల్ ప్రిన్సిపల్ మల్లేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు వారికి ఉన్న అవకాశాలను అంది పుచ్చుకొని వారి బంగారు భవిష్యత్తు కు బాటలు వేసుకోవాలని సూచించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని




ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రేస్ ఐ టి ఐ హెడ్ పి. ఎస్ బాబు, సంస్థ సెక్రటరీ జెట్టి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి వరి సాగు క్షేత్రాల పరిశీలన

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 14:**

మణుగూరు,వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలోని గుట్ట మల్లారం గ్రామంలో వ్యవసాయ అధికారులు యాసంగి వరి పంట సాగు చేసే క్షేత్రాలను స్థానిక రైతులతో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు రైతులకు పలు సూచనలు చేశారు యాసంగిలో స్వల్పకాలిక వరి రకాలను ఎంచుకోవాలని 30 రోజుల్లో లోపు వరి నారును నాటుకోవాలని తెలిపారు. మరియు యాసంగి వరి లో చదరపు మీటరుకు స్వల్పకాలిక రకాలు అయితే 44 కుదుళ్ళు ఉండేలా నాటుకోవాలని నాటే లోతు రెండు అంగుళాలకు మించకుండా నాటుకోవాలని కాంప్లెక్స్ ఎరువులను ఆఖరి దమ్ములోనే వేయాలని సూచించారు. వరి పిలక కట్టే దశలో యూరియాతోపాటుగా పొటాష్ ఎరువులు కూడా వేసుకున్నట్లయితే మంచి పిలకలు వస్తాయని జింకులోపం కనిపించినట్లయితే లీటర్ కు 2గ్రాముల



జింకు సల్ఫేటును పైపాటుగా పిచికారి చేసుకోవాలని చేసుకోవాలని తద్వారా అధిక పిలకలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల వ్యవసాయ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణరావు,మండల వ్యవసాయ అధికారి రాహుల్ రెడ్డి, రైతులు బానోతు కోటేశ్వరరావు, తెల్లబోయిన సుబ్రహ్మణ్యం తదితర గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పథకాలే జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్‌ని గెలిపించాయి...

**- విలేకరులతో డాక్టర్ మట్ట..**

**సత్తుపల్లి నవంబర్ 14 ప్రభాతవార్త :**



రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని జూబ్లీహిల్స్ లో జరిగిన ఉప ఎన్నికల్లో రాష్ట్రంలో ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం, కార్యక్రమాలే ప్రజలు మెచ్చుకొని కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కి భారీ మెజార్టీతో గెలిపించారని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ మట్ట దయానంద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని తానైటీం లీడర్ గా పనిచేస్తూ ఆయన తమకు అప్పజెప్పిన వెంగళరావు నగర్ ఇన్చార్జి బాధ్యతలు పట్టుదలగా పనిచేశామని అన్నారు. తనకిచ్చిన వెంగళరావు నగర్ ఇన్చార్జి డివిజన్లో ఐదు బూతుల్లో తన తో పాటు పదిమంది పని చేశారని, ఇక్కడ 500 ఓట్లు మెజార్టీ తీసుకొచ్చామని డాక్టర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిల సహాయ సహకారాలతో శక్తి వంచన లేకుండా పనిచేసి ఇక్కడ మెజార్టీ ఓట్లు తెప్పించామని ఈ సందర్భంగా డాక్టర్ దయానంద అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పట్ల పూర్తి మద్దతుందని దీనికి ఉదాహరణ బీసీ నాయకుడైన నవీన్ యాదవ్ కు జూబ్లీహిల్స్ లో టిక్కెట్ ఇచ్చిగెలిపించడమే దీనికి తార్కాణమని డాక్టర్ దయానంద అన్నారు. ఈ ఎన్నికల ప్రభావం రేపు జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా చూపిస్తుందని అందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఇప్పటినుంచే సమాయత్తం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నవీన్ యాదవ్ కు ఈ సందర్భంగా డాక్టర్ మట్టా దయానంద అభినందనలు తెలియజేస్తూ ఓటర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు మండల పట్టణ అధ్యక్షుడు శివ వేణు, గాదె చెన్నారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ తోట సుజలా రాణి, దొడ్డ శ్రీనివాసరావు, ఇమ్మినేని ప్రసాదు, కమలపాషా, పింగళి శామ్యూల్, మానుకోట ప్రసాద్ తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

## నెహ్రూ లా పుస్తకాలు పఠనం చేసి..విద్యార్థులు జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి...

**- అకాడమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజశేఖర్**

**అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 14,ప్రభాతవార్త:**



అన్నపురెడ్డి పల్లి మండలంలోని ఎర్రగుంట, రాజాబ్ అలీ నగర్లోని పాఠశాలలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజశేఖర్ శుక్రవారం పర్యవేక్షించారు. జవహర్ లాల్ నెహ్రూ జన్మదినోత్స వం సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ సూచనలతో ఎర్రగుంట గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల్లో నిర్వహించిన తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు సమావేశంను సమీక్షి ంచారు.అధికారి నాగరాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు నెహ్రూ లా పుస్తకాలు పఠనం చేసి...జ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు.పాఠశాల్లో సమావేశాలకు తల్లిదండ్రులు విధిగా హాజరై విద్యార్థుల ప్రగతిని తెలుసుకోవాలని సూచించారు.అటవీప్రాంత ప్రకృతినడుమున్న రాజాబ్ అలీ నగర్ గుత్తికోయ ఆవాస ప్రాంతంలోని మండల పరిషత్ పాఠశాలను విద్యాశాఖ అన్నపురెడ్డిపల్లి మండలాధికారి ఉండేటి ఆనంద కుమార్ తో కలిసి సందర్శించారు.బాలల దినోత్స వం సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి.విద్యార్థులతో కేక్ కట్ చేయించి.డ్రాయింగ్ పుస్తకాలు,రంగు పెన్సిల్లను,లైబ్రరీ పుస్తకాలను విద్యార్థులకు అందజేసి.విద్యార్థులతో ఆనందాన్ని ఆస్వాదించారు.గిరిజన విద్యార్థులతో కలిసి మధ్యాహ్నభోజనం చేశారు.ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు బి వెంకటేశ్వరరావు,లకావత్ జయరాం, తదితర ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు,రాజాబ్ అలీ నగర్ గిరిజన ఆవాస్తుడు మహేష్ ఉన్నారు.

# విద్యాలయాల్లో ఘనంగా జాతీయ బాలల దినోత్సవం..

**- 120 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసిన కాంగ్రెస్ జిల్లా నేత లేళ్ళ వెంకటరెడ్డి**



**జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 14:**



భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ప్రతి ఏటా జాతీయ బాలల దినోత్సవాన్ని జరుపుకుంటూ ఉంటాము. ఇందులో భాగంగానే శుక్రవారం మండలంలోని అన్ని విద్యాలయాల్లో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పాఠశాలల్లోని విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి వేడుకలను ఆనందంగా నిర్వహించారు. జూలూరుపాడులోని పెండ్యాల భాగ్యమ్మ మెమోరియల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి ఐదవ తరగతి చదువుతున్న 120 మంది చిన్నారులు ఉన్నారు. ఉపాధ్యాయ బృందంతో పాటు విద్యార్థులందరూ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పండుగ వాతావరణంలో జరుపుకున్నారు. ఇక్కడ వేడుకల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులతో ఆనందాన్ని పంచుకున్నారు. 120 మంది పిల్లలకు నోట్ పుస్తకాలతో పాటు పెన్నులు అందజేసి, చిన్నారులకు చాక్లెట్లు పంచారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం కాంగ్రెస్ జిల్లా నేత లేళ్ళ వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగీలాల్ నాయక్ లను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జుంకీలాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నేతాజీ, చైర్ పర్సన్ సీత, ఉపాధ్యాయులు భాస్కర్, సీతారాములు, మహేష్, నవనీత, పద్మ, శ్రీను, విద్యార్థులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్వనేని పుల్లారావు, సాయిల కృష్ణయ్య, ఎల్లంకి చిన నాగేశ్వరరావు, వేల్పుల నరసింహారావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కంచర్ల హరీష్, పోతురాజు నాగరాజు, మోదుగు రామకృష్ణ, మాదుగుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పృథ్వీరాజ్ నగర్ పాఠశాలను సందర్శించిన ఐటిడిఏ పీవో

**- విద్యార్థుల ప్రగతి, ఉపాధ్యాయుల పనితీరు, బోధన పట్ల సంతృప్తి వ్యక్తం**

**లక్ష్మీ మ్దేవిపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త:**





భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాహుల్ శుక్రవారం ఆకస్మికంగా ఏహెచ్ఎస్ సర్వారం పేసెంటర్ పరిధిలోని టీడబ్ల్యూ యూపిఎస్ పృథ్వీరాజ్ నగర్ పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల విద్యార్ధన సామర్థ్యాలు, ఉద్దీపకం-2 కార్యక్రమం అమలు, మరియు విద్యార్థుల ప్రతిభను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బాలల దినోత్సవం పురస్కరించుకుని చాచా నెహ్రూ, మహాత్మా గాంధీ, అల్లూరి సీతారామరాజు, భగత్ సింగ్, రుద్రమదేవి, సుభాష్ చంద్రబోస్ , అంబేద్కర్, సావిత్రిబాయి ఫూలే, సరస్వతి దేవి వంటి ప్రముఖుల వేషధారణలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. వారి వేషధారణల ప్రత్యేకత, భావం, మరియు బాలల దినోత్సవం మహత్వంపై విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడుతూ, విద్యార్థులకు బాలల దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతూ ప్రత్యేకంగా స్వీట్స్ తెప్పించి ఇవ్వడం జరిగింది. పాఠశాల విద్యార్థుల ప్రగతి, సామర్థ్యాలు, ఉపాధ్యాయుల బోధన పట్ల ప్రాజెక్ట్ అధికారి సార్ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలపై చిన్న చూపును చూడరాదని నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలతోనే సాధ్యమని విద్యార్థులు గైర్హాజరు కాకుండా ప్రతిరోజు పాఠశాలకు పంపించాలని డిసెంబర్ నెలలో ప్రథమ్ ఎన్జిఓతో ఉద్దీపకం2 ఫైనల్ టెస్ట్ నిర్వహించి అట్టి రిజల్ట్ ను ప్రభుత్వానికి సమర్పించనున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిడి(టీడబ్ల్యూ) అశోక్, దమ్మపేట ఏటీడిఓ చంద్రమోహన్ , ఏహెచ్ఎస్ సర్వారం ప్రధానోపాధ్యాయురాలు సునీత, ఏహెచ్ఎస్ సర్వారం బి.రమేష్, సీనియర్ ఉపాధ్యాయులు శారద, ఉష, పృథ్వీరాజ్ నగర్ ఉపాధ్యాయులు అనసూయ, రమేష్, కౌసల్య, జయదేవ్, సురేష్, నాగేంద్రమ్మ, శ్యామల, అమ్మ ఆధర్శ పాఠశాల కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు..

# జిల్లాస్థాయి అస్మిత లీగ్ పోటీలు ప్రారంభం..

**- పాల్గొన్న ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ...**

**- విజేతలకు బహుమతులు అందజేసిన డివై అండ్ ఎస్ఓ**

**పాల్వంచ రూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త:**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణ శ్రీనివాస్ కాలనీ మినీ స్టేడియంలో ఘనంగా ప్రారంభించిన అస్మితా లీగల్ పోటీలు. అస్మిత పోటీలలో భాగంగా 600 మీటర్స్ పరుగు పందెంకు ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ జండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ మాట్లాడుతూ బాలికలు క్రీడల వైపు మరింత దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. ఇటీవల మహిళలు క్రికెట్‌లో వరల్డ్ కప్ గెలిచిన విషయాన్ని గుర్తుచేశారు. అదే విధంగా అథ్లెటిక్స్‌లో కూడా భారతదేశానికి మంచి పతకాలు తీసుకురావాలని సూచించారు. జిల్లా స్పోర్ట్స్ అధికారి పరంధామ రెడ్డి మాట్లాడుతూ... అస్మిత అనగా స్పోర్ట్స్ మైల్ స్టోన్ ఇన్స్పిరేషన్ ఉమెన్ త్రో యాక్షన్ అని తెలిపారు. ఖేలో ఇండియా గ్రామీణ ప్రాంతం నుండి జాతీయ స్థాయి వరకు తీర్చిదిద్దాలన్న సంకల్పంతో స్పోర్ట్స్ అథారిటీ ఇండియన్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసే క్రీడలకు అండర్ 14,16 పిల్లలకు పది సంవత్సరాలు ట్రైనింగ్ ఇస్తూ ఒలంపిక్ క్రీడలకు సమసిద్ధం చేయడానికి అస్మిత అనేది ఏర్పడింది. అస్మిత ముఖ్య ఉద్దేశం గిరిజన ప్రాంతం పల్లె పల్లకి చేరాలని వారి క్రీడా నైపుణ్యతను వెలికితీయటానికి ఈ క్రీడా టోర్నమెంట్లను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా అథ్లెట్ సెక్రటరీ మహేందర్, అథ్లెట్ కోచ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం ఎంతో సంతోషం అని , అస్మిత అబ్జర్వర్ టీం వినోద్, సునంద కోరి ఏర్పాట్లు పట్ల సంతోషం వ్యక్తం చేశారు అన్నారు. అండర్ 14 అండర్ 16 విభాగాలలో 60 మీటర్స్, 600 మీటర్స్, జావలిన్ త్రో, డిస్క్ త్రో , షాట్ పుట్, లాంగ్ జంప్, హై జంప్ విజేతలకు జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి పరంధామరెడ్డి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర నాయకులు అనంతరాములు, గిరిజన సంఘ నాయకులు ఆరం ప్రశాంత్, టెక్నికల్ ఆఫీసర్ పీ నవ్య, రాణి, రాజేశ్వరి, ఎం పవన్, సోమరాజు, అథ్లెట్ కోచ్ ఎర్రయ్య, అక్బర్ ,మల్లికార్జున్, వివిధ స్కూల్ పీటీలు పీడీలు పాల్గొన్నారు.

# ఎస్బిఐ సేవలు నిరంతరం కొనసాగాలి...

**- ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ముందుండాలి: లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్**

**లక్ష్మీ మ్దేవిపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందుండాలని లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్ అన్నారు. ఎంపీపీ ఎస్ ఇందిరానగర్ పాఠశాలలో శుక్రవారం పేరెంట్ టీచర్స్ మీటింగ్ అట్టహాసంగా అత్యుత్సాహంగా వైభవంగా జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా లక్ష్మీ మ్దేవిపల్లి మండల విద్యాశాఖ అధికారి కృష్ణయ్య, ఎస్బిఐ రీజినల్ మేనేజర్ సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా లక్ష్మీ మ్దేవి పల్లి మండల లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్, శ్రీనగర్ గ్రామపంచాయతీ వైస్ సర్పంచ్ లగడపాటి రమేష్, ఎస్బిఐ మేనేజర్ (లక్ష్మీ మ్దేవి పల్లి) పవన్ ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఎంపీపీ ఎస్ ఇందిరానగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి తిరుపతమ్మ గారు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముందుగా లగడపాటి రమేష్ గారు మాట్లాడుతూ ప్రవేట్ స్కూల్ లతో గవర్నమెంట్ స్కూలు పోటీపడాలని మరియు వారి కావలసిన సౌకర్యాలు సమకూర్చడంలో మేము ముందు ఉంటామని పాఠశాలలో జరిగే ప్రతీ కార్యక్రమంలో మా పాత్ర తప్పకుండా ఉంటుందని పాఠశాల అభివృద్ధికి నా తోడ్పాటు ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేయడం జరిగింది. తరువాత ఎస్బిఐ లక్ష్మీ మ్దేవి పల్లి బ్రాంచ్ మేనేజర్ పవన్ మాట్లాడుతూ... మేము కూడా గవర్నమెంట్ స్కూల్ లలో నేను చదువుకున్నామని అందరూ మంచిగా చదివి భావి పౌరులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచిస్తూ పిల్లలను ఆశీర్వదించారు. తర్వాత ఎంఈఓ కృష్ణయ్య గారు ఉపాధ్యాయుల దృష్టికి తేవాలని పిల్లల ప్రోగ్రెస్ పై మీరు దృష్టి పెట్టాలని సూచించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించడం జరిగినది.

# సంక్షేమ పథకాలకు ఇచ్చిన ప్రజాతీర్పే కాంగ్రెస్ విజయం..

**- రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల**

**పాల్వంచ టౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త:**



తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఇచ్చిన ప్రజాతీర్పే జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం అని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల జూబ్లీహిల్స్ కు జరిగిన ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. జూబ్లీహిల్స్ బోరబండలో జరిగిన కార్యక్రమాల్లో బాణా సంచా పేల్చారు, స్వీట్లు పంచిపెట్టారు. ప్రదర్శన నిర్వహించారు. కాంగ్రెస్ జిందాబాద్, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, నవీన్ యాదవ్ ల నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమాల్లో కొత్వాల తోపాటు పాల్వంచ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ఇది ప్రజా విజయం అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంపై ప్రజలకు వున్నా విశ్వాసం అని కొత్వాల తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పాల్వంచ మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, వెంకటేశ్వర్లు , పాల్వంచ సొసైటీ డైరెక్టర్ యర్రంశెట్టి మధుసూదన్ రావు, బోరబండ కాంగ్రెస్ నాయకులు రంగా నాయక్, అన్వార్, తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన నయీమ్ ఖురేషి



కొత్తగూడెం టౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త:

జూబ్లీహిల్స్ ప్రజలు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి ఘన విజయం చేకూర్చారని ఉప ఎన్నికల్లో ప్రతిపక్షం దుష్ప్రచారాన్ని నమ్మలేదని రాష్ట్ర మైనారిటీ నాయకులు డాక్టర్ నయీమ్ ఖురేషి చెప్పారు. సిఎం రేవంత్ నాయకత్వం,ఆయన చేపట్టిన సంక్షేమ పట్ల ప్రజలు నమ్మకం చూపారన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ గెలుపుతో ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల ఉన్న నమ్మకం స్పష్టంగా కనవడుతుందని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నవీన్ యాదవ్ అఖండ మెజారిటీతో విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ సోషల్ మీడియా చేసిన విష ప్రచారం ఏవి కూడ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపును ఆపలేదన్నారు.జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ గెలుపు ముఖ్యమన్న విషయాన్ని అర్థం చేసుకున్నారన్నారని గుర్తు చేశారు.అన్ని రౌండ్స్ లో నవీన్ యాదవ్ ఆధిక్యం చూపడం సీఎం రేవంత్ రెడ్డి పాలనపై ఉన్న నమ్మకాన్ని చూపించిందన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్,మిత్ర పక్షాలు సత్తా చాటుతాయన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు, కృతజ్ఞతలు తెలిపారు.

## చిన్నారుల చిరుసాయం



చర్ల, నవంబర్ 14, ( ప్రభాతవార్త ) : బాలల దినోత్సవం సందర్భంగా గురుదేవ్ పదవ తరగతి విద్యార్థులు పంచాయతీ కార్మికులు పాఠశాల సహాయ కార్మికులకుసుమారు 32 మందికి చిరు సహాయం అందజేసారు. మొదట గురుదేవ్ విద్యాలయం లో బాలల దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ సహాయ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి పరిటాల వెంకట రమణ చర్ల మేజర్ గ్రామ పంచాయతీ కార్య నిర్వహణాధికారి తోకల సురేష్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రసంగించారు. నిరంతరం మన ఆరోగ్యాన్ని కాపాడడం కోసం తమ వంతు పాత్రను పోషిస్తూ ఎండనక వాననకా తమ ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయక మనకోసం శ్రమించే మేజర్ గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను గురుదేవ్ విద్యాలయం ఆయాలను బస్సు డ్రైవర్లను స్కావెంజర్స్ కు విద్యార్థులు సహాయం చేయడం అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హెచ్.జివి ప్రసాద్ అకడమిక్ కోఆర్డినేటర్ ఎం.వి సుబ్రహ్మణ్యం శ్రీనివాస్ పాఠశాల పద్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్ఐసీ చైర్మెన్ చేతుల మీదగా చర్ల వాసికి సన్మానం



చర్ల, నవంబర్ 14, ( ప్రభాతవార్త ):

లైఫ్ ఇన్స్ రెన్స్ కార్పోరేషన్ ( ఎల్.ఐ.సి ) ఏజెంట్ గా అత్యధిక పాలసీలు చేసి సంస్థ అభివృద్ధికి పాటు పడిన ఎల్ఐసి ఏజెంట్ మోత్కూరి ప్రభాకర్ రావు సంస్థ చైర్మన్ దొర స్వామి చేతుల మీదగా ఉత్తమ ప్రతిభ పురస్కారాన్ని అందుకున్నారు.శుక్రవారం హైదరాబాద్ లో జరిగిన ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతను భద్రాచలం శాఖ బ్రాంచ్ మేనేజర్ చక్రవర్తి సీనియర్ అసిస్టెంట్ మేనేజర్ వెంకన్న ఏబిఎం సత్యనారాయణ డెవలప్మెంట్ ఆఫీసర్ వి వి వి సత్యనారాయణ ఆఫీసు సిబ్బంది తోటి ఏజెంట్ మిత్రులు అభినందించారు.

## జూబ్లీహిల్స్ ప్రజల తీర్పు బిఆర్ఎస్ అహంకారానికి చెంప దెబ్బ : ఖాన్

**- సారపాక పట్టణ కూడలిలో జూబ్లీహిల్స్ గెలుపు సంబరాలు**



సారపాక, నవంబర్ 15, ప్రభాతవార్త:

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు చాలా చక్కని తీర్పు ఇచ్చారని ఈ గెలుపు బిఆర్ఎస్ పార్టీకి చెంపపెట్టు లాంటిదని డిసిసి మైనార్టీ సెల్ చైర్మన్ మహమ్మద్ ఖాన్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ సంచలన గెలుపును పురస్కరించుకొని బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక ప్రధాన కూడలిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుగ్గంపూడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో టపాసులు కాల్చి కేక్ కట్ విజయోత్సవ వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా మహమ్మద్ ఖాన్ దుగ్గంపూడి కృష్ణారెడ్డి మాట్లాడుతు ఫామ్ హౌస్ కు పరిమితమైన కేసీఆర్ ను నమ్ముకుంటే ఏం జరుగుతుందో జూబ్లీహిల్స్ ప్రజలు నిరూపించారని ఇది బిఆర్ఎస్ పార్టీకి చెంపపెట్టు అని విమర్శించారు. ఎలాగైనా గెలవాలన్న ఆలోచనతో సిగ్గు ఎగ్గు వదిలేసి నవీన్ యాదవ్ ను ఆయన కుటుంబాన్ని రౌడీలు గుండాలు అంటూ విమర్శించారని కానీ ప్రజలు ఎవరు రౌడీలో ఎవరు గుండాలో తేల్చేసారన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు రాజకీయ విలువలు దిగజార్చారని, గెలుపు కోసం పచ్చి అబద్దాలు చెపుతు, తప్పుడు విమర్శలు చేసారని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి హయాంలో ప్రజా ప్రభుత్వం ఎన్నో ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుంటే వాటిని జీర్ణించుకోలేక ఎన్నికల్లో జూబ్లీహిల్స్ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించారని పేర్కొన్నారు. నవీన్ యాదవ్ ను గెలిపించిన జూబ్లీహిల్స్ ఓటర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు బెల్లంకొండ వాసు, మాజీ మండల అధ్యక్షుడు పూలపల్లి సుధాకర్ రెడ్డి, పిచ్చిరెడ్డి, రహీం ఖాన్, తిరుపతి చంటి, దామోదర్ రెడ్డి, ప్రభాకర్, లాలయ్య, అనిల్, కిరణ్, నరసింహారావు, ఉండేటి వెంకన్న, కోట నాగిరెడ్డి, వరుసు సైదులు, మాచర్ల శ్రీను,చందు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బీహార్ ఎన్నికల ఫలితాలపై బీజేపీ నాయకుల సంబరాలు

సారపాక ,నవంబర్ 15, ప్రభాతవార్త:

బీహార్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్డీఏ కూటమి భారీ గా 204 స్థానాల్లో ఘనవిజయం సాధించడంతో సారపాక ప్రధాన సెంటర్లో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం బిజెపి నాయకులు బాణాసంచా కాల్చి చిందులు వేస్తూ సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు ఏనుగుల వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికలు ఎక్కడ జరిగినా నరేంద్ర మోడీ చరిత్ర సృష్టించడం అనేది జరుగుతుందని బీహార్ లో రెండవసారి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎన్డీఏ గెలుపు కు ప్రజల సహకరించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్ చోరీ అంటూ బిజెపి పై విమర్శలు కురిపించినప్పటికీ రాహుల్ గాంధీ ప్రజలు పక్కనపెట్టి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని స్వాగతించారని అన్నారు తెలంగాణాలో జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది బిజెపి సీట్లు రాలేదు అంటే జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ ఓట్ చోరీ చేసినట్లేగా అని విమర్శించారు ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం నరేంద్ర మోడీపై విమర్శలు మానుకోవాలని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిలింగ్ మెంబర్ గుగులోత్ బాలు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బిజ్జం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు చుక్కపల్లి బాలాజీ, జిల్లా నాయకులు కేశగాని శ్రీనివాస్ గౌడ్, యువమోర్చా నాయకులు దుప్పటి సురేష్, మండల నాయకులు వెలిశెట్టి రామారావు, కోడి బోయిన రవి పటేల్, రావులపల్లి సాయి, వెలిశెట్టి పిచ్చయ్య నాయుడు, నరేష్ కుమార్, తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు



## మాజీ ఉద్యోగులకు అండగా...

**- డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 4.0**

**- ఏరియా జీఎం షాలేం రాజు..**



రుద్రంపూర్, నవంబర్ 14 ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా అన్ని సంస్థల పెన్షనర్లలో డిజిటల్ సాధికారత పెంపు కోసం నిర్వహిస్తున్న డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 4.0 లో భాగంగా శుక్రవారం సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని ఆర్. సి. ఓ. ఏ క్లబ్, రుద్రంపూర్లో సింగరేణి, బొగ్గు గనుల భవిష్యనిధి సంస్థలు సంయుక్తంగా జి.వి.టి.సి ఆధ్వర్యంలో సిఎంపిఎఫ్ పెన్షన్ పొందువారికి, సిపిఆర్ఎంఎస్ కార్డులు గల మాజీ ఉద్యోగులకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ సమర్పణ విధానంపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ ఎం. కనకమ్మ, సిఎంపిఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ పి. చిరంజీవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ... గతంలో మాజీ సింగరేణి ఉద్యోగులు జీవన్ ప్రమాణ లైఫ్ సర్టిఫికెట్ డిజిటలైజేషన్ కొరకు అనేక పర్యాయాలు నెట్ సెంటర్ లలో తిరుగుతూ అనేక ఇబ్బందులు గురయ్యారని వారి యొక్క అవసరార్థం, ప్రస్తుతం పెన్షనర్స్ వారి లైఫ్ సర్టిఫికెట్ డిజిటలైజేషన్ ను వారి స్మార్ట్ ఫోన్లలో చేసుకొనుటకు వెసులుబాటు ను కలిగిస్తూ డిజిటలైజేషన్ యాప్ ను డెవలప్ చేసిన సీఎంపిఎఫ్ , వారి సంబంధిత బృందానికి సింగరేణి మాజీ ఉద్యోగుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని సీఎంపిఎఫ్ సంబంధిత వారు ఈ డిజిటలైజేషన్ యాప్ లో ఎలా జీవన్ ప్రమాన్ లైఫ్ సర్టిఫికెట్ ను అప్డేట్ చేసుకోవాలో పవర్ ప్లాంట్ పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేస్తారని ప్రతి ఒక్కరు వారి సలహాలను సూచనలను తీసుకొని వారి యొక్క జీవన్ ప్రమాన్ లైఫ్ సర్టిఫికెట్ డిజిటలైజేషన్ లను వారి ఫోన్ లలోనే చేసుకొని వారి ఇబ్బందులను తొలగించుకోవాలని ఈ సందర్భంగా హాజరైన మాజీ సింగరేణి పెన్షనర్స్ ఉద్యోగులకు తెలియజేశారు. మరి ముఖ్యంగా ఈ మధ్యకాలంలో సైబర్ క్రైమ్స్ ఎక్కువగా ఉన్నాయని ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి మీ యొక్క పెన్షన్ కు సంబంధించిన ఓటిపి వస్తుందని ఆ ఓటిపిని మాకు తెలిపినట్లైతే మేము అప్డేట్ చేసి మీకు జీవన్ ప్రమాణం లైఫ్ సర్టిఫికెట్ చేపిస్తామని ఎవరైనా చెప్పినట్లే అలాంటి ప్రలోభాలకు లోను కాకుండా సంబంధిత సీఎంపిఎఫ్ కార్యాలయముకు వెళ్లి సంప్రదించలని కానీ అటువంటి ఫోన్ కాల్స్ కు స్పందించి వారి యొక్క బ్యాంకు ఖాతాలలోని నగదును కోల్పోవద్దని తెలియజేశారు. అనంతరం సిఎంపిఎఫ్ సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హాజరైన సింగరేణి పెన్షనర్స్ ఉద్యోగులకు లైఫ్ సర్టిఫికేట్ సమర్పించే విధానాన్ని ప్రదర్శించి తెలియజేశారు, అలాగే హాజరైన సింగరేణి పెన్షనర్స్ ఉద్యోగులు ఇప్పటివరకు జీవన్ ప్రమాణ్ చేసుకొని వారు ఎవరైనా ఉంటే వారికి ఈ యాప్ ద్వారా సింగరేణి మరియు సిఎంపిఎఫ్ అధికారులు, ఉద్యోగులు మాజీ ఉద్యోగుల మొబైల్ ద్వారా స్వయంగా సర్టిఫికేట్ సమర్పించడంలో సహాయం చేశారు. కొత్తగూడెం ఏరియాలో జరిగిన ఈ కార్యక్రమంలో దాదాపు 200 మందికి పైగా సిఎంపిఎఫ్ పెన్షనర్లు, సిపిఆర్ఎంఎస్ కార్డుదారులు పాల్గొని తమ లైఫ్ సర్టిఫికేట్ డిజిటలైజేషన్ లను విజయవంతంగా అప్డేట్ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్తో పాటు సిఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ ఎం. కనకమ్మ, సిఎంపిఎఫ్ అసిస్టెంట్ కమిషనర్ పి. చిరంజీవి కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి ప్రతినిధి ఉమాయిన్, ఐఎన్టియూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఎంవి. నరసింహారావు, డిజిఎం (పర్సనల్) జీ.వి. మోహన్ రావు, మేనేజర్ జి.వి.టి.సి లక్ష్మణ్, డివై పిఎం జి. హరీష్, సీనియర్ పి.ఓ. మజ్జి.మురళి, మరియు కొత్తగూడెం ఏరియాలోని అన్నీ గనుల / డిపార్ట్మెంటల్ సంక్షేమ అధికారులు మరియు సంబంధిత సిబ్బంది, కొత్తగూడెం ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది, మాజీ సింగరేణి ఉద్యోగులు, సిఎంపిఎఫ్ అధికారులు , సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మదుమేహ బాధితులు జాగ్రత్తలు పాటించాలి

చర్ల, నవంబర్ 14, ( ప్రభాతవార్త) :



మదుమేహంతో భాదపడే వారు.ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని వైద్యాధికారి డా, శ్రీదర్ సూచించారు. ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని విజయ్ కాలనీలో మధుమేహ వ్యాధి పై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముప్పై సంవత్సరాలు పైబడిన వారు అందరు తప్పనిసరిగా షుగర్ పరీక్షలు చేయించుకోవాలనిమధుమేహ వ్యాధిగ్రస్తులు తప్పనిసరిగా మందులు వాడుతూ వ్యాయామం చేస్తూ ఆహార నియమాలు పాటించడం వలన మధుమేహ వ్యాధి ఉన్న ఎటువంటి నష్టం ఉండదని కానీ మధుమేహ వ్యాధి విషయంలో అశ్రద్ధ చేసినట్లయితే శరీరంలో ఉన్న ప్రతి అవయము దెబ్బతినే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా కళ్ళు కిడ్నీలు మరియు శరీర అవయవాలు నష్టపోయే అవకాశం ఉంది కనుక మధుమేహ వ్యాధిని అశ్రద చేయవద్దను తెలిపారు. ప్రభుత్వ వైద్య శాల లో మందులు అందుబాటులో ఉన్నాయని మదుమేహంతో భాదపడే వారు క్రమం తప్పకుండా మందులు వాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మొబైల్ డాక్టర్ డాక్టర్ సచిన్ హెల్త్ సూపర్వైజర్ కనకదుర్గ రామ్ ప్రసాద్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ శిరీష గీత తులసి హెల్త్ అసిస్టెంట్ నరసింహ ధర్మారావు ఆశ కార్యకర్తలు ఉషారాణి విజయమ్మ పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**- పేపర్‌తో తయారు చేసిన గౌను ప్రత్యేక ఆకర్షణ**

బూర్గంపహాడ్, నవంబర్ 15, ప్రభాతవార్త:





భారత దేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల లు కళాశాలలలో బాలల దినోత్సవం వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.పలు పాఠశాలల్లో బాలల దినోత్సవం పురస్కరించుకొని క్రీడలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ బాలికల పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపల్ గీతా జ్యోతి అధ్యక్షతన విద్యార్థినిలచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భాగంగా విద్యార్థినీలు న్యూస్ పేపర్ తో తయారు చేసిన గౌన్లను వేదికపై ప్రత్యేక ప్రదర్శన నిర్వహించారు. న్యూస్ పేపర్లతో తయారు చేసిన గౌను ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు తమలోని సృజనాత్మకతను వెలికి తీసేలా వివిధ రకాల ప్రయోగాలను సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రదర్శించటం అభినందనీయమని అన్నారు. చదువుతోపాటు అన్ని రంగాల్లోనూ రాణించాలని అన్నారు.మొరంపల్లి బంజరలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థుల స్వయంపాలన దినోత్సవం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి, తరగతి గదుల బోధన, పాఠశాల నిర్వహణ, బడి బాధ్యతలు స్వయంగా చేపట్టి తమ నాయకత్వ నైపుణ్యాలను ప్రదర్శించారు.కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా విచ్చేసిన చేయూత ట్రస్ట్ సభ్యులు మల్లారెడ్డి తన సొంత ఖర్చులతో విద్యార్థులకు ప్రోత్సాహకర బహుమతులను అందజేశారు. బాలల ప్రతిభ, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను ఆయన అభినందించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ రావు విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ కార్యక్రమం పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుపుపై సంబరాలు


దుమ్ముగూడెం,ప్రభాతవార్త :



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపొందటంతో దుమ్ముగూడెం మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామం వద్ద ఆ పార్టీ సీనియర్ నాయకుడు లంక శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో టపాసులు పేల్చి, మిఠాయిలు పంచి పెట్టుకున్నారు. రెండు సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ పరిపాలనకు జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపొందడం కాంగ్రెస్ పార్టీ పరిపాలనపై ప్రజలు ఇచ్చిన తీర్పని, కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల వల్ల ప్రజలు అదరించారని ఆయన శ్రీనివాస్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తెల్లం సీతమ్మ, సొడె తిరుపతిరావు, మడకం చందు, కుంజ శ్రీనివాస్‌రావు, పూజారి సూర్యచంద్రరావు, మోతుకూరి శ్రీకాంత్, సోడి చంటి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఉల్లాస్‌పై శిక్షణ

దుమ్ముగూడెం,ప్రభాతవార్త :




ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా వయోజనులకు విద్యనేర్పించే కార్యక్రమం విజయవంతం చేయాలని గురువారం ఒక శిక్షణా కార్యక్రమం జరిగింది. మండల పరిధిలోని 76 గ్రామ సమాఖ్యలు, ఓబీ సభ్యులు, వీవోఏలకు ఈ శిక్షణ కార్యక్రమం గంగోలు రైతు వేదిక వద్ద శుక్రవారం జరిగింది. ఏపీయం జగదీష్ మాట్లాడుతూ ... ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, శిక్షణ పొందిన సభ్యులు వయోజనులకు విద్యను అందించే క్రమంలో వందశాతం ఫలితాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు కృష్ణ, నర్సింహారావు,కోటేశ్వరరావు, వసంత,అరుణ, సీఆర్‌పీలు నాగమణి, నాగలక్ష్మి, ఎంఎస్‌వోబీ విజయశ్రీ, అకౌంటెండ్ ఎస్.రాము, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలి



**దుమ్ముగూడెం,ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దకమలాపురం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం గ్రామసభ జరిగింది. ఈ గ్రామసభలో హౌసింగ్ ఏఈ నితిన్ గ్రామపంచాయతీలోని ప్రజలతో మాట్లాడుతూ ... పంచాయతీ పరిధిలోని మొదటి జాబితాలో 127 ఇండ్లు మంజూరు అయ్యాయని, ఇప్పటి వరకు 30 ఇండ్లు మాత్రమే లబ్దిదారులు నిర్మాణపనులు చేపట్టారని, పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలను మొదలు పెట్టాలని ఆయన తెలిపారు. గత కొన్ని రోజులుగా వర్షాలు, టెక్నికల్ ఇబ్బందుల వలన నిలిచిపోయిన ఇండ్ల నిర్మాణాలు మొదలు పెట్టాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ గ్రామసభలో పంచాయతీ కార్యదర్శి వీరునాయక్, మాజీ సర్పంచ్ కంగాల రాంబాబు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు వాసం రామకుమార్, వర్సా ప్రసాద్, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.